PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 113 | విజయవాడ, శుక్రవారం 24 నవంబర్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Friday 24 November 2023 | Rs

మళ్లీ నిలిచిన వెలికితీత

- 'ఉత్తరకాశీ' సొరంగంలోనే 41 మంది కార్మికులు

7

సూర్య ధనాధన్..

8

- సిక్సర్‌తో ముగించిన రింకు
- తొలి టి20లో ఆసీస్‌పై రెండు వికెట్ల తేడాతో గెలుపు

విశాఖలో క్యాంపు కార్యాలయాలు

- భవనాలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ • ప్రస్తావన లేని సిఎం క్యాంప్ ఆఫీస్ మిలీనియం టవర్స్‌లో 1.75 లక్షల చ.అ. • శాఖల సొంత భవనాల్లో 2.45 లక్షల చ.అ.

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విశాఖలో మంత్రులు, ఉన్నతాధికారులు, విభాగాల అధిపతుల క్యాంపు కార్యాలయాల వ్యవహారం కొలిక్కి వచ్చింది. నగరంలో వేర్వేరు చోట్ల భవనాలు కేటాయించారు. వీటిల్లో 2.27 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణం అందుబాటులో ఉందని, సొంత భవనాలు అందుబాటులోని లేని సీనియర్ అధికారులకు మిలీనియం టవర్స్‌లోని ఎబి బ్లాకుల్లో కేటాయించాలని, దీనికోసం 1.75 చదరపు అడుగులు స్థలం అందుబాటులో ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు గురువారం రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి 2883 నెంబరుతో ఉత్తర్వులు జారీ చేశారు. 35 శాఖలకు సంబంధించి క్యాంపు కార్యాలయాల అవసరాన్ని పొందుపరిచినా వాటిల్లో 19 శాఖలకు కేటాయింపులు జరపలేదు. 18 శాఖలకు గుర్తిస్తున్నామని, ఒకశాఖకు స్థలం అందుబాటులో లేదని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో అభివృద్ధి కార్యక్రమాల పర్యవేక్షణ పేరుతో విశాఖలో క్యాంపు కార్యాలయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి, ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీ విశాఖలో పర్యటించి అందుబాటులో ఉన్న భవనాలను పరిశీలించి సిఎంకు నివేదిక సమర్పించింది. దీన్ని పరిశీలించిన సిఎం వసతి ఏర్పాటు చేయాలని సిఎస్‌ను ఆదేశించారు. బుధవారం జిఒ విడుదల చేసినప్పటికీ గురువారం వెలుగులోకి వచ్చింది. బిసి వెల్ఫేర్, పౌరసరఫరాలు, ఇడబ్ల్యుఎస్ వెల్ఫేర్, మహిళా శిశుసంక్షేమం, విద్యుత్, ఆర్థిక, సాధారణ పరిపాలన, గ్రామ, వార్డు సచివాలయాలు, ఉన్నత విద్య, ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ, ఫ్యాక్టరీస్, న్యాయ, మైనారిటీ వెల్ఫేర్, ప్లానింగ్, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్, సోషల్ వెల్ఫేర్. గృహ నిర్మాణ, ఉన్నత విద్యకు సంబంధించిన అధికారుల క్యాంపు, వసతి సదుపాయాల కోసం కార్యాలయాలను గుర్తించాల్సి ఉందని పేర్కొన్నారు.

శాఖ	విస్తీర్ణం	స్థలం (చదరపు అడుగులు)
వ్యవసాయం	జెడి ఆఫీసు, యండాడ,	3000
	ఆప్కాబ్ రిజర్వుడు భవనం, మద్రిపాలెం,	20,000 (4 అంతస్తులు)
పశు సంవర్థక	జెడి ఆఫీసు,(హనుమంతవాక)	2000
మత్స్యశాఖ	ప్రాంతీయశిక్షణ కేంద్రం (ఆదర్శనగర్)	(3 రూములు)
హోంశాఖ	ప్రాంతీయ ఫైర్ ఆఫీసు(మహరాణిపేట)	
అటవీశాఖ	ఫారెస్ట్ గెస్ట్‌హౌస్(నివాసం, దయాళ్‌నగర్)	13000(4 రూములు)
వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమం	సత్యం కంప్యూటర్స్, రీజనల్ డ్రగ్ స్టోర్స్ (ముడసర్లోవ) డ్రగ్ కంట్రోల్ ఆఫీసు, విమ్స్‌వార్డుల్లో ప్రత్యేక రూములు(నివాసానికి 20)	12000
పరిశ్రమలు, వాణిజ్యం	ఎపిఐఐసి జోనల్ ఆఫీసు, కంచరపాలెం ఎస్టేటు	4500
మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్	స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టట్యూట్ (ముడసర్లోవ), రామ్‌నగర్ షాపింగ్ కాంప్లెక్స్, ఎంవిపి కాలనీ 'సెక్టార్' న్యూషాపింగ్ కాంప్లెక్స్, చినముషిడివాడ కల్యాణ మండపం (ఉడా కాలనీ, కార్మికనగర్) విఎంఆర్‌డిఎ షాపింగ్ కాంప్లెక్స్(పిఠాపురంకాలనీ) మద్దిలపాలెం, విఎంఆర్‌డిఎ భవనం(సిరిపురం)	1,47,372
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి	కైలాసగిరి గెస్ట్‌హౌస్(నివాసం)	8000
రెవెన్యూ	సింహాచలం దేవాదాయ భవనాలు	
రెవెన్యూ(డిఎం)	డిజాస్టర్‌ట్రైనింగ్ సెంటర్(విజయనగరం)	
పాఠశాల విద్య	భీమునిపట్నం, డైట్	2994
స్కిల్‌డెవలప్‌మెంట్	విఎంఆర్‌డిఎ స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్	
రవాణా, ఆర్‌అండ్‌బి	మద్రిపాలెం, ఐఅండ్‌బి బిల్డింగ్, ఆఫీసు భవనం గంభీరం	4000
గిరిజన సంక్షేమం	రిషికొండ ట్రైబల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్	
వాటర్ రిసోర్స్	పెద్దవాల్తేర్ పాత గెస్ట్‌హౌస్(నివాసం), సిఇ నార్త్‌కోస్ట్ ఆఫీసు పెద్దవాల్తేరు, జిప్లస్3 కొత్త భవనం(ఎయు నార్త్ క్యాంపస్,)	53300
పర్యాటక, యువజన వ్యవహారాలు	మహిళా మండలి(ఆర్‌అండ్‌బి) మొదటి ఫ్లోర్, అక్కిరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్, కెవికె స్టేడియం ఆఫీసు.హరితా రిసార్ట్స్ (నివాసాలకు 27 రూములు)	11700

టార్గెట్ ప్రకాష్ రాజ్

- ఇడి నోటీసులు

న్యూఢిల్లీ : ప్రతిపక్షాల నేతలు, ప్రశ్నించే గళాలే లక్ష్యంగా కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ విమర్శలు ఎదుర్కొంటోన్న మోడీ సర్కార్ తాజాగా ప్రముఖ సినీ నటుడు ప్రకాష్‌రాజ్‌పై దృష్టి సారించింది. పోంజీ స్కీమ్ కేసులో ప్రకాష్‌రాజ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సమన్లు పంపింది. కేసు దర్యాప్తులో భాగంగా తమ ముందు విచారణకు హాజరుకావాలని ఆయనను ఆదేశించింది. ఈ స్కీమ్‌ను నడుపుతున్న తమిళనాడులోని తిరుచ్చికి చెందిన ప్రణవ్ జ్యువెలర్స్‌కు ప్రకాష్‌రాజ్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారు. ప్రణవ్ జ్యువెలర్స్ గోల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ పేరుతో రూ.100 కోట్లు వసూలు చేసిందని రెండ్రోజుల క్రితం ఇడి ఒక ప్రకటనలో పేర్కొన్నది. రాబడులు కార్యరూపం దాల్చకపోవడమే కాకుండా, ఇన్వెస్ట్ చేసిన మొత్తాన్ని కూడా పెటుబడిదారులకు తిరిగి ఇవ్వలేదని ఆరోపించింది. చెన్నైతో సహా తమిళనాడు, పుదుచ్చేరిలోని పలు ప్రాంతాల్లో శాఖలను కలిగి ఉన్న ఆభరణాల గొలుసు శాఖలు, యజమానుల ఇళ్లపై ఇడి దాడులు చేసింది. ప్రణవ్ జ్యువెలర్స్ దుకాణాలు అక్టోబర్‌లో మూసివేయబడ్డాయి. ఫిర్యాదుల ఆధారంగా తిరుచ్చిలో జ్యువెలర్స్ యజమాని మదన్‌పై కేసు నమోదైంది. ఈ నెల ప్రారంభంలో యజమాని, ఆయన భార్యపై లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. గత కొన్నేళ్లుగా మోడీ సర్కారు ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతుండటం వల్లే ప్రకాశ్‌రాజ్‌ను ఇడి లక్ష్యంగా చేసుకుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.

'పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ యుద్ధం' బుక్‌లెట్‌ను ఆవిష్కరిస్తున్న వి.శ్రీనివాసరావు, ఎంఎ బేబి, బివి రాఘవులు

పాలస్తీనాది స్వతంత్ర పోరాటం

- సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి
- ఉగ్రవాదంతో పోల్చడం సరికాదు
- బిజెపి రాబందుల పార్టీ : బివి రాఘవులు
- ప్రజా ప్రణాళిక సాధనకు విస్తృత ఉద్యమాలు : వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పాలస్తీనా ప్రజలది దేశం కోసం జరిగే స్వతంత్ర పోరాటమని, దాన్ని ఉగ్రవాద చర్యతో పోల్చడం సరికాదని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి, బివి రాఘవులు తెలిపారు. గురువారం ఉదయం విజయవాడ బాలోత్సవ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావుతో కలిసి వారు మాట్లాడారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఏకపక్ష దాడులు జరుపుతోందని, దాన్ని అమెరికాతోపాటు మరికొన్ని దేశాలు సమర్థించడం, రెచ్చగొట్టడం సరైంది కాదని అన్నారు. భారతదేశం తొలి నుండీ పాలస్తీనాకు సంఘీభావంగా నిలిచిందని, ఇప్పుడు ప్రధాని ఇజ్రాయిల్ దాడి చేయడం సరికాదంటున్నారు తప్ప ఆపాలని కోరడం లేదని విమర్శించారు. గతంలో జర్మనీలో హిట్లర్ ఎలాంటి ఊచకోతకు పాల్పడ్డారో అలాంటి చర్య ఇప్పుడు గాజాలో ఇజ్రాయిల్ చేస్తోందని తెలిపారు. చరిత్రలో అక్కడ పాలస్తీనా మాత్రమే ఉందని, అనంతరం ఇజ్రాయిల్‌ను ఏర్పాటు చేశారని, ఇప్పుడు పాలస్తీనానే లేకుండా చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ ఏడాది జనవరి నుండి అక్టోబరు నెల వరకూ ఇజ్రాయిల్ సాయుధులు 248 మంది పాలస్తీనా ప్రజలను కాల్చి చంపారని, అందులో 40 మంది పిల్లలు కూడా ఉన్నారని, దీన్నెవరూ ప్రశ్నించడం లేదని అన్నారు. దాడులను భరించలేని పాలస్తీనాలోని హమాస్ బాంబుదాడికి దిగితే దాన్ని సాకుగా చూపి ఇప్పుడు పాలస్తీనా ప్రజలపై మారణహోమం సృష్టిస్తున్నారని అన్నారు. ఆస్పత్రులపైనా దాడులకు దిగుతున్నారని, దీన్ని ప్రపంచంలో అన్ని దేశాలూ వ్యతిరేకించాలని కోరారు. ఇజ్రాయిల్ విషయంలో ఐక్యరాజ్య సమితి తీర్మానం చేసే నాటికి ఎక్కువ మంది పాలస్తీనా ప్రజలు ఉన్నారని, అధిక భాగం భూమి వారి చేతిలోనే ఉందని తెలిపారు. ప్రస్తుతం ఇజ్రాయిల్ ఆక్రమణలోకి వెళ్లిందని తెలిపారు. పాలస్తీనా వాసులకు ఉన్న కొద్దిపాటి భూమినీ ఆక్రమించేస్తున్నారని అన్నారు. ఇజ్రాయిల్ అనుసరిస్తున్న ఫాసిస్టు పద్ధతులూ, ఆర్‌ఎస్‌ఎస్ పద్ధతులూ ఒకేలా ఉన్నాయని, అందువల్లే ఇజ్రాయిల్ దాడులపై మోడీ నోరెత్తడం లేదని అన్నారు. విశ్వగురువు అని చెప్పుకుంటూ ఇజ్రాయిల్ యుద్ధనేరాలకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. పాలస్తీనాలో అమాయకులను చంపడం బాధాకరమని, స్థానికంగా జరుగుతున్న యుద్ధం ఆ ప్రాంతమంతా విస్తరించే ప్రమాదం ఉందని చెప్పడం వరకే మోడీ పరిమితం అవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా మిగతా 2లో

గవర్నర్ అసెంబ్లీని వీటో చేయలేరు

ఎన్నికైన ప్రతినిధులదే నిజమైన అధికారం : సుప్రీంకోర్టు తీర్పు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బిల్లులకు ఆమోదాన్ని నిలిపివేయడంతో గవర్నర్ శాసనసభను వీటో చేయలేరని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఒకవేళ గవర్నర్ బిల్లుకు ఆమోదాన్ని నిలుపుదల చేయాలని నిర్ణయించుకుంటే, ఆ బిల్లును పునర్విచారణ కోసం శాసనసభకు తిరిగి పంపాల్సి ఉంటుందని పేర్కొంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ఒక బిల్లుకు గవర్నర్ ఆమోదాన్ని నిలిపివేసిన తర్వాత తదుపరి చర్య ఏమిటనేది స్పష్టంగా పేర్కొనలేదని, కాబట్టి దీనిపై కోర్టు స్పష్టీకరణ ముఖ్యమైనదని తెలిపింది. ఆర్టికల్ 200 ప్రకారం, బిల్లులపై గవర్నర్‌కు మూడు రకాల చర్యలు ఉంటాయి. ఆమోదించడం, ఆమోదాన్ని నిలిపివేయడం లేదా రాష్ట్రపతి పరిశీలన కోసం బిల్లును రిజర్వ్ చేయడం. ఆర్టికల్ 200లోని నిబంధన ప్రకారం, గవర్నర్ పునర్విచారణ అవసరమయ్యే అంశాల సందేశంతోపాటు బిల్లును అసెంబ్లీకి తిరిగి పంపొచ్చు. సవరణలతో లేదా లేకుండా బిల్లును సభ మళ్లీ ఆమోదించినట్లయితే, అప్పుడు గవర్నర్ ఆమోదం పొందాల్సి ఉంటుంది.

ఒకవేళ ఆమోదం నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటిస్తే గవర్నర్ బిల్లును తిరిగి అసెంబ్లీకి పంపిస్తారా లేదా అనే విషయంలో సందిగ్ధత నెలకొంది. ఈ పరిస్థితి ఇటీవల తమిళనాడులో

తలెత్తింది. అక్కడ కొన్ని బిల్లులపై ఆమోదం నిలుపుదల చేస్తున్నట్లు గవర్నర్ ప్రకటించారు. గవర్నర్ ఆ బిల్లులను అసెంబ్లీకి తిరిగి పంపలేదు. బిల్లులపై తమిళనాడు గవర్నర్ చర్యలు తీసుకోకపోవడంపై తమిళనాడు రాష్ట్రం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా, గవర్నర్ ఆమోదం నిలిపివేసిన తరువాత బిల్లును అసెంబ్లీకి తిరిగి పంపగలరా? లేదా అనే దానిపై సుప్రీంకోర్టు ఆలోచించింది.

పంజాబ్ గవర్నర్‌పై పంజాబ్ రాష్ట్రం దాఖలు చేసిన కేసులో సుప్రీంకోర్టు తన తీర్పును అప్‌లోడ్ చేసింది. ఈ తీర్పులో ఈ సమస్యకు న్యాయస్థానం సమాధానం ఇచ్చింది. 'ఆర్టికల్ 200 ప్రకారం ఆమోదాన్ని నిలిపివేయాలని గవర్నర్ నిర్ణయించినట్లయితే, బిల్లును పునర్విచారణ కోసం రాష్ట్ర శాసనసభకు పంపే మొదటి మిగతా 7లో

ఆర్థిక అక్రమాలపై సిఎంసహా 41 మందికి హైకోర్టు నోటీసులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ఆర్థిక అవకతవకలకు పాల్పడుతోందని, ఈ అక్రమాలపై సిబిఐతో విచారణ జరపాలని వైసిపి రెబల్ ఎంపి రఘురామకృష్ణంరాజు దాఖలు చేసిన పిల్‌పై రాష్ట్ర హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఈ కేసులో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, అధికారులు మొత్తం 41మందికి నోటీసులు జారీ చేసింది. రఘురామ పిటిషన్‌కు విచారణార్హత లేదని ఎజి శ్రీరామ్ వాదించారు. ప్రజాప్రయోజనం లేకుండా వ్యక్తిగత కారణాలతోనే రఘురామ పిటిషన్ వేశారని పేర్కొన్నారు. పిటిషన్ వేయగానే ప్రభుత్వం కొన్ని రికార్డులను ధ్వంసం చేసిందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న ధర్మాసనం మొత్తం 41 మంది ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ విచారణను డిసెంబర్ 14కు వాయిదా వేసింది.

చదువులకు ఊతమిచ్చేందుకే నిబంధనలు

- కల్యాణమస్తు, షాదీ తోఫాల కింద 10,511 జంటలకు రూ 81.64 కోట్లు విడుదల
- బటన్ నొక్కి లబ్ధిదారుల ఖతాల్లో జమ చేసిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

కల్యాణమస్తు, షాదీ తోఫాల కింద రూ 81.64 కోట్ల నమూనా చెక్కును అందజేస్తున్న సిఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పేద ప్రజల్లో చదువుల పట్ల ఆసక్తి, చేయూతనందించేందుకే వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాల లబ్ధిదారులకు విద్యార్హత నిబంధన పెట్టినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. పేద ప్రజలకు నేరుగా అందించే పథకాలను గత ప్రభుత్వం ఏనాడూ చిత్తశుద్ధితో అమలుచేయలేదని విమర్శించారు. గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుండి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫాల కింద 10,511 జంటలకు రూ.81.64 కోట్లను బటన్‌నొక్కి వారి ఖాతాల్లోకి జమ చేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో జులై నుంచి సెప్టెంబర్ త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన జంటలకు ఆర్థిక సాయాన్ని నేరుగా అందిస్తున్నామని తెలిపారు. ఎస్‌సిలు, ఎస్‌టిలు, బిసిలు, మైనార్టీలు, వికలాంగులు, భవన నిర్మాణ కార్మికులు, ఇలా అందరికీ ఈ పథకం అందేలా రూపొందించామన్నారు. తమ ప్రభుత్వం ఇప్పటివరకు 46,062 జంటలకు రూ.349 కోట్లు ఈ పథకాల కింద జమచేసిందన్నారు. గత ప్రభుత్వం ఏనాడూ నిజాయితీతో, చిత్తశుద్ధితో పథకాలు తీసుకురాలేదని, పేదవాళ్లకు మంచి జరగాలని కోరుకోలేదని అన్నారు. ఈ పథకం ప్రకటించేటప్పుడు ఎందుకు పదో తరగతి సర్టిఫికెట్, 18 సంవత్సరాలు తప్పనిసరి అని ప్రశ్నించారని, అందరికీ ఇస్తే ఎక్కువ ఓట్లు వస్తాయన్నారని చెప్పారు. ఓట్లు, ఎన్నికలన్నవి తనకు ముఖ్యం కాదని బాల్య వివాహాలు తగ్గేలా ఒక మంచి లక్ష్యంతో పెట్టామని, వారికి సమాధానంగా చెప్పానన్నారు. పదో తరగతి సర్టిఫికెట్ తప్పనిసరి చేయడం వల్ల తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించేందుకు మరింత ప్రోత్సాహం ఇచ్చినట్లవుతుందని అన్నారు. పిల్లలను పాఠశాలలకు పంపేలా తల్లులను మోటివేట్ చేసేలా అమ్మఒడిని తెచ్చామన్నారు. చదువు అనే అస్త్రంతో పిల్లల తలరాతలు మార్చే గొప్ప వ్యవస్థ రాష్ట్రంలో ఇప్పుడు ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వంలో పదో తరగతి నిబంధన లేదని, 2018 నాటికి ఈ పథకాన్ని పక్కన పడేశారని విమర్శించారు. గతంలో రూ.50 వేలను ఇస్తే తమ ప్రభుత్వం రూ.లక్ష ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి కెవి ఉషశ్రీ చరణ్, కార్మికశాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి రైతుకు నష్టాల ఘాటు

- కొత్త సరుకు రాగానే ధర రూ.3 వేల తగ్గింపు
- గుంటూరు యార్డులో వ్యాపారుల మాయాజాలం

మిర్చి యార్డుకు వచ్చిన సరుకు

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి

మిర్చి రైతును నష్టాల ఘాటు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. గుంటూరు మిర్చి యార్డుకు కొత్త సరుకు రావడం ప్రారంభమవడంతో గత వారం రోజుల వ్యవధిలో క్వింటాలుకు రూ. 2,000 నుంచి రూ.3 వేల వరకు ధరలను వ్యాపారులు తగ్గించేశారు. బుధవారం గుంటూరు మిర్చి యార్డులో నాన్ ఎసి సాధారణ రకాలు, స్పెషల్ వెరయిటీల కనిష్ట సగటు ధర క్వింటాలు రూ.8,500కే పరిమితం అయ్యాయి. గరిష్ట సగటు ధర రూ.24 వేలు ఉంది. కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న సరుకుకు కూడా దాదాపు ఇవే ధరలు లభించాయి. మార్కెట్‌లో బాగా డిమాండ్ ఉండే తేజ, బాడిగ రకాలు గరిష్టంగా రూ.24 వేలు పలికాయి. గత వారం కనిష్ట ధర రూ.11 వేలు, గరిష్ట ధర రూ.25 వేల వరకూ లభించింది. ప్రస్తుతం అన్ని వెరయిటీల ధరలు క్వింటాలుకు రూ.2 వేల నుంచి రూ.3 వేల వరకు తగ్గాయి. ఈ తగ్గుదల మరింత కాలం కొనసాగే సూచనలు ఉన్నాయని వ్యాపారులు చెబుతున్నారు. కొత్త సరుకులో తేమ 20 శాతం వరకు ఉంటుందని, అందువల్ల ధరలు కొంత తగ్గినమాట వాస్తవమేనని వారు సమర్థించుకుంటున్నారు. ప్రస్తుతం కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న మిరప కాయల కన్నా కొత్త కాయల కొనుగోలుకు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రాష్ట్రంలో మిర్చి గిరాకీ ఉండడం వల్ల మెట్ట ప్రాంతంలోని రైతులు ఎక్కువమంది దీని సాగుకు మొగ్గ చూపుతున్నారు. ఏటా ఆరు లక్షల ఎకరాల్లో మిర్చి సాగవుతోంది. ఈ ఏడాది వర్షాభావం వల్ల దాదాపు ఐదు లక్షల ఎకరాలకే పరిమితమైంది. ఎకరాకు దాదాపు లక్షన్నర రూపాయల వరకు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్నారు. వాతావరణం సహకరించి సాగునీటి వసతి ఉంటే ఎకరాకు గరిష్టంగా 30 క్వింటాళ్ల దిగుబడి సాధించిన పరిస్థితులు కూడా ఉన్నాయి. గరిష్టంగా పది క్వింటాళ్లకు తగ్గకుండా దిగుబడి వస్తుంది. ఈ ఏడాది వర్షాభావం వల్ల సాగు నీరు విడుదల కాక సాగర్ ఆయకట్టు పరిధిలో మిర్చి రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నా పంటను కాపాడుకోవడానికి తీవ్రంగా ప్రయత్నించారు. రాయలసీమ, ప్రకాశం, ఉమ్మడి గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఈ ఏడాది 83 శాతం విస్తీర్ణంలో మిర్చి సాగు చేశారు. రాయలసీమ ప్రాంతంలో బోర్ల ద్వారా ఎక్కువగా సాగు చేసిన ప్రాంతాల్లో కోతలు ప్రారంభమయ్యాయి. గుంటూరు మార్చి యార్డుకు కొత్త సరుకు వస్తుండడంతో వ్యాపారులు ధరలను తగ్గించడం ప్రారంభించారు. ఇతర రాష్ట్రాల్లో మిర్చి ఈ ఏడాది ఎక్కువగా సాగయిందని, ఈ దృష్ట్యా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయని, సీజన్‌లో రూ.15 వేల కంటే ధర తగ్గే అవకాశం లేదని చెబుతున్నారు.

సుప్రీంకోర్టు తొలి మహిళా జడ్జి ఫాతిమా బీవి కన్నుమూత

కొల్లాం : సుప్రీంకోర్టులో తొలి మహిళా జడ్జి, తమిళనాడు మాజీ గవర్నర్ జస్టిస్ ఎం ఫాతిమా బీవి గురువారం తుది శ్వాస విడిచారు. 96 ఏళ్ల ఫాతిమా బీవి కేరళలోని కొల్లాంలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందారు. కేరళలోని పథనంథిట్ట జిల్లాలో 1927లో ఫాతిమా బీవి జన్మించారు. పిన్న వయస్సులోనే ఎల్‌ఎల్‌బి పూర్తి చేసిన ఘనత దక్కించుకున్న ఫాతిమా బీవి తరువాత చిన్న వయస్సులోనే మేజిస్ట్రేట్ అయిన ఘనత కూడా సాధించారు. తరువాత 1974లో జిల్లా సెషన్స్ జడ్జిగానూ, 1983లో కేరళ హైకోర్టు జడ్జిగానూ నియమితులయ్యారు. 1989లో సుప్రీంకోర్టులో తొలి మహిళా జడ్జిగా నియమితులయ్యారు. జాతీయ మానవ హక్కుల కమిషన్‌లోనూ సభ్యులుగానూ ఆమె సేవలందించారు. ఫాతిమా బీవి మృతిపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ సంతాపం వ్యక్తం చేశారు. మలయాళ మహిళా అభ్యుదయ చరిత్రలో జస్టిస్ ఫాతిమా బీవి జీవితం మరిపోలేనిదని పేర్కొన్నారు. కేరళ ప్రభ అవార్డుకు జస్టిస్ ఫాతిమా బీవిని ఎంపిక చేసినట్లు ప్రకటించారు.

నరేష్

సాంబయ్య

ఆదిలక్ష్మి

కుటుంబ కలహాలతో ముగ్గురి హత్య

- పల్నాడు జిల్లా కోనంకిలో దారుణం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల (పల్నాడు)

పల్నాడు జిల్లాలో దారుణం చేటుచేసుకుంది. కుటుంబ వివాదాల నేపథ్యంలో పిడుగురాళ్ల మండలం కోనంకి గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దారుణ హత్యకు గురయ్యారు. పోలీసుల కథనం ప్రకారం.. కోనంకి గ్రామంలో నివాసం ఉంటున్న అనంత నరేష్ (30) మొదటి భార్యతో విబేధాల కారణంగా.. ఎనిమిదేళ్ల క్రితం ముప్పాళ్ల మండలం దమ్మాలపాడుకు చెందిన మాధురిని రెండో వివాహం చేసుకున్నారు. వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నారు. భార్యాభర్తలు తరుచూ గొడవపడేవారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం మరోసారి గొడవపడ్డారు. జరిగిన విషయాన్ని తన సోదరుడు దోమ శ్రీనివాసరావు, తండ్రి సుబ్బారావులకు మాధురి ఫోన్‌చేసి తెలిపారు. సాయంకాలం వారు కోనంకి గ్రామానికి చేరుకున్నారు. చర్చలు జరుగుతుండగా ఒక్కసారిగా నరేష్, అతని తండ్రి సాంబయ్య (56), తల్లి ఆదిలక్ష్మి (50)పై కత్తులతో శ్రీనివాసరావు, సుబ్బారావు దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురూ అక్కడికక్కడే మరణించారు. అనంతరం మాధురి, ఆమె సోదరుడు, తండ్రి ముగ్గురూ కలిసి ముప్పాళ్లకు వెళ్లిపోయి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రూ.7,200 కోట్ల షాక్

- ఈసారి మరో ట్రూ అప్
- వినియోగదారులపై నాలుగో భారం
- ఎపిఇఆర్‌సికి ప్రతిపాదన పంపిన డిస్కమ్‌లు
- విచారణకు త్వరలో నోటిఫికేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ వినియోగదారులపై మరో ట్రూఅప్ భారం పడనుంది. ఇప్పటికే రెండు ట్రూఅప్‌లు భారం మోపిన డిస్కమ్‌లు ముచ్చటగా మూడోసారి మోపేందుకు సిద్ధమయ్యాయి. ఇప్పటికే ఒక బిల్లులో మూడు రకాలైన భారాలను వసూలు చేస్తున్నాయి. కొత్తగా రూ.7,200 కోట్లు వసూలు చేసేందుకు ఎపిఇఆర్‌సికి డిస్కమ్‌లు ప్రతిపాదనలు పంపాయి. అంటే త్వరలో నాలుగో భారం పడనుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ట్రూఅప్ ప్రతిపాదనలను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి)కి ఇటీవల డిస్కమ్‌లు సమర్పించాయి. ఇఆర్‌సి అనుమతించిన దాని కంటే

అదనంగా విద్యుత్ కొనడం వల్ల ఈ ఖర్చును వసూలు చేయదలిచినట్లు ప్రతిపాదనల్లో పేర్కొన్నాయి. ఇపిడిసిఎల్ రూ.2,800 కోట్లు, ఎస్‌పిడిసిఎల్ రూ.2,500 కోట్లు, సిపిడిసిఎల్ రూ.1,900 కోట్లు చొప్పున ప్రతిపాదించినట్లు సమాచారం. వీటిపై విచారణ జరిపిన అనంతరం ఎంత భారం వేయాలనేది ఎపిఇఆర్‌సి నిర్ణయిస్తుంది. దీనికోసం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనుంది. రాష్ట్రంలో మూడు డిస్కమ్‌ల పరిధిలో 1.91 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారు.

అదనపు భారాలతో జనం గగ్గోలు

ఇప్పటికే విద్యుత్ బిల్లులు మోత మోగుతున్నాయని ప్రజలు గగ్గోలు పెడుతున్నా ప్రభుత్వం లెక్క చేయడం లేదు. డిస్కమ్‌లు రెండు ట్రూఅప్‌ల రూపంలో రూ.5,993 కోట్లను వసూలు చేస్తున్నాయి. 2014-19 కాలానికి సంబంధించిన ట్రూఅప్ రూ.2,910 కోట్లను 2022 ఆగస్టు నుంచి వసూలు చేస్తున్నాయి. ఇది కాకుండా 2021-22 సంవత్సరం ట్రూఅప్ రూ.3,083 కోట్లను ఈ ఏడాది ఏప్రిల్ నుంచి వసూలు చేస్తున్నాయి. ఇవి చాలవన్నట్లు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా నెలనెలా ట్రూఅప్ విధానం మే నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఈ పేరుతో నెలకు యూనిట్‌కు రూ.0.40 పైసలు వసూలు చేస్తున్నాయి.

ఈ భారం ఏడాదికి మూడువేల కోట్లపైనే ఉంది. నెల నెలా విధానం కాకుండా మరలా ఏడాది ముగిసిన తరువాత కూడా డిస్కమ్ లోటును భర్తీ చేసుకునేందుకు అదనపు వసూళ్లకు అవకాశం ఉంది. ఇప్పటికే వాడిన విద్యుత్‌తో పాటు అదనంగా ట్రూఅప్‌లు, ఇంధన సర్దుబాటు ఛార్జీలకే వినియోగదారులు 40 శాతం అదనంగా చెల్లించాల్సి వస్తోంది.

ఉద్యోగోన్నతుల ఉత్తర్వుల పట్ల ఇయు హర్షం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపిఎస్‌ఆర్‌టిసిలో ఉద్యోగోన్నతులకు పాత నిబంధనలను అమలు చేసేటట్లు ఉత్తర్వులు ఇవ్వడం పట్ల ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు, జివి నర్సయ్య గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌టిసిలో ఉద్యోగోన్నతుల అంశంలో ఉద్యోగులకు అన్యాయం జరుగుతోందని ఎపి జెఎసి అమరావతి, ఎంప్లాయీస్ యూనియన్లు పలు సందర్భాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఈ ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు. ఆర్‌టిసి నిబంధనలలోని విద్యార్హతల ప్రకారం ఎపిపిటిడి ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు కల్పించేందుకు అంగీకరించడం హర్షణీయమన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

రుణాలకు పూర్తి బాధ్యత మేఘా సంస్థదే

- ప్రభుత్వ గ్యారెంటీ అనేది అబద్ధం
- ఆర్థికశాఖ మంత్రి రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మేఘా సంస్థకు బ్యాంకు ఇచ్చే రుణాలకు ప్రభుత్వం గ్యారెంటీగా వుందనేది పూర్తిగా అబద్ధమని, ఆ రుణానికి సంబంధించిన బాధ్యత మేఘా సంస్థదేనని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై టిడిపి అబద్ధాలను ప్రచారం చేస్తోందన్నారు. ఆరోగ్యశ్రీపై టిడిపి హయాంలో రూ.5,177 కోట్లు ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం రూ.9,514.84 కోట్లు ఖర్చు చేసిందన్నారు. మేఘా కంపెనీ ప్రభుత్వ గ్యారెంటీతో రూ.2 వేల కోట్లు అప్పు తెచ్చుకుందనేది అబద్ధమన్నారు.

సమస్యలు పరిష్కరించండి

- ఎపి విఆర్‌ఒ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో గ్రేడ్-1, 2 విఆర్‌ఒల సమస్యలను పరిష్కరించాలని ఎపి విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు సిసిఎల్‌ఎ కమిషనరుకు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రవీంద్రరాజు, అప్పలనాయుడు గురువారం వినతిపత్రం అందజేశారు. విఆర్‌ఒల ఉద్యోగోన్నతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. విఆర్‌ఒలందరికీ డిడిఒలుగా తహశీల్దారులే వుండాలని కోరారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే విఆర్‌ఒలకు అలవెన్స్‌లను పెంచాలని రాష్ట్ర ఎన్నికల సిఇఒ ముఖేష్‌కుమార్ మీనాను కలిసి విజ్ఞప్తి చేశారు.

మహోద్యమంగా క్లీన్ టాయిలెట్ ఛాలెంజ్

- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి గంధం చంద్రుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పట్టణ పరిశుభ్రతలో అంతర్భాగంగా చేపట్టిన క్లీన్ టాయిలెట్ ఛాలెంజ్ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా మహోద్యమంలా కొనసాగుతుందని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎమ్‌డి గంధం చంద్రుడు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సురక్షితమైన పారిశుధ్యం కోసం ఈ కార్యక్రమం డిసెంబరు 25 వరకు కొనసాగుతుందన్నారు. అన్ని పురపాలక సంఘాలు, నగర పాలక సంస్థలు, నగర పంచాయతీల పరిధిలో క్లీన్ టాయిలెట్ ఛాలెంజ్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. పౌరులకు వ్యక్తిగత, కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లు, మూత్రశాలలు ఏర్పాటుతోపాటు పారిశుధ్య సౌకర్యాలు అందిస్తున్నామన్నారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ వాకిన్ రిక్రూట్‌మెంటు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైద్యారోగ్యశాఖలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టుల భర్తీ కోసం వాకిన్ రిక్రూట్‌మెంటు నిర్వహించనున్నట్లు ఎపిఎంఎస్‌ఆర్‌బి సెక్రటరీ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. డైరెక్టరేట్ అండ్ సెకండరీ హెల్త్‌లో రెగ్యులర్, కాంట్రాక్టు విధానంలో పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డిసెంబరు 11న జనరల్ సర్జన్, డెర్మటాలజీ, ఫోరెన్సిక్ సైన్స్ పోస్టులకు వాకిన్ రిక్రూట్‌మెంటు చేయనున్నట్లు తెలిపారు. 13న గైనకాలజీ, అనస్థీషియా, ఇఎన్‌టి పెథాలజీ పోస్టులు, 15న పిడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, ఆఫ్తాల్మాలజీ, రేడియాలజీ, సైకియాట్రీ పోస్టులకు రిక్రూట్‌మెంటు ఇంటర్వ్యూలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న మిడియం బాబూరావు

రిజర్వేషన్ల తొలగింపునకు కేంద్రం యత్నం

- పార్లమెంటు మాజీ సభ్యులు మిడియం బాబూరావు

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖ)

దళిత, బడుగు, బలహీన వర్గాలకు అందించిన రిజర్వేషన్లను తొలగించడానికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని పార్లమెంట్ మాజీ సభ్యులు మిడియం బాబూరావు ఆందోళన వ్యక్తం చేశారు. 'ప్రభుత్వ రంగం-రిజర్వేషన్లు' అనే అంశంపై విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసి అసోసియేషన్ల ఆధ్వర్యాన ఉక్కునగరంలోని ఎల్ అండ్ డిసి ఆడిటోరియంలో సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మీడియం బాబూరావుతో పాటు ఒబిసి రాష్ట్ర నాయకులు ఆళ్ల వెంకటేశ్వర్లు, దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షులు కె.వినయ్‌కుమార్, ఎయు ప్రొఫెసర్ ఎ.దుర్గాప్రసాదరావు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రిజర్వేషన్లు లేకుంటే అణగారిన వర్గాలకు నష్టం కలుగుతుందన్నారు. రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని, విశాఖ కర్మాగారం ప్రయివేటు పరం కాకుండా ప్రతి ఒక్కరూ పోరాడాలని, కేంద్ర ప్రభుత్వ చర్యలను వ్యతిరేకించాలని కోరారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని, సెయిల్‌లో విలీనం చేయాలని సెమినార్ తీర్మానించింది. అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు కెఎస్‌ఎన్ రావు, రామచంద్రరావు, వైటి.దాస్, ఎస్‌సి, ఎస్‌టి అసోసియేషన్ అధ్యక్షులు తవుడన్న, ప్రధాన కార్యదర్శి మల్లయ్య, సవరపు సత్యనారాయణ, పుల్లారావు, మోహన్ బాబు, ఒబిసి అధ్యక్షులు బి.అప్పారావు, కార్యదర్శి శ్రీనివాసరావు, కామేశ్వరరావు సన్నిబాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

కరువుపై ఉద్యమం ఉధృతం

- కృష్ణా జలాలపై ట్రిబ్యునల్‌లో సిపిఐ ఇంప్లీడ్
- పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని కరువు పరిస్థితులపై ప్రభుత్వం పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని, ఉద్యమాలను అంచెలంచెలుగా ఉధృతం చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లకు కరువు సమస్యలపై శుక్రవారం వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. విజయవాడలోని దాసరి భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. అందుకే ట్రిబునల్‌లో తమ పార్టీ తరపున కేసులో ఇంప్లీడ్ అయి రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతామన్నారు. అనంతపురంలోని ఎస్‌కె యూనివర్సిటీలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్దని ఒకవైపు విద్యార్థులు ఆందోళన చేస్తోంటే వైస్ ఛాన్సలర్ దొడ్డిదారిన విగ్రహం పెట్టడం తగదన్నారు. తక్షణం పనులు చేసిన కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. బిజెపి బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పరాకాష్ట చంద్రబాబు అరెస్టు అని అన్నారు. బిజెపి, జగన్ కలిసి చంద్రబాబును అరెస్టు చేయించారని విమర్శించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, సిపిఐ రాష్ట్ర నాయకులు గుజ్జుల ఈశ్వరయ్య, అక్కినేని వనజ పాల్గొన్నారు.

ఢిల్లీలో బుల్‌డోజర్లతో విధ్వంసం

- సుందర్ నర్సరీ మురికివాడ నేలమట్టం

న్యూఢిల్లీ : సెంట్రల్ ఢిల్లీలోని నిజాముద్దీన్ ప్రాంతంలో డీపీఎస్ మథురా రోడ్డు సమీపంలో ఉన్న సుందర్ నర్సరీ మురికివాడల్ని బుల్‌డోజర్లు నేలమట్టం చేశాయి. ఢిల్లీ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 18న నోటీసులు ఇచ్చిన అధికారులు, గురువారం ఆకస్మికంగా బుల్‌డోజర్లతో విరుచుకుపడ్డారు. ఇప్పుడు ఆ ప్రాంతం గుర్తు పట్టడానికి వీలులేని విధంగా ఉంది. ఎక్కడ చూసినా శిథిలాలే కన్పిస్తున్నాయి. రోడ్డు పక్కన ఓ చిన్నారి చాప మీద తన ఏడు నెలల సోదరిని ఆడిస్తూ కూర్చుని ఉండడం అందరినీ కలిచివేస్తోంది. ఆమె తల్లి అధికారులు కూల్చేసిన ఇంటిలో చిందరవందరగా పడి వున్న సామాన్లను ఓ చోట జమ చేసి ప్యాక్ చేస్తోంది. ఇంటిని ఖాళీ చేయాలని ఆమెకు బుధవారం రాత్రే నోటీసు ఇచ్చారు. తండ్రి లేని చిన్నారుల్ని తీసుకొని ఎక్కడికి వెళ్లాలో తెలీక ఆమె తల్లడిల్లిపోతోంది. గూడు చెదిరి..లబోదిబో అంటూ గుండెలు బాదుకుంటూ పేదలు కన్నీరుమున్నీరవుతున్న దృశ్యాలను చూసినవారికి సైతం కంటతడి పెట్టించాయి.

ఇజ్రాయిల్ అతిపెద్ద దురాక్రమణదారు

- 1957 ఒప్పందం అమల్లో లేదు
- ప్రొఫెసర్ రాంపునియాని వ్యాఖ్య

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయిల్ ఆక్రమించిందని ప్రముఖ రచయిత, ప్రొఫెసర్ రాంపునియాని వ్యాఖ్యానించారు. 1957లో ఇరుదేశాల మధ్య జరిగిన ఒప్పందం అమల్లో లేదని గుర్తు చేశారు. అందుకే సమస్యలు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'పాలస్తీనా-21వ శతాబ్దం వలసవాదం' అనే అంశంపై ఎస్‌వికె ట్రస్టు కార్యదర్శి ఎస్.వినయకుమార్ సమన్వయకర్తగా వెబినార్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ రాంపునియాని మాట్లాడుతూ పాలస్తీనా, ఇజ్రాయిల్ మధ్య సమస్యలు పెరగడానికి బ్రిటన్, అమెరికానే కారణమన్నారు. 1957లో బ్రిటన్ మధ్యవర్తిత్వంలో 65 శాతం భూభాగం ఇజ్రాయిల్‌కు, 35 శాతం పాలస్తీనాకు చెందాలని ఒప్పందం జరిగిందన్నారు. ఇది బ్రిటన్ మధ్యవర్తిగా చేసిందని తెలిపారు. యూదులు పాలస్తీనాలో స్థిరపడటానికి బ్రిటన్ దేశమే కారణమన్నారు. చమురు ఉత్పత్తుల కోసం ఇప్పుడు ఇజ్రాయిల్‌ను అమెరికా, బ్రిటన్ సమర్థించడం సరికాదని అభిప్రాయపడ్డారు. పాలస్తీనీయన్లు ప్రపంచవ్యాప్తంగా అన్నీ దేశాల్లో ఉన్నారనీ, వారు తొలుత వెనిస్‌లో వడ్డీ వ్యాపారాన్ని వృత్తిగా చేపట్టారన్నారు. దీంతోనే వారిపై కొంత వ్యతిరేకత ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇజ్రాయిల్, పాలస్తీనా భూభాగాన్ని ఆక్రమిస్తూ వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు పాలస్తీనాలో జనాభా ఎక్కువ, భూమి తక్కువైందని, ఇందుకు ఇజ్రాయిల్ కారణమని వివరించారు. ఈ నేపథ్యంలోనే ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతూ వస్తున్నాయని తెలిపారు. పాలస్తీనియన్ల హక్కుల కోసం ఒక మహిళ హమాస్ సంస్థను స్థాపించిందని చెప్పారు. ఇజ్రాయిల్ పాలస్తీనాపై భీకరదాడులకు పాల్పడుతోందన్నారు.

ఈ యుద్ధంలో అత్యధికంగా పౌరులు చనిపోతున్నారనీ, అందులోనూ పసిపిల్లలు విగతజీవులు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇరుదేశాలు కాల్పుల విరమణ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మేరకు ఐక్యరాజ్యసమితి కృషి చేస్తున్నా, సత్ఫలితాలు రావడం లేదని తెలిపారు. ప్రపంచదేశాలు చొరవచూపాలని సూచించారు. తొలి నుంచి పాలస్తీనాకు భారత్ మద్దతుగా ఉందనీ, ఇటీవల ఐక్యరాజ్యసమితి జనరల్ కౌన్సిల్ పాలస్తీనాపై చేసిన చర్చలో భారత్ పాల్గొనలేదన్నారు. యుద్ధాన్ని ఎవరూ కోరుకోరనీ, శాశ్వత పరిష్కారం దిశగా అడుగులేయాలని కోరారు.

పాలస్తీనాది స్వతంత్ర పోరాటం

(మొదటి పేజీ తరువాయి)

అక్కడ కాల్పుల విరమణకు భారతదేశం డిమాండ్ చేయాలని, వైద్య సాయం అందించేలా చూడాలని, ఇజ్రాయిల్ దురాక్రమణ నుండి పాలస్తీనాను విముక్తి చేయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఐక్యరాజ్య సమితి కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అక్టోబరు 7న జరిగిన ఘటన ఇజ్రాయిల్ దురాక్రమల వల్లే జరిగిందని అక్కడి మీడియా కూడా ప్రస్తావించిందని తెలిపారు. అయినా అమెరికా నిస్సిగ్గుగా దాడులకు వంతపాడుతోందని విమర్శించారు. ఇజ్రాయిల్ యుద్ధం ఆగకపోతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం పడుతుందని, ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి చెబుతున్నారని, అటువంటప్పుడు యుద్ధాన్ని ఆపేదిశగా ఎందుకు ప్రయత్నించడం లేదని ప్రశ్నించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ ప్రచురించిన 'పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ యుద్ధం' బుక్‌లెట్‌ను వారు ఆవిష్కరించారు.

బిజెపి రాబందుల పార్టీ

కేంద్రంలో బిజెపి పాలనలో రాబందులు రాజ్యమేలుతున్నారని, ప్రజలను పీడించుకుని దోచుకుతినడం, వారి అనుకూలురకు దోచిపెట్టడం చేస్తున్నారని, ఇంతకంటే అన్యాయం మరొకటి లేదని పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు వామపక్షాలను పిట్టలతో పోల్చారని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆయన స్పందిస్తూ.. పిట్టలు సమాజానికి మేలు చేస్తాయని, రాబందులకు పీక్కుతినడం, నాశనం చేయడం తప్ప మరొకటి తెలియదని అన్నారు. ఉత్తరాఖండ్ సొరంగం ఘటనలో కేంద్రం ఎందుకు వేగంగా స్పందించడం లేదో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. అందులో చిక్కుకున్న వారు సురక్షితంగా ఉండటం సంతోషమని అన్నారు. ఇంతపెద్ద ఘటన జరిగినా ప్రభుత్వం ఎందుకు దాన్ని పట్టించుకోవడం లేదని సిపిఎం ప్రశ్నించిందన్నారు. ఇటీవల కాలంలో ఇటువంటి ప్రమాదాలు పెరుగుతున్నాయని అన్నారు. వర్షాలకు హిమాచల్‌ప్రదేశ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయని, జోషిమఠ్‌లో నేల కుంగిపోయిందని తెలిపారు. హిమాలయాలు నీటివనరులు, పర్యావరణ పరిరక్షణకు ముఖ్యమని, వాటితో ఆటలాడుకుంటే కుదరదని అన్నారు. పర్యాటకం పేరుతో కాంట్రాక్టర్లకు ఇష్టారాజ్యంగా అనుమతులు ఇస్తూ ఎక్కడికక్కడ తవ్వేస్తున్నారని, దీన్ని నియంత్రించాలని కోరారు. దీనికి కేంద్రమే బాధ్యత వహించాలని తెలిపారు.

అక్కడ ప్రకృతి ధ్వంసాన్ని ఆపాలని సిపిఎం కోరుతోందన్నారు. బిజెపి ప్రభుత్వం లాభానికి ప్రాధాన్యత ఇస్తోంది తప్ప ప్రకృతిని పట్టించుకోవడం లేదని అన్నారు. కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్టులు కడుతున్నారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో సిపిఎం ముందే హెచ్చరించిందని, గోదావరి అత్యంత సంక్లిష్టమైనదనే విషయాన్ని గుర్తు చేసిందని అన్నారు. అనేకమంది పర్యావరణ వేత్తలూ అదే అంశాన్ని స్పష్టం చేశారని, వాటిని లెక్క చేయకుండా ప్రాజెక్టుకు డిజైన్లు ఇచ్చారని విమర్శించారు. ఈ విషయంలో రాష్ట్రానికి ఎంత బాధ్యత ఉందో కేంద్రానిదీ అంతే బాధ్యతని, దీనికి ప్రధాని సమాధానం చెప్పాలని అన్నారు. ఐదేళ్లలో పోలవరం కడతామన్నారని, ఇంకో 30 ఏళ్లు గడిచినా అది పూర్తికాని వాతావరణం కనిపిస్తోందని అన్నారు.

ఇండియా వేదికతో పోరాటాలకు బలం

ఇండియా వేదిక వల్ల బిజెపి వ్యతిరేక పోరాటాలకు బలం చేకూరిందని రాఘవులు తెలిపారు. అంతకముందు వేర్వేరుగా ఉన్న పార్టీలు ఒక వేదిక మీదకు వచ్చాయన్నారు. ఆయా పార్టీల మధ్య గతంలో విబేధాలు అత్యంత తీవ్రంగా ఉన్నాయని, మాట్లాడుకోవడానికి కూడా ఇష్టపడని పార్టీలు వైరుధ్యాన్ని క్రమంగా తగ్గించుకుంటూ ఒక వేదికపైకి వచ్చాయని తెలిపారు. తెలంగాణలో వామపక్ష పార్టీగా సిపిఐకి తాము మద్దతు ఇస్తున్నామన్నారు. అయితే కాంగ్రెస్‌తో కలిసి సిపిఐ ముందుకు వెళుతున్న నేపథ్యంలో సిపిఎం అభ్యర్థులకు మద్దతు ఇస్తారా లేదా అనేది వారు నిర్ణయించుకోవాలని అన్నారు.

ప్రజా ప్రణాళిక సాధనకు కృషి

రాష్ట్రంలో ప్రజారక్షణ భేరి విజయవంతమైందని, అందరితో సంప్రదించిన తరువాత ప్రజా ప్రణాళిక సాధనకు కార్యాచరణ ప్రకటిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రంలో గంజాయి కరెంటు కన్నా వేగంగా వ్యాపిస్తోందని, దీనివెనుక అధికార పార్టీ పెద్దలతో కూడిన మాఫియా, పలుకుబడి కలిగిన వ్యక్తులు ఉన్నారని అన్నారు. వైద్య కళాశాలల్లో విద్యార్థుల మధ్య ఘర్షణలు దీనిలో భాగమేనని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే కాలానికి నిస్సత్తువైన యువత వస్తుందని తెలిపారు. దీనిపై తక్షణం స్పందించి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న చిన్న అంశాలపై బృందాలను ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం గంజాయి నియంత్రణపై ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. దేశంలో గంజాయి ఉత్పత్తి కేంద్రంగా మన రాష్ట్రమే ఉందనే ప్రచారం జరుగుతోందని అన్నారు.

కరువు మండలాల్లో సహాయక చర్యలు లేవు

రాష్ట్రంలో కరువు మండలాలను తగ్గించి ప్రకటించడం ఒకటైతే ప్రకటించిన వాటిల్లోనూ ఇప్పటి వరకూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయక చర్యలు తీసుకోలేదని విమర్శించారు. కృష్ణా డెల్టాలోనూ పంటలు వేయలేదని, వీటిని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. కళ్లు మూసుకుని అంతా బావుందని చెబితే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. కరువు పరిశీలనకు కేంద్రం కూడా ఇంతవరకు బృందాలను పంపలేదని పేర్కొన్నారు. సిఎం మాత్రం రాష్ట్రంలో కరువులేదు, అంతా సుభిక్షంగా ఉందని చెప్పుకోవడానికి ప్రయత్నించడం సరికాదన్నారు.

దీక్షా శిబిరంలో కూర్చున్న కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు

రిజర్వేషన్ల అమలులో బిజెపి విఫలం

- ఉక్కు దీక్షల్లో బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు

ప్రజాశక్తి-ఉక్కునగరం (విశాఖ)

దేశంలో రిజర్వేషన్లను అమలు చేయడంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విఫలమైందని బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎ.వెంకటేశ్వర్లు విమర్శించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలో చేపట్టిన దీక్షలు గురువారం నాటికి 1015వ రోజుకు చేరాయి. దీక్షల్లో విశాఖ ఉక్కు కర్మాగారం ఇఆర్‌ఎస్, ఇఎస్ అండ్ ఎఫ్ కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రిజర్వేషన్లు అమలు చేస్తున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. చదువుకున్న వారికి సరైన ఉపాధి కల్పించకుండా అన్యాయం చేస్తున్నారని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉన్న 88 శాతం ప్రజలు తిరగబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బిసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు ఉండవల్లి శ్రీనివాస్, విభాగాల ప్రతినిధులు గంగాధర్, నీలకంఠం, గోవిందు, బి రాము, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల తొలగింపులో వైసిపి ఎమ్మెల్యే ఎత్తుగడలు

- గుంటూరులో భారీగా ఫారం-7 దాఖలు : టిడిపి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో 20 వేల ఓట్ల తొలగింపునకు ఎమ్మెల్యే మద్దాలి గిరి, ఇతర వైసిపి నాయకులు ఎత్తుగడలు వేస్తున్నారని టిడిపి పశ్చిమ నియోజకవర్గం ఇన్‌ఛార్జి కోవెలమూడి రవీంద్ర ఆరోపించారు. గుంటూరులోని తన కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఓట్ల తొలగింపులో మద్దాలి గిరి అక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. తన అనుచరుడితో ఏ రోజుకారోజు ఎన్ని ఓట్లు తొలగించారో వాట్సాప్ చాటింగ్ ద్వారా మద్దాలి చేసిన నిర్వాహకాన్ని తాము బయటపెట్టామన్నారు. ఈ విషయంపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్టు వెల్లడించారు. టిడిపి నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన మద్దాలి గిరి వైసిపి పంచన చేరారని, మళ్లీ ఎన్నికల్లో గెలవడానికి టిడిపి సానుభూతి పరుల ఓట్లు తొలగింపునకు అక్రమంగా పెద్దసంఖ్యలో తన అనుచరుల ద్వారా ఫారం -7 దాఖలు చేయించారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసిపి వారు టిడిపి ఓట్లను తొలగిస్తున్నారని అన్నారు. కోవెలమూడి రవీంద్ర ఆరోపణలను ఎమ్మెల్యే మద్దాలిగిరి తోసిపుచ్చారు. తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సూచించారు. రాజకీయంగా తనను ఇబ్బంది పెట్టడానికే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని, తన అనుచరులతో తాను ఓట్ల తొలగింపు ప్రస్తావన చేయలేదని తెలిపారు. తన అనుచరులు ఎవ్వరూ ఫారం -7 దరఖాస్తులు దాఖలు చేయలేదని స్పష్టం చేశారు.

ఓట్ల కోసం మొక్కుబడి పెళ్లి కానుకలు

- మాజీ మంత్రి పీతల సుజాత

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మహిళల ఓట్ల కోసం మొక్కుబడి పెళ్లికానుకలను సిఎం జగన్ ఇస్తున్నారని మాజీ మంత్రి పీతల సుజాత విమర్శించారు. నాలుగేళ్లపాటు పథకాన్ని అటకెక్కించారని, ఆఖరి ఏడాదిలో తూతూ మంత్రంగా అమలు చేయడానికి సిద్ధమయ్యారని పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. పేద, మధ్య తరగతులను జగన్ కావాలనే నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. 2019లో అధికారంలోకి వచ్చిన తరువాత టిడిపి హయాంలో వచ్చిన పెళ్లికానుక పథకం దరఖాస్తులను ఎందుకు ఆమోదించలేదని ప్రశ్నించారు. పథకాల అమల్లో అర్థం పర్థం లేని నిబంధనలు పెడుతున్నారన్నారు. విలీనం ముసుగులో 15 వేలకు పైగా పాఠశాలల్ని మూసివేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉత్తమ ఫలితాలు ఉండేలా పాఠ్య ప్రణాళికలు

- పాఠశాల విద్యాశాఖ కమిషనరు సురేష్‌కుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సిబిఎస్ఇ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు సాధించేలా కంటెంట్, పాఠ్యాంశాలు వారీ ప్రణాళిక, టిఎల్‌ఎం (బోధనాభ్యసన సామగ్రి) సిద్ధం చేయాలని పాఠశాల విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్‌కుమార్ అన్నారు. సిబిఎస్ఇ అనుబంధ పాఠశాలల్లోని 9, 10 తరగతులకు బోధనాశాస్త్రంలో పాఠ్య ప్రణాళిక తయారీ అంశంపై వర్క్‌షాప్ విజయవాడలోని ఆంధ్రా లయోల కళాశాలలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ.. సిబిఎస్ఇ పాఠ్యప్రణాళికల్లో పాఠాలకు సంబంధించిన వీడియో లింక్‌లను, ఎస్‌సిఇఆర్‌టి రూపొందించిన ఈ కంటెంట్ లింక్‌లను, బైజూస్ వీడియోలు పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ స్కీమ్స్ అండ్ పాలసీ టీమ్ హెడ్ ఉషాకుమారి, సిబిఎస్ఇ జాయింట్ డైరెక్టరు ఎంవి కృష్ణారెడ్డి, అజీమ్ ప్రేమ్‌జీ యూనివర్సిటీ ప్రొఫెసర్లు పూజ, అనుపమ, నందన్ తదితరులు పాల్గొన్నారు.

ఛార్జ్‌జోన్‌తో ఎంజి మోటార్ భాగస్వామ్యం

న్యూఢిల్లీ : బ్రిటిష్ ఆటోమొబైల్ బ్రాండ్ ఎంజి మోటార్ ఇండియా విద్యుత్ ఛార్జింగ్ నెట్‌వర్క్‌లో ఒక్కటైన చార్జి జోన్‌తో భాగస్వామ్యం కుదర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ ఒప్పందంలో భాగంగా రాబోయే మాసాల్లో జాతీయ రహదారులు, నగరాలు, ఎంజి డీలర్‌షిప్‌లతో సహా కీలక స్థానాల్లో సంయుక్త ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. ఎంజి మోటార్ ఇండియా తన వినియోగదారుల కోసం ప్రత్యేకంగా ప్రిఫరెన్షియల్ ఆఫర్‌ను రూపొందించడానికి రెండు సంస్థలు కలిసి పని చేస్తాయని తెలిపింది. వినియోగదారులకు ఛార్జింగ్ సేవలను సులభంగా గుర్తించడానికి, యాక్సెస్ చేయడానికి, చెల్లింపుల కోసం ఏకీకృత వేదికను ఏర్పాటు చేయనున్నాయి.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు రెండు అవార్డులు

ముంబయి : ప్రొఫెషనల్ వెల్త్ మేనేజ్‌మెంట్ (పిడబ్ల్యుఎం) నిర్వహించిన గ్లోబల్ ప్రయివేటు బ్యాంకింగ్ అవార్డ్స్ 2023లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్‌కు రెండు అవార్డులు దక్కినట్లు ఆ సంస్థ వెల్లడించింది. గతేడాది హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ వృద్ధి వ్యూహం తమను ఆకట్టుకున్నదని, దీని వల్ల తమ క్లయింట్ బేస్ గణనీయంగా పెరగడంతోపాటు దేశవ్యాప్తంగా ఉన్న హబ్, స్పోక్ లొకేషన్‌లు వినూత్నమైన ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ ఇనిషియేటివ్‌లతో పాటు గణనీయంగా విస్తరించాయని న్యాయనిర్ణేతలు పేర్కొన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అహ్మదాబాద్, బెంగుళూరు వంటి విద్యా సంస్థల భాగస్వామ్యంతో రిలేషన్ షిప్ మేనేజర్‌ల కోసం వివిధ విద్య, శిక్షణ కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకుని న్యాయ నిర్ణేతలు బ్యాంక్‌కు పురస్కారాన్ని ప్రకటించినట్లు పిడబ్ల్యుఎం తెలిపింది.

గూగుల్ పేలో మొబైల్ రీఛార్జ్‌లపై ఫీజు వసూలు

న్యూఢిల్లీ : ప్రముఖ నగదు చెల్లింపుల వేదిక గూగుల్ పేలో ఇకపై మొబైల్ ఫోన్ రీఛార్జ్‌లపై ఫీజును వసూలు చేయనుంది. రీఛార్జి మొత్తం బట్టి కన్వీనియన్స్ ఫీజు ఆధారపడి ఉంటుందని సమాచారం. ఇటీవల ఓ వినియోగదారుడు రూ.740 ప్లాన్‌ను రీఛార్జ్ చేయగా.. రూ.3 కన్వీనియన్స్ ఫీజును వసూలు చేయగా.. తను సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో విషయం బయటికి వచ్చింది. ప్రస్తుతానికి కొందరు వినియోగదారుల నుంచి మాత్రమే ఈ తరహా వసూలు చేస్తుండగా.. భవిష్యత్‌లో యూజర్లందరీ నుంచి ఈ ఫీజు వసూలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై గూగుల్‌పే అధికారికంగా స్పందించాల్సి ఉంది. ఇప్పటికే ఫోన్ పే, పేటియం వేదికలు కన్వీనెన్స్ ఫీజును వసూలు చేస్తున్నాయి.

యాంటీ బయాటిక్ ముప్పుపై అవగాహన

- వైద్యారోగ్యశాఖ కమిషనరు నివాస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యాంటీ బయాటిక్‌ల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించొచ్చని వైద్యారోగ్యశాఖ కమిషనరు జె నివాస్ అన్నారు. దైనందిన జీవితంలో యాంటీ బయాటిక్ వాడకం గురించి సరైన సమాచారం కలిగి ఉండటం అవసరమని పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆరోగ్య సంరక్షణ కోసం వైద్య నిపుణుల సూచించిన యాంటీ బయాటిక్స్ మాత్రమే వాడాలన్నారు. వైద్య నిపుణులు సూచించిన మోతాదును అనుసరించి కోర్సు పూర్తి చేయాలని సూచించారు. కాలం చెల్లిన మందులనూ వాడకూడదని తెలిపారు. దీనిపై శ్రీకాకుళం, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, తిరుపతి జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో వెటర్నరీ కళాశాల విద్యార్థులందరికీ వెటర్నరీ మెడిసిన్‌లో దీన్నొక సబ్జెక్టుగా చేరుస్తున్నట్లు పేర్కొన్నారు.

కులగణన పేరుతో కొత్త నాటకం

- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కులగణన పేరుతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొత్త నాటకం మొదలుపెట్టారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. బిసిలను బ్లాక్‌మెయిల్ చేసి వారిని శాశ్వతంగా బానిసల్ని చేసుకోవడానికి జేబు సంస్థలతో తూతూ మంత్రంగా గణన చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కులగణన, జనగణన పేరుతో ప్రజల వివరాలు సేకరించే అధికారం వలంటీర్లకు, ముఖ్యమంత్రికి ఎవరిచ్చారని ప్రశ్నించారు. జాతీయ బిసి కమిషన్ అనుమతితో రిటైర్డు జస్టిస్ నేతృత్వంలోని కమిటీ నిబంధనల ప్రకారమే కులగణన వివరాలు సేకరిస్తున్నారా? అని ప్రశ్నించారు.

పొన్నవోలు సుధాకర్ రెడ్డి అడిషనల్ అడ్వకేట్ జనరలా? జగన్ ఇంట్లో పాలేరా? అని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ప్రశ్నించారు. గౌరవప్రదమైన న్యాయవ్యవస్థ, న్యాయమూర్తులపై ఇంత దుర్మార్గంగా మాట్లాడటం దేశంలో జగన్ పాలనలోనే చూస్తున్నామని విమర్శించారు. స్కిల్‌డెవలప్‌మెంటు ప్రాజెక్టులో చంద్రబాబు అవినీతికి పాల్పడి ఉంటే పొన్నవోలు ఒక్క సాక్ష్యం కూడా ఎందుకు న్యాయస్థానంలో చూపలేకపోయారని ప్రశ్నించారు.

రేణిగుంటలో గేట్ మీటింగ్ సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్ నర్సింగరావు

విశాఖ రైల్వేస్టేషన్ ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు

రైల్వేను ప్రైవేటీకరించొద్దు

- అంబానీ, ఆదానీలకు ధారాదత్తం చేసేందుకు మోడీ యత్నం
- రాష్ట్రవ్యాప్తంగా స్టేషన్ల వద్ద ఆందోళనలు

ప్రజాశక్తి - యంత్రాంగం

రైల్వే రంగాన్ని ప్రయివేటీకరణ చేయొద్దని, ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, ప్యాసింజర్ రైళ్లు, జనరల్ బోగీలు పెంచాలని, రాయితీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా రైల్వే స్టేషన్ల వద్ద ఆందోళనలు నిర్వహించారు. అనంతరం స్టేషన్ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. సామాన్య ప్రజలకు రైల్వే ప్రయాణాన్ని దూరం చేయవద్దని నినాదాలు చేశారు. సిఐటియు, ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమాలు చేపట్టారు.

విజయవాడ రైల్వేస్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) కార్యదర్శి వివిఎల్ నరసింహులు మాట్లాడుతూ.. ప్రైవేటీకరణ పేరుతో అదానీ, అంబానీ వంటి కార్పొరేట్, విదేశీ సంస్థలకు రైల్వేలను అమ్మడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధం చేసిందని విమర్శించారు. 100 రూట్లలో 151 రైళ్లను ప్రైవేటు వారికి నడుపుకోవడానికి, 400 రైల్వే స్టేషన్లను, 360 గూడ్స్‌షెడ్స్, ప్రొడక్షన్ యూనిట్లను, వివిధ డిపార్టుమెంట్లలో విభాగాలు, రైల్వే ఆస్తులను ప్రైవేటు వారికి అప్పజెప్పబోతున్నారని అన్నారు. కీలకమైన సిగ్నలింగ్ వ్యవస్థ మెయింటెనెన్స్, రైల్వేట్రాక్ నిర్వహణ తదితర వాటి పనులను ప్రైవేటు వారికి ఇవ్వడం వల్లే జూన్ నెలలో ఒడిశాలోని బాలాసోర్, విజయనగరం జిల్లాలో కంటకాపల్లి వద్ద జరిగిన రైలు ప్రమాదాలు తార్కాణం అన్నారు. ఈ ధర్నాలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ జోన్ కార్యదర్శి జివి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా రేణిగుంట సిఆర్‌ఎస్ గేటు వద్ద 'గేట్ మీటింగ్' నిర్వహించారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ..భారతదేశంలో రైల్వేకు 250 సంవత్సరాల చరిత్ర ఉందన్నారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చడంలో, సరుకును రవాణా చేయడంలోనూ రైల్వే వ్యవస్థ కీలకమన్నారు. రైల్వేను ప్రయివేటీకరించేందుకు మోడీ ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు. రైల్వేలో 18 లక్షల మందికి పైగా పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయకుండా, మూడు లక్షల పదివేల పోస్టులను భర్తీ చేయకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. ట్రాక్ మెయింటెనెన్స్ లాంటి విభాగాల్లో పెద్దఎత్తున ప్రయివేటీకరణ జరగడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రైల్వే వ్యవస్థ ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కాంట్రాక్టు కార్మికులు, ఆఫీసర్లు ఐక్యంగా పోరాడాలని కోరారు. విద్యుత్ రంగంలోనూ పెద్దఎత్తున పోరాటాలు జరుగుతున్నాయన్నారు. ఐఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు రత్నకుమార్ సంఘీభావం ప్రకటించారు.

అనంతపురం, గుంతకల్లు, రాయదుర్గం, హిందూపురం తదితర రైల్వే స్టేషన్ల వద్ద ఆందోళనలు చేపట్టారు. అనంతపురంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు హాజరై మాట్లాడారు. అంబానీ, ఆదానీలకు రైల్వేలను ధారాదత్తం చేసేలా రైల్వేలను ప్రధాని నరేంద్ర మోడీ ప్రయివేటీకరిస్తున్నారని చెప్పారు. తక్షణం ఈ చర్యలను ఉపసంహరించుకోవాలని, లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఒంగోలు రైల్వేస్టేషన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు ఎం. అయ్యప్పరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను, రైల్వే, ఎల్‌ఐసి, విమానయాన వంటి సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం దారాదత్తం చేస్తుందని విమర్శించారు. రవాణా సౌకర్యానికి కీలకమైన రైల్వేను ప్రయివేటీకరణ చేయడం వల్ల సామాన్యులు ప్రయాణాలకు దూరమవుతారన్నారు. రైల్వే ప్రయివేటీకరణ ఆపాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

విజయనగరం, బొబ్బిలి, విశాఖ, అనకాపల్లి, అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు, పీలేరు, కర్నూలు, నంద్యాలలోని రైల్వే స్టేషన్ల వద్ద ధర్నాలు నిర్వహించారు. రైల్వేను ప్రభుత్వ రంగంలోనే ఉంచాలని నినాదాలు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం, ఆకివీడు, ఉండి, తాడేపల్లిగూడెం, తణుకు, నరసాపురం తదితర రైల్వే స్టేషన్ల వద్ద ఆందోళనలు నిర్వహించారు. అనంతరం స్టేషన్ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

కరువు ప్రాంత రైతులను ఆదుకుంటాం

- వ్యవసాయశాఖ మంత్రి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు ఆందోళన చెందొద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా వుంటుందని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ఆయన వ్యవసాయ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు, కరువును నివారించేందుకు చర్యలు చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఏడు జిల్లాల్లోని 103 కరువు మండలాల్లో పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తామన్నారు. కరువు మండలాలుగా ప్రకటించని మండలాల్లోనూ నష్టానికి ఇన్‌పుట్ సబ్సిడీ అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అన్ని విధాలుగా అండగా వుంటారన్నారు. గతంలో ఇన్‌పుట్ సబ్సిడీ 25 శాతం వుంటే, ఇప్పుడు 40 శాతానికి పెంచారని అన్నారు. ఖరీఫ్ పంటలకు జరిగిన నష్టంపై త్వరలో కేంద్రానికి నివేదిస్తామని తెలిపారు. కరువు మండలాల్లో ఉపాధి హామీ పనులను 100 నుంచి 150 రోజులకు పెంచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. పంటలను నష్టపోయిన రైతుల జాబితాలను ఈ నెల 29న గ్రామ సచివాలయాల్లో వుంచుతామని తెలిపారు. డిసెంబరు ఒకటి నాటికి తుది జాబితా సిద్ధమవుతుందన్నారు. నోటిఫైడ్ పంటలు పండే ప్రతి సెంటు భూమికీ ఇన్సూరెన్సు సౌకర్యాన్ని కల్పించామన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనతోపాటు రాష్ట్ర ప్రభుత్వ వాటాతో కలిసి బీమా సౌకర్యాన్ని రైతులకు కల్పిస్తున్నామన్నారు. రైతులు చెల్లించాల్సిన ప్రీమియం సొమ్మునూ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తున్నట్లు చెప్పారు. రబీకి ప్రత్యామ్నాయ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రబీలో ఎక్కువగా స్వల్ప కాలంలో చేతికొచ్చే పంటల సాగుకు ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ఇ-క్రాప్ అప్లికేషన్‌కు స్కాచ్ అవార్డు రావడం అభినందనీయమైన అంశమని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ కమిషనరు హరికిరణ్, ఉద్యానవనశాఖ కమిషనరు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కు అందిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు, తదితరులు

దగ్ధమైన బోట్లకు పరిహారం

- రూ.7.11 కోట్లు పంపిణీ
- మంత్రి సీదిరి అప్పలరాజు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (విశాఖ)

విశాఖపట్టణం ఫిషింగ్ హార్బర్‌లో ఈ నెల 19న జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో నష్టపోయిన కుటుంబాలకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో రూ.7,11,76,000 పరిహార చెక్కులను రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు గురువారం పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందుతుందన్నారు. మరమ్మతుల కోసం ప్రతి ఒక్కరికీ 80 శాతం సాయం అందించారు. బోటు రకాన్ని బట్టి రూ.16 లక్షల నుంచి రూ.24 లక్షల పరిహారమిచ్చారు. బోట్లలో పనిచేసే సుమారు 400 మందికి రూ.10 వేల చొప్పున అందించామని చెప్పారు. ఏ ఒక్కరికీ కూడా ఇబ్బంది లేకుండా సాయం అందించాలని ముఖ్యమంత్రి సూచించారని గుర్తు చేశారు. హార్బర్ నవీకరణ నిమిత్తం రూ.150 కోట్లు కేటాయించామని, బోట్లు కొనుగోలుకు రుణ సదుపాయం కల్పించామని వివరించారు. బయోడిగ్రేడబుల్ బోట్లకు కూడా భవిష్యత్తులో రాయితీ ఇస్తామని ప్రకటించారు. భవిష్యత్తులో ఎవరైనా మెకనైజ్డ్ బోట్లు కొనుగోలు చేసుకున్నట్లయితే 75 శాతం రాయితీతో అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. 30 బోట్లు పూర్తిగా, 19 బోట్లు పాక్షికంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, తితిదే మాజీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ, విశాఖ ఎంపి ఎంవీవీ సత్యనారాయణ, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తిప్పల నాగిరెడ్డి, జాయింట్ కలెక్టర్ కెఎస్.విశ్వనాథన్, మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ విజయ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

వరికెపుడిసెల లిఫ్ట్‌పై కృష్ణా బోర్డుకు తెలంగాణ ఫిర్యాదు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఎపి ప్రభుత్వం ఇటీవల శంకుస్థాపన చేసిన వరికెపుడిసెల ఎత్తిపోతల పథకంపై తెలంగాణ సాగునీటిశాఖ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఈ నెల 21న లేఖ రాసింది. అభ్యంతరాలను కూలంకషంగా లేఖలో వివరించింది. నిబంధనలకు విరుద్ధంగా ఎపి సర్కారు ఈ ప్రాజెక్టును చేపట్టిందన్నారు. రెండు భాగాలుగా ప్రాజెక్టును నిర్మించేందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ నెల 15న శంకుస్థాపన చేశారని గుర్తు చేసింది. దాదాపు రూ. 4100 కోట్లతో వరికెపుడిసెల లిఫ్ట్‌ను నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారని తెలంగాణ సాగునీటి శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ సి మురళీధర్ తెలిపారు. 1.57 టిఎంసిలతో సాగునీటి, తాగునీటి అవసరాలను నెరవేర్చుకునేందుకు ఈప్రాజెక్టును చేపట్టినట్టు చెప్పారు. పునర్విభజన చట్టంలోని 11వ షెడ్యూల్‌ను ఉల్లంఘించారని చెప్పారు. ఈ తరహా ప్రాజెక్టును చేపట్టాలంటే ముందుగా అపెక్స్ కౌన్సిల్ అనుమతి అవసరమని అభిప్రాయపడ్డారు. సిడబ్ల్యుసి, కెఆర్‌ఎంబి అనుమతులు సైతం లేవన్నారు. కేంద్ర జలశక్తి శాఖ ఈ విషయమై దృష్టిపెట్టి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వెంటనే ప్రస్తుతం జరుగుతున్న ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం జరిగితే సహించబోమని హెచ్చరించారు.

బిజెపిని చిత్తుగా ఓడించాలి

ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖ)

విభజన హామీ అమలు చేయకుండా, ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసగిస్తోన్న బిజెపిని, ఆ పార్టీతో జట్టు కట్టి పోటీ చేసే పార్టీలను తక్కుగా ఓడించాలని ప్రత్యేకహోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ కోరారు. విశాఖ డాబాగార్డెన్స్‌లోని విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ.. విభజన తర్వాత రాష్ట్ర భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగు జాతికి అన్యాయం చేసిన బిజెపిని తెలంగాణలో ప్రజలు తిరస్కరిస్తున్నారని, అక్కడ ఆ పార్టీ చిత్తుగా ఓడిపోతుందని జోస్యం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పట్ల బిజెపి ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకతతో ఉందన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తోన్న బిజెపితో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు జతకట్టడం సరికాదన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా 25 పార్లమెంట్ స్థానాల్లో గెలిపిస్తే కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా మెడలు వంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకొస్తానని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీలు, విశాఖ రైల్వే జోన్, పోలవరం ప్రాజెక్టు సకాలంలో పూర్తి చేయడానికి నిధులు సాధించడంలో జగన్‌మోహన్‌రెడ్డి విఫలమయ్యారన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న చలసాని శ్రీనివాస్

రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే పార్టీలను రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను స్టేటజిక్ సేల్ పేరుతో అమ్మాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిఎం క్షేత్రపాల్, టిడిపి నాయకులు ఆడారి కిషోర్ కుమార్, ప్రత్యేక హోదా సాధన సమితి ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ అప్పలనాయుడు పాల్గొన్నారు.

త్వరలో కొత్త బీమా ప్లాన్లు

- రెండంకెల వృద్ధి లక్ష్యం
- ఎల్‌ఐసి ఛైర్మన్ సిద్ధార్థ

న్యూఢిల్లీ : దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసి) వచ్చే కొన్ని నెలల్లో 3 లేదా 4 కొత్త బీమా ప్లాన్లను ఆవిష్కరించనున్నట్లు ప్రకటించింది. దీంతో నూతన ప్రీమియం వ్యాపారంలో రెండంకెల వృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. "మేము రెండంకెల వద్ధిని అంచనా వేస్తున్నాము. వ్యక్తిగత రిటైల్ వ్యాపారంలో ఇటీవలి పరిస్థితులు పురోగమిస్తున్నందున నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించబోతున్నాము. మా నిబద్ధతను మరింత బలోపేతం చేయడానికి, మేము కొన్ని కొత్త ఆకర్షణీయమైన ఉత్పత్తులను ప్రారంభించబోతున్నాము." అని ఎల్‌ఐసి ఛైర్మన్ సిద్ధార్థ మొహంతి ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.

"డిసెంబర్ మొదటి వారంలో ఎల్‌ఐసి ఒక నూతన ప్లాన్‌ను ఆవిష్కరించనుంది. ఇది మార్కెట్లో పాలసీదారులను చాలా ఆకర్షించనుంది. ఇది హామీ ఇవ్వబడిన రాబడిని అందజేస్తుంది. మెచ్యూరిటీ తర్వాత పాలసీదారు జీవితకాల బీమా మొత్తంలో 10 శాతం పొందుతారు. ప్రతి ఒక్కరూ ఎంత చెల్లిస్తున్నారో..?, 20-25 సంవత్సరాల తర్వాత పొందే రాబడిని తెలుసుకోవాలని భావిస్తున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందిస్తున్న కొత్త ప్లాన్ మార్కెట్‌లో ఆదరణను పొందనుంది. దీనిపై అదనంగా రుణ సదుపాయం, ముందస్తు ఉపసంహరణ కూడా కొత్త ఉత్పత్తిలో ఫీచర్‌గా ఉండనుంది." అని సిద్ధార్థ తెలిపారు. పాలసీదారులు, వాటాదారుల ఆసక్తి మేరకు నూతన పాలసీలో గ్యారంటీ రిటర్న్స్ ఉండటంతో పాలసీదారులకు లబ్ధి చేకూరనుందన్నారు. తమ సంస్థలో పాలసీదారులే అధికంగా వాటాదారులుగా ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కొత్త బిజినెస్ ప్రీమియంలో రెండంకెల వృద్ధిని సాధించేందుకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే మరో 2-3 పాలసీలను ప్రారంభించనున్నట్లు మహంతి తెలిపారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2023-24) ప్రథమార్థంలో ఎల్‌ఐసి కొత్త వ్యాపార ప్రీమియం ఆదాయం (వ్యక్తిగత) విభాగం 2.65 శాతం వృద్ధితో రూ. 25,184 కోట్లకు చేరింది. గతేడాది ఇదే సమయంలో రూ.24,535 కోట్ల వ్యాపారం నమోదయ్యింది. నూతన వ్యాపార ప్రీమియం అనేది మొదటి పాలసీ సంవత్సరంలో చెల్లించాల్సిన బీమా ప్రీమియం లేదా పాలసీదారు నుండి ఒకే మొత్తం చెల్లింపు. 2023 సెప్టెంబర్ ముగింపు నాటికి ఎల్‌ఐసి అసెట్ అండర్ మేనేజ్‌మెంట్

(ఎయుఎం) రూ.47,43,389 కోట్లకు చేరింది. ఏడాది క్రితం ఇది రూ.42,93,778 కోట్లుగా ఉంది. బీమా రంగంలో 70.26 మార్కెట్ వాటాను కలిగి ఉంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థంలో ఎల్‌ఐసి రికార్డ్ స్థాయిలో రూ.17,469కోట్ల లాభాలు ఆర్జించింది. గతేడాది ఇదే కాలంలో రూ.16,635 కోట్ల లాభాలు నమోదు చేసింది. 2023 సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో పెట్టుబడులపై నికర ఆదాయం రూ.93,942 కోట్లకు పెరిగింది. ఇది 2022-23లో రూ.84,104 కోట్లుగా నమోదయ్యింది. ఇదే సమయంలో స్థూల నిరర్థక ఆస్తులు 5.60 శాతంగా ఉండగా.. 2023 సెప్టెంబర్ ముగింపు నాటికి 2.43 శాతానికి తగ్గాయి.

రెడ్ సిగ్నలేనా!

- కాకినాడ రైల్వే లైన్‌ను మెయిన్ మార్గంలో కలిపేదెన్నడు?
- 24 ఏళ్ల క్రితం ప్రాజెక్టు మంజూరు
- నేటికీ నిధులు విడుదల చేయని కేంద్రం

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

కాకినాడ-పిఠాపురం రైల్వే లైన్ 1999లో మంజూరైంది. రూ.240 కోట్ల అంచనా వ్యయంతో మొదలై ప్రస్తుతం రూ.500 కోట్లు దాటినా కేంద్రం నేటికీ ఒక్క రూపాయి కూడా విదల్చక పోవడంతో ప్రాజెక్టు ముందుకు కదలడం లేదు. దశాబ్దాలుగా కాకినాడ జిల్లా వాసులు ఎదురు చూస్తున్నా, జిల్లా ఎంపిలు పలుమార్లు దీనిపై కేంద్రాన్ని అడుగుతున్నా ప్రయోజనం లేకుండా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాకినాడ నగర పరిసర ప్రాంతాలు పారిశ్రామికంగా అభివృద్ధి సాధించాయి.

నగరం అభివృద్ధి చెందినా రైల్వే మెయిన్ లైన్‌కు నోచుకోలేదు. ఫలితంగా జిల్లా కేంద్రం సహా పరిసర ప్రాంతాల వారికి దేశ వ్యాప్తంగా రాకపోకలు సాగించే రైళ్లు అందుబాటులో లేకుండా పోయాయి. ఇక్కడి నుంచి దేశంలో ఎక్కడికి వెళ్లాలన్నా సామర్లకోట రైల్వేస్టేషన్‌కు వచ్చి వెళ్లాలి. కాకినాడ సిటీ, పోర్టు స్టేషన్ల నుంచి కొన్ని రైళ్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. దీంతో, కాకినాడ రైల్వే లైనును పిఠాపురం వద్ద ప్రధాన మార్గంతో అనుసంధానం చేస్తే అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. కాకినాడ రైల్వేస్టేషన్‌ను మెయిన్ లైన్‌లో విలీనం చేస్తే సికింద్రాబాద్, విజయవాడ, వాల్తేర్ (విశాఖపట్నం) రైల్వేస్టేషన్ల మాదిరిగా కాకినాడ సైతం రైల్వేపరంగా అభివృద్ధి సాధించే అవకాశం ఉంటుంది.

స్పందించని కేంద్ర ప్రభుత్వం

కాకినాడ-పిఠాపురం మధ్య రైల్వే లైన్‌ను 21.5 కిలోమీటర్ల పొడవున 1999లో మంజూరు చేశారు. ఈ పనులను త్వరితగతిన ప్రారంభించాలని జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు అనేకసార్లు కేంద్రాన్ని విన్నవించినా ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. రైల్వే ప్రయాణికులు, ప్రజా సంఘాల ప్రతినిధులు అనేకసార్లు వినతిపత్రాలు ఇచ్చినా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చలనం లేకుండా ఉంది. ప్రయాణికుల అవస్థలను పట్టించుకోవడం లేదు. దక్షిణ మధ్య రైల్వేకు కాకినాడ పోర్టు వల్ల అధిక ఆదాయం వస్తున్నప్పటికీ ఈ ప్రాంత ప్రయాణికులకు రైల్వే శాఖ సౌకర్యాలు పెంచడం లేదు. ఆర్థికంగా ప్రయోజనం ఉండబోదనే కారణంతో ఈ రైల్వే లైన్ నిర్మాణానికి రైల్వే శాఖాధికార్లు అంతగా ఆసక్తి చూపట్లేదనే విమర్శలు ఉన్నాయి. 2013లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ఎంఎం పళ్లంరాజు... అప్పటి ముఖ్యమంత్రి ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డితో సంప్రదింపులు జరిపి రైల్వే లైన్ నిర్మాణానికి మార్గం సుగమం చేశారు. నిర్మాణానికి అయ్యే వ్యయంలో సగ భాగాన్ని భరించేందుకు, అవసరమైన భూమిని రైల్వేకు ఉచితంగా ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిఒ విడుదల చేసింది.

కానరాని కదలిక

ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకొచ్చాక కాకినాడ-పిఠాపురం రైల్వే లైన్‌లో కదలిక లేదు. 2015-16, 2016-17 బడ్జెట్లలో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించినా పనులు ప్రారంభం కాలేదు. 2012లో దక్షిణ మధ్య రైల్వే జిఎం ఇచ్చిన నివేదికను పరిగణలోకి తీసుకున్న రైల్వే శాఖ 2017లో పనులను నిలిపివేసింది. కాకినాడ-పిఠాపురం రైల్వే లైన్ సాధ్యం కాదని ఆ నివేదిక తెలిపింది.

దీని ఏర్పాటు తర్వాత ఆర్థిక ప్రగతి కూడా ఉండదని, సరుకు రవాణాతో ఆదాయం పెరిగే అవకాశం లేదని స్పష్టం చేసింది. అప్పటి నుంచి రైల్వే లైన్ అంశంపై కదలిక లేకుండా పోయింది. ఈ రైల్వే లైను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నివాసాల కొనుగోలుకు మంచి సమయం

- డిసెంబర్‌లో ఎస్‌బిఐ మెగా ప్రాపర్టీ షో
- సిజిఎం రాజేష్ కుమార్

హైదరాబాద్ : నివాసాల కొనుగోళ్లకు ఇది సరైన సమయమని ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ అన్నారు. ఇందుకోసం వచ్చే డిసెంబర్ 1-3 తేదిల్లో నగరంలోని హైటెక్స్‌లో ఎస్‌బిఐ మెగా ప్రాపర్టీ షోను నిర్వహిస్తున్నామన్నారు. గురువారం ఎస్‌బిఐ స్థానిక ప్రధాన కార్యాలయంలో ఆయన ప్రాపర్టీ షోకు సంబంధించిన ప్రచార రథాన్ని ఆయన, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రాపర్టీ షోలో 70 మంది పెద్ద బిల్డర్లు తమ 600 మేర ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారన్నారు. ఒకే వేదిక వద్ద అన్ని పరిష్కారాలు అందించే యోచనతో దీన్ని ఏర్పాటు చేశామన్నారు. సిబిల్ స్కోర్ ఆధారంగా కనీసం 8.25 శాతం వడ్డీ రేటుతో రుణాలను జారీ చేయనున్నామన్నారు. గృహ రుణాల జారీలో తమ బ్యాంక్ మార్కెట్ లీడర్‌గా ఉందన్నారు. దేశంలోని 23వేల శాఖలు దాదాపు రూ.6.80 లక్షల కోట్ల గృహ రుణాలను జారీ చేశాయన్నారు. ప్రస్తుత ఏడాదిలో రూ.1 లక్ష కోట్ల రుణాల జారీ చేయడం సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్ సర్కిల్ రూ.57వేల కోట్ల గృహ రుణాల పోర్టు పోలియోను కలిగి ఉందన్నారు. దేశ వ్యాప్తంగా గృహ రుణాల మార్కెట్‌లో తమకు 25 శాతం మార్కెట్ వాటా ఉందన్నారు.

ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 క్రింద అమ్మకం
ఇ-వేలం అమ్మకపు ప్రకటన

న్యూక్లియస్ సాటిలైట్ కమ్యూనికేషన్స్ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్ (ఇన్ లిక్విడేషన్)

(CIN:U74999TN1997PTC038400)
(లిక్విడేషన్ క్రింద 12.09.2023 నుండి వర్తించుతూ)

లిక్విడేటర్- రామకృష్ణనన్ సదాశివన్
IP Reg No.- IBBI/IPA-001/IP-P00108/2017-18/10215
Email ID- nucleussatellitecomm@gmail .com (or)sadasivanr@gmail.com

వేలం తేది& సమయం: శుక్రవారం, 22 డిసెంబర్, 2023న ఉ॥11గం.ల నుండి మ॥1గం.ల వరకు.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, చెన్నై బెంచ్ వారు, ఇన్‌సాల్వెన్సీ & బ్యాంక్రప్టసీ కోడ్, 2016 యొక్క సెక్షన్ 33 క్రింద తేది 12 సెప్టెంబర్, 2023 నాటి ఆదేశం ఆధారంగా **మెసర్స్ న్యూక్లియస్ సాటిలైట్ కమ్యూనికేషన్స్ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్** యొక్క లిక్విడేషన్ సమాచారం ఆదేశిస్తూ మరియు కార్పొరేట్ డెటర్ యొక్క లిక్విడేటర్ గా శ్రీ రామకృష్ణన్ సదాశివన్ ను నియమించారు. లిక్విడేటర్ ద్వారా సంబంధించి కార్పొరేట్ డెటర్ అమ్మకంకు సంబంధించినది ఈ ప్రకటన.

దయచేసి గమనించండి: ఆస్తుల అమ్మకం అనునది ఖచ్చితంగా **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలాగే ఉంటుంది, ప్రాతిపదికన"** ఇ-వేలం ద్వారా నిర్వహించబడుతుంది.

తదుపరి, అర్హత నియమావళి మరియు ఇ-వేలం యొక్క వివరణాత్మక నియమాలు & నిబంధనలు & ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క ఇతర వివరాలు కలిగియున్న వేలం ప్రక్రియ మెమోరండం, వెబ్‌సైట్ https://nbid.nesl.co.in/app/login **పై అందుబాటులో ఉంటాయి లేదా దిగువ పేర్కొన్న ఇ-మెయిల్ అడ్రస్ వద్ద లిక్విడేటర్‌కు చేరవేయవలెను.**

తదుపరి సందేహాల కొరకు, సంబంధిత పార్టీలు ఇ-మెయిల్ ఐడి nucleussatellitecomm@gmail.com లేదా sadasivanr@gmail.com వద్ద లిక్విడేటర్‌ను సంప్రదించవచ్చును.

వేలం వేయు ఆస్తి యొక్క షెడ్యూలు:

లాట్ నం.	అసెట్	రిజర్వు ధర (రూ)	ధరావత్తు (రూ)	బిడ్ పెంపుదల (రూ)
1	మెసర్స్ న్యూక్లియస్ సాటిలైట్ కమ్యూనికేషన్స్ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్ ముందు పోతున్న సంబంధిత కార్పొరేట్ డెటర్ అమ్మకం **గమనిక:** ప్రభుత్వ అనుబంధం సంస్థలు మరియు/లేదా ఇతర చట్టబద్ధ అధికారులు నుండి స్వీకరించిన మరియు విక్రయించబడుచున్న ఆస్తుల నుండి తీసివేస్తున్న ఏదేని అన్ని/ఏదేని లిటిగేషన్స్ నుండి ఏవేని ముందుకుసాగుతున్న ఏవేని రిఫండ్స్/ ఇన్సెంటివ్స్.	29,62,00,000	2,96,20,000	5,00,000

వేలం సమయపాలనలు:

క్ర.సం.	సందర్భం వివరణ	తేది
1	వేలం ప్రకటన జారీ	24 నవంబర్, 2023
2	ఆసక్తిగల బిడ్డరుచేత అర్హతగల పత్రాలు దాఖలు	24 నవంబర్, 2023 నుండి 8 డిసెంబర్, 2023 వరకు
3	అర్హతగల బిడ్డరుదారు ప్రకటన (దాఖలుచేసిన అర్హత పత్రాలు ప్రాతిపదికన)	11 డిసెంబర్, 2023న లేదా ముందు
4	వేలం క్రింది ఆస్తులను పరిశీలించుటకు అర్హతగల బిడ్డరుదారుకు సమయం.	12 డిసెంబర్, 2023 నుండి 18 డిసెంబర్, 2023 వరకు (ఉ॥ 10గం.ల నుండి సా॥ 5గం.ల వరకు లిక్విడేటర్ ముందస్తు అనుమతితో)
5	అర్హతగల బిడ్డరుదారులుచే ధరావత్తు దాఖలుచేయుట కొరకు చివరి తేది	19 డిసెంబర్, 2023
6	ఇ-వేలం తేది	22 డిసెంబర్, 2023

సం/- రామకృష్ణనన్ సదాశివన్
IBBI/IPA-001/IP-P00108/2017-18/10215
లిక్విడేటర్ న్యూక్లియస్ సాటిలైట్ కమ్యూనికేషన్స్ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డు మెయిల్: sadasivanr@gmail.com
సంప్రదించాల్సిన మెయిల్: nucleussatellietcomm@gmail.com
చిరునామా: పాత నం.22, కొత్త నం.28, మెనోడ్ వీధి, పురసవాకం, చెన్నై 600 007.
మొబైల్ నం.94444 55982.

తేది: 24 నవంబర్, 2023.
ప్రదేశం: చెన్నై.

సంపాదకీయం

కాల్పుల విరమణ!

గాజాలో అమాయక పౌరులపై యూదు దురహంకార నెతన్యాహు ప్రభుత్వం ఆరువారాలుగా సాగిస్తున్న మారణ హోమానికి స్వల్ప విరామం ప్రకటించడం ప్రపంచవ్యాపిత శాంతి ఉద్యమకారులకు లభించిన విజయమనే చెప్పాలి. కాల్పుల విరమణ' లేదా. 'మానవతా విరామం' ఏ పేరుతో పిలిచినప్పటికీ గాజా ప్రజలు నాలుగు రోజుల పాటు ఊపిరిపీల్చుకోడానికి, మరణాలు, విధ్వంసాలు నివారించేందుకు ఇదొక అవకాశం. అయితే, తాత్కాలిక కాల్పుల విరమణ శాశ్వత కాల్పుల విరమణగా మారాలి. పాలస్తీనా సమస్యకు రాజకీయ పరిష్కారం చూపేవరకు కాల్పుల విమరణ కొనసాగించేలా అంతర్జాతీయ సమాజం ఒత్తిడి పెంచాల్సిన అవసరముంది. ఖతార్ మధ్యవర్తిత్వంలో కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయిల్ ప్రభుత్వం ప్రకటించిన సమయంలోనే ఇది కాల్పుల విరమణ కాదు, మానవతా విరామం మాత్రమే, నాలుగు రోజుల తరువాత మళ్లీ యుద్ధం కొనసాగిస్తామంటూ యుద్ధోన్మాది, యూదు దురహంకార నేత నెతన్యాహు హూంకరించడంలో ఆశ్చర్యం లేదు. కాల్పుల విరమణ డిమాండ్‌ను ఇజ్రాయిల్ కానీ, దానికి వెనక నుండి డబ్బు, ఆయుధాలు అందిస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదం కానీ మొదటి నుంచి తిరస్కరిస్తూ వస్తున్నాయి. పశ్చిమాసియాలో అమెరికన్ సామ్రాజ్యవాద యుద్ధాలకు, గాజాలో ఇజ్రాయిల్ అమానుష దాడులకు వ్యతిరేకంగా, పాలస్తీనాకు సంఘీభావంగా ప్రపంచవ్యాపితంగా పెల్లుబికిన ఉద్యమాల ఒత్తిడికి బైడెన్, నెతన్యాహులు తలొగ్గక తప్పని పరిస్థితి ఏర్పడింది. నెతన్యాహు యుద్ధోన్మాదాన్ని ఇజ్రాయిలీయులంతా సమర్థించడం లేదు. నెతన్యాహు అవినీతి, అసమర్థ నిర్వాకం, అమాయక పౌరులపై సాగిస్తున్న హత్యాకాండకు వ్యతిరేకంగా చాలా మంది ఇజ్రాయిల్ పౌరులు ప్రభుత్వ నిషేధాజ్ఞలను ధిక్కరించి వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు.

పాశ్చాత్య మీడియా వీటిని బయటకు రానీయకుండా తొక్కిపట్టేస్తున్నది. ఏడాది లోపు అధ్యక్ష ఎన్నికలు జరగనున్న అమెరికాలోనూ బైడెన్ పరిస్థితి అధ్వానంగా తయారైంది. దిగజారుతున్న ఆర్థిక వ్యవస్థ, కార్మికుల నిజ వేతనాలు పడిపోవడం, నిరుద్యోగం వంటి సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యానికి తోడు గాజాలో పాలస్తీనీయులను ఊచకోత కోస్తున్న ఇజ్రాయిల్‌కు వందల కోట్ల డాలర్ల నగదు, ఆయుధాలను రహస్యంగా అందజేయడంపై అమెరికన్లలో ఆగ్రహం ఎంతగా గూడుకట్టుకుని ఉందో వాషింగ్టన్‌లోని వైట్ హౌస్ ఎదుట లక్షలాది మందితో జరిగిన పాలస్తీనా సంఘీభావ ర్యాలీయే తెలియజేస్తోంది. చికాగో, న్యూయార్క్, అట్లాంటా ఇలా అమెరికాలోని ప్రధాన నగరాలన్నీ నిరసనలతో హోరెత్తాయి. చైనా, రష్యా, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, అరబ్ దేశాలు కాల్పుల విరమణకు పిలుపునివ్వడం వీటన్నిటి ఫలితంగా ఇజ్రాయిల్, అమెరికా దిగిరాక తప్పలేదు. ఈ నాలుగు రోజుల విరామాన్ని తన సైనిక శక్తిని మరింతగా కూడదీసుకుని గాజాతో బాటు, దానిని ఆనుకుని వున్న సిరియా, లెబనాన్, ఇరాన్‌లపై దాడులకు దిగడం ద్వారా దీనిని ప్రాంతీయ యుద్ధంగా మార్చాలన్న దుష్ట తలంపు ఉన్నట్లు వస్తున్న వార్తా కథనాలను కూడా కొట్టిపారేయలేం.

కాల్పుల విరమణ ఒప్పందం సవ్యంగా సాగితే హమాస్ తన వద్ద ఉన్న 236 మంది బందీల్లో మహిళలు, పిల్లలు 50 మందిని విడుదలజేస్తుంది. దీనికి బదులుగా ఇజ్రాయిల్ జైళ్లలో మగ్గుతున్న 10 వేల మందిలో 150 మందిని 19 ఏళ్లలోపు మహిళలు, పిల్లలను విడుదలజేస్తుంది. ప్రతిరోజూ గాజాలోకి 300 సహాయక ట్రక్కులను ఇజ్రాయిల్ సైన్యం అనుమతిస్తుంది. గాజాపై ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు, అమెరికా నిఘా డ్రోన్లను పరిమితం చేస్తారు. దీనిని నెతన్యాహు ప్రభుత్వం ఏ మేరకు గౌరవిస్తుందో చూడాలి. గాజాలో ప్రజలకు ఆహారం, నీరు, ఇంధనం, మందులు వంటి అత్యవసరాలను నిలిపివేసి, వారిని అశక్తులను చేయడం, టన్నుల కొద్దీ బాంబులు కురిపించడం ద్వారా జాతి నిర్మూలన చేయడమే నెతన్యాహు లక్ష్యంగా ఉంది. గత ఆరువారాల్లో ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 14,500 మందికిపైగా బలయ్యారు. వారిలో చిన్నారులే ఆరు వేల మంది వరకూ ఉన్నారు. 6,800 మంది ఆచూకీ లేదు. ఈ మారణకాండను ఆపాలని బ్రిక్స్ కూటమిలో సహచర సభ్య దేశాలన్నీ డిమాండ్ చేసినా భారత్ మాత్రం అమెరికాతో కలసి నెతన్యాహుకే మద్దతు పలకడం సిగ్గు చేటు. ఆన్‌లైన్‌లో జరిగిన బ్రిక్స్ సదస్సుకు ఆయన ముఖం చాటేశారు. భారత విదేశాంగ విధానాన్ని మోడీ రివర్స్ చేస్తున్నారు. పాలస్తీనాకు సంఘీభావం తెలపకుండా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు ఆంక్షలు, నియంత్రణలు, నిషేధాలను విధిస్తున్నాయి. ఇజ్రాయిల్‌లో యూదు దురహంకారానికి బిజెపి, ఆరెస్సెస్ పూర్తి మద్దతునిస్తున్నాయి. విడి సావర్కర్ నుంచి నేటి దాకా వీటిది ఇదే వైఖరి. దీనికి వ్యతిరేకంగా కలకత్తాలోను, కేరళలోని కొచ్చి, ఇతర ముఖ్య పట్టణాల్లోను, వివిధ రాష్ట్రాల్లోను వామపక్ష ప్రజాతంత్ర శక్తులు ర్యాలీలు నిర్వహించడం మంచి పరిణామం.

పాలస్తీనా సమస్యకు ఒక్కటే పరిష్కారం. తూర్పు జెరూసలెం రాజధానిగా 1967 నాటికి ముందున్న సరిహద్దులతో స్వతంత్ర పాలస్తీనా ఏర్పడాలి. ఇందుకు యుద్ధం కాదు, చర్చలే ఏకైక మార్గం. అంతవరకు కాల్పులవిరమణ కొనసాగించాలి.

మహనీయుల మాట



పెట్టుబడిదారీ వ్యవస్థ మానవ హృదయం లోని అతి సున్నితమైన ఉద్వేగాలన్నిటినీ నాశనం చేస్తుంది. తన పురోగతికి అడ్డంకిగా వున్న పాత సంప్రదాయాలనూ, భావాలనూ నిర్దాక్షిణ్యంగా ఊడ్చిపారేస్తుంది. ఒకనాడు పవిత్రంగా భావించిన విషయాలన్నిటినీ అది వక్రీకరిస్తుంది. స్వలాభానికి ఉపయోగించుకుంటుంది.

- డేనియల్ డి లియోన్,
అమెరికన్ సోషలిస్టు లేబర్ పార్టీ నాయకుడు.

ముస్లింల జీవితాలను మార్చని పాలకుల విధానాలు

విశ్లేషణ

ముస్లింల జీవితాలను మార్చేందుకు తన హయాంలో రూ.23 వేల కోట్లు ఖర్చు చేశామని నవంబర్ 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ఘనంగా చెప్పుకున్నారు. ఈ నెల 23న షాదీ తోఫా ప్రకటించారు. అయితే ఆయన పాలనలో రూపొందించిన మైనారిటీ సబ్‌ప్లాన్ అమలు గురించి మాటమాత్రంగా కూడా ప్రస్తావించడంలేదు. తనకు అధికారం ఇస్తే ముస్లింలకు అనేక కానుకలు ఇస్తానని ప్రధాన ప్రతిపక్ష నేత మరోసారి చెబుతున్నారు. సంక్షేమ పథకాలు మాత్రమే ముస్లింల జీవితాలను మార్చలేవని అనుభవం నేర్పుతున్నది. అయినా ఈ పార్టీలు మరలా అలాంటి హామీలే ఇస్తున్నాయి.

వి. రాంభూపాల్

ఆంధ్ర రాష్ట్రంలో 11.5 శాతం మంది మైనారిటీలు ఉన్నారు. అందులో 10 శాతం మంది ముస్లిం మైనారిటీలు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణన పూర్తయితే ఈ సంఖ్య మరింత స్పష్టంగా తెలిసే అవకాశం ఉంది. విద్య, ఉపాధి, సామాజిక సంక్షేమం, వైద్యం తదితర రంగాలన్నిటిలో ముస్లింలు వెనుకబడి ఉన్నారు. దేశంలో 30 కోట్ల మంది ఉన్న ముస్లింలలో ఇప్పటికీ 43 శాతం మంది నిరక్షరాస్యులు, డిగ్రీ ఆపైన చదువుకున్న వారు కేవలం 6.96 శాతం. ఐఎఎస్ లలో 3, ఐఎఫ్ఎస్ లలో 1.8, ఐపిఎస్ లలో 4, రైల్వే ఉద్యోగాల్లో 4.5, పోలీసు శాఖలో 6 శాతం మంది మాత్రమే ముస్లింలు ఉన్నారు. ఈ నాటికీ బాలకార్మికుల్లో 40 శాతం మంది ముస్లిం పిల్లలు ఉన్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థమవుతుంది. ఎన్నికల సందర్భంగా ముస్లింల ఓట్లను గంపగుత్తుగా కొల్లగొట్టేందుకు పాలక పార్టీల నాయకులు మసీదులకు వెళ్లడం, టోపీలు ధరించడం లాంటి విన్యాసాలు చేసేందుకు పోటీలు పడతారు. అనేక హామీలు ఇవ్వడం ఆ తరువాత వాటిని అమలు చేయకపోవడం పాలక పార్టీలకు అలవాటుగా మారింది. కేంద్రంలోని బిజెపి మతం ఆధారంగా ముస్లింలను వేరు చేసి, ప్రజల మధ్య శతృత్వాన్ని నూరిపోసి రాజకీయ లబ్ధి పొందేందుకు నిత్యం ప్రయత్నిస్తూనే ఉంది. ఒకవైపు అమలుకాని హామీలు, మరోవైపు విద్వేష ఘర్షణలు ముస్లింల జీవితాలను మరింతగా దిగజారుస్తున్నాయి.

ముస్లింల జీవితాలను మార్చేందుకు తన హయాంలో రూ.23 వేల కోట్లు ఖర్చు చేశామని నవంబర్ 11న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఘనంగా చెప్పుకున్నారు. ఈ నెల 23న షాదీ తోఫా ప్రకటించారు. అయితే ఆయన పాలనలో రూపొందించిన మైనారిటీ సబ్‌ప్లాన్ అమలు గురించి మాటమాత్రంగా కూడా ప్రస్తావించడంలేదు. తనకు అధికారం ఇస్తే ముస్లింలకు అనేక కానుకలు ఇస్తానని ప్రధాన ప్రతిపక్ష నేత మరోసారి చెబుతున్నారు. సంక్షేమ పథకాలు మాత్రమే ముస్లింల జీవితాలను మార్చలేవని అనుభవం నేర్పుతున్నది. అయినా ఈ పార్టీలు మరలా అలాంటి హామీలే ఇస్తున్నాయి.

అమలుకు నోచుకోని మైనారిటీ సబ్‌ప్లాన్

ఆంధ్రప్రదేశ్ మైనారిటీస్ కాంపొనెంట్ యాక్ట్-2022ను ప్రభుత్వం 2022 ఏప్రిల్ 20న ప్రకటించింది. రానున్న పది సంవత్సరాల్లో మైనారిటీల అభివృద్ధి, సామాజిక గౌరవం కోసం వారి జనాభా ఆధారంగా నిధులు కేటాయిస్తామని ఇందులో చెప్పారు. ఈ చట్టం ప్రకారం రాష్ట్ర బడ్జెట్‌లో మైనారిటీల కోసం పది శాతం నిధులు కేటాయించాలి. ఈ సంవత్సరం మన రాష్ట్ర బడ్జెట్ రూ.2,79,279.27 కోట్లు. ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి మరియు మైనారిటీల సంక్షేమానికిగాను మొత్తానికి కలిపి కేటాయించినది రూ. 51,292 కోట్లు. మైనారిటీల సంక్షేమానికి 2020-23 బడ్జెట్‌లో రూ. 1330 కోట్లు కేటాయించగా ఈ సంవత్సరం రూ.750 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే గతం కంటే 44 శాతం తగ్గించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 23 వేల కోట్లు మైనారిటీల కోసం ఖర్చు చేశామని చెప్పింది ప్రత్యేకంగా మైనారిటీల కోసం చేసింది కాదు. అందరికీ అమలవుతున్న నవరత్నాల్లో భాగంగా ముస్లింలకు అందుతున్న సంక్షేమ పథకాల లెక్కలు వేరు చేసి చెబుతున్నారు. ఉదా: 2022-23 సంవత్సరంలో (2022 డిసెంబర్ వరకు చేసిన ఖర్చు) జగనన్న విద్యా దీవెన పథకం కింద 66,459 మంది మైనారిటీలకు రూ.130.96 కోట్లు, జగనన్న వసతి దీవెన కింద రూ.67.79 కోట్లు, జగనన్న అమ్మఒడి కింద రూ.90.70 కోట్లు, వైఎస్సార్ వాహనమిత్ర రూ.4.92 కోట్లు, వైఎస్సార్ పెన్షన్ కింద రూ.549 కోట్లు, వైఎస్సార్ చేయూత కింద రూ.82 కోట్లు నిధులు మైనారిటీ పేదలకు ఇచ్చినట్లు చెబుతున్నారు. వాస్తవంగా ఈ నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.11 లక్షల కోట్లు. మైనారిటీలకు అమలైన అన్ని రకాల సంక్షేమ పథకాలకు కలిపి చూసినట్లయితే వారికి అందింది రూ.23 వేల కోట్లు. అంటే కేవలం 2 శాతం నిధులు మాత్రమే. జనాభా ప్రకారం పది శాతం నిధులు కేటాయించి వుంటే లక్ష పదివేల కోట్లు ఖర్చు చేయాల్సివుండేది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తొలి ఏడాది మైనారిటీ కార్పొరేషన్‌కు రూ. 84 కోట్లు కేటాయించి అమలు చేయలేదు. దుల్హన్ పథకం (పేద ముస్లింల పెళ్ళి సహాయం) 48,693 మందికి అందాల్సిన సహాయాన్ని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిలిపివేసింది. చివరకు 2022లో హైకోర్టు జోక్యం చేసుకుంటే వైఎస్సార్ షాదీ తోఫా పేరుతో 2,200 మందికి సహాయం చేశారు. ఈ నెల 23న మరోసారి ఈ తోఫా ప్రకటించారు. రంజాన్ తోఫాకు కేవలం రూ.1.6 కోట్లు అంటే సగటున రెండు వందల రూపాయలు ఇచ్చి పండుగ చేసుకోమంటున్నారు.

మైనారిటీ సబ్‌ప్లాన్ ప్రకారం పది శాతం నిధుల కేటాయించి ఖర్చు చేసి వుంటే ముస్లింల పరిస్థితి ఖచ్చితంగా మెరుగ్గా వుండేది. రాష్ట్రంలో స్వల్ప ఆదాయం వచ్చే వారిలో 62 శాతం మంది ముస్లింలే ఉన్నారు. వీరు ఎక్కువ భాగం పట్టణాల్లో, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాసం ఉంటూ మెకానిక్‌లుగా, మోటార్ కార్మికులుగా, తోపుడుబండ్ల వ్యాపారులుగా, ఇంటిపనివారుగా, దర్జీలుగా, హోటల్, బీడీ కార్మికులుగా అసంఘటితంగా జీవిస్తున్నారు. వచ్చే ఆదాయం తక్కువ కావడంతో సహజంగానే విద్య, వైద్యం కొనగలిగే శక్తి తక్కువగా ఉంటుంది. అందుకే ముస్లింలలో నిరక్షరాస్యత, దారిద్ర్యం ఎక్కువగా వుంటుంది. ఈ సమస్యలను నిర్మూలించకుండా ముస్లింల అభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? తన క్యాబినెట్‌లో రెండుసార్లు మైనారిటీ వ్యక్తికి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చానని ముఖ్యమంత్రి చెప్పుకోవడం రోగం ఒకటైతే మందు మరొకటి అన్నట్లుగా ఉంది. గతంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చి తన పాలనాకాలంలో అమలు చేయలేదు. నాడూ మంత్రి పదవులు, స్పీకర్ పోస్టుల గురించి గొప్పలు చెప్పుకున్నారు. కొందరికి వచ్చే ఈ పదవుల వల్ల ఆయా తరగతుల్లోని ప్రజలు ఎలా అభివృద్ధి అవుతారో ఏలినవారికే ఎరుక?

మైనారిటీల పరిస్థితులపై కమిషన్లు

దేశంలో మైనారిటీల పరిస్థితులపై ప్రభుత్వాలు వివిధ కమిషన్లను ఏర్పాటు చేశాయి. ఈ కమిషన్లన్నీ మైనారిటీలు అందులో ముస్లింల పరిస్థితుల గురించి ఆశ్చర్యపోయే నివేదికలు ఇచ్చాయి. ముస్లింలు విద్యా, ఉపాధి రంగాల్లో బాగా వెనుకబడ్డారని, వీరి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని 1983లో కేంద్ర ప్రభుత్వం నియమించిన గోపాల్‌సింగ్ కమిషన్ సిఫారస్సు చేసింది. వీరితో పాటు బౌద్ధుల గురించి చెప్పింది. బౌద్ధులను మాత్రం షెడ్యూలు కులాల జాబితాలో చేర్చిన కేంద్ర ప్రభుత్వం ముస్లిం ప్రజలకు 15 సూత్రాల పథకాన్ని ప్రకటించి నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసింది. 2004లో వామపక్షాల మద్దతుతో ఏర్పడిన మన్మోహన్ సింగ్ ప్రభుత్వం మైనారిటీ మతాలకు చెందిన ప్రజల స్థితిగతులపై జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ మరియు రంగనాథ్ మిశ్రా కమిటీలను నియమించింది. ఈ కమిటీలు దేశమంతటా విస్తృతంగా పర్యటించి "ముస్లింలు సగటు పౌరుల కంటే అన్ని రంగాల్లోనూ తీవ్రంగా వెనుకబడినారు. కొన్ని అంశాల్లో దళితుల కంటే ఘోరమైన పరిస్థితుల్లో ఉన్నారు. సంక్షేమ పథకాల్లో, ప్రభుత్వ పథకాల్లో ముస్లింలకు అందాల్సిన వాటా ప్రకారం వీరికి అందడంలేదు" అని స్పష్టంగా నివేదించాయి. 2007లో జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ ముస్లిం మహిళల్లో నిరక్షరాస్యులు ఎక్కువని, బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వీరిలో స్వంత వ్యవసాయ భూమి లేని వారు అత్యధికులని చెప్పింది. ఈ స్థితి నుండి వారిని అభివృద్ధి చేయడానికి ముస్లిం మైనారిటీలకు 10 శాతం ఇతర మైనారిటీలకు 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ప్రభువ్వత్వ సంక్షేమ పథకాల్లో వీరి వాటాకు తగ్గట్టుగా పొందేందుకు అవసరమైన నిధులను కేటాయించాలని సిఫారసు చేసింది. అన్ని రంగాల్లో అత్యంత వెనుకబాటుకు గురైన ముస్లింలను ప్రస్తుత కేంద్రం బిజెపి ప్రభుత్వం శత్రువులుగా ప్రచారం చేస్తూ వారిని మరింత వెనుకబాటుకు గురిచేస్తున్నది.

రాష్ట్రంలో గత తెలుగుదేశం ప్రభుత్వం ముస్లింలకు పది శాతం రిజర్వేషన్లు ఇస్తానని హామీ ఇచ్చినా అమలు చేయలేదు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల పాలన తర్వాత 2022లో మైనారిటీ సబ్‌ప్లాన్ చట్టం చేసి దాని అమలుకు అవసరమైన నిధులు కేటాయించడంలేదు. కొంతమంది ముస్లిం నాయకులకు పదవులు ఇచ్చి అత్యధికమంది ముస్లింల అభివృద్ధికి చర్యలు తీసుకోకుండా సాధికారికత సాధించేశామంటున్నారు. రాష్ట్రంలో అధ్యాపకులు లేక ఉర్దూ పాఠశాలలు మూతపడుతున్నాయి. ఉన్న కొద్దిపాటి మైనారిటీ విద్యాలయాలు తీవ్రమైన అసౌకర్యాల మధ్య మూతపడడానికి సిద్ధంగా ఉన్నాయి. యునానీ వైద్య కళాశాలలు నిధుల కొరతను ఎదుర్కొంటున్నాయి. వక్ఫ్ భూములు 65,773.63 ఎకరాలు ఉండగా అందులో 36 వేల ఎకరాలు అన్యాక్రాంతమైనట్లు వైసిపి ప్రభుత్వం ప్రకటించింది. ఈ భూములను ఆక్రమించుకున్న వారిలో అత్యధికులు రాజకీయ నాయకులు. వారి నుండి ఆ భూములను స్వాధీనం చేసుకుని పేద ముస్లింల అభివృద్ధికి ఉపయోగించవచ్చు. అలాంటి చర్యలు తీసుకోవడానికి గత, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా లేవు. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు దేశవ్యాప్తంగా ముస్లింలపై జరుగుతున్న దాడులను, పౌరసత్వ చట్టాలను, విద్వేష ప్రచారాలను వ్యతిరేకించకపోగా పార్లమెంట్‌లో ప్రత్యక్షంగా, పరోక్షంగా బలపరుస్తున్నాయి.

ముస్లింల ఉపాధిని దెబ్బ తీస్తున్న ప్రభుత్వ విధానాలు

ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలు పేదలను మరింత పేదలుగా మారుస్తున్నాయి. ఈ విధానాలు అత్యధికమంది ముస్లింలు జీవిస్తున్న అనేక స్వయం ఉపాధి వృత్తులను ధ్వంసం చేస్తున్నాయి. కుటీర పరిశ్రమలు, చిన్న పరిశ్రమలు చిన్నాభిన్నం అవుతున్నాయి. పట్టణాల్లో ముస్లింల జీవనోపాధిగా ఉన్న మెకానిక్, దర్జీ పనులు, బీడీ, ఆటో లాంటి వృత్తులు కుదించుకుపోతున్నాయి. కార్పొరేట్ మాల్స్ రావడంతో చిన్న వ్యాపారాలు, తోపుడుబండ్లపై ఆధారపడిన ముస్లిం కుటుంబాల బతుకులు దుర్భరంగా మారాయి. పట్టణ ప్రాంతాల్లో నివాస స్థలాలు లేక ముస్లింలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్య, వైద్యం, అభివృద్ధి అనేది ముస్లింల సామాజిక చైతన్య ఉద్యమాల ద్వారానే సాధ్యమవుతుంది. అందుకు సంఘటితం కావడం ఆవశ్యకం.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు/

జనవాక్యం

గొడ్డు చాకిరీ

సెంటు భూమి కూడా లేని పేదలు సైతం పశు పోషణకు ప్రాణం పెట్టారు. గిట్టుబాటు కాకపోయినా పాడి ఆహార భద్రత ఇచ్చేది. అందుకు పల్లెలు పడరాని పాట్లు పడేవి. పొద్దు పొడవక ముందే పచ్చి గడ్డి (మేత) మూటలు ఇంటికి చేరేవి. పశువుల డొక్కలు నింపాలంటే ఎండలో, వానలో, బురదలో దేశం పట్టుకు ఏళ్ల తరబడి పశువుల వెంట తిరగడం ఎలా సాధ్యమో ఈ ప్రభుత్వం ఏనాడైనా ఆలోచించిందా? రాష్ట్ర రహదారుల వెంబడి, డొంకలు, చెరువు కట్టలు, కాల్వ గట్టుల మీద గడ్డి విత్తనాలు చల్లి పచ్చి మేత పెంచాలని ప్రభుత్వం తలంచినా అమలు జరిగింది లేదు. ఉన్న ఈ కొద్దిపాటి పాడిని, పశు పోషకులను కాపాడుకోవాలని ఏమాత్రం ఆలోచన ఉన్నా ప్రధానంగా ఎస్సీల నివాస ప్రాంతాలకు సమీపంలో పశువుల బీడు ఏర్పాటు చేయాలన్న డిమాండ్ చాలా కాలంగా వినిపిస్తోంది. కనీసం 15-20 ఎకరాలు పశువుల బీడు కోసం సేకరించాలి. గ్రామీణ పేదలు పాడి వైపు ఆసక్తి కనబరుస్తున్నప్పటికీ అందుకు తగిన అవకాశాలు లేక మిన్నకుండి పోతున్నారు. పేదల ఈ నిస్సహాయ స్థితిని ఏ విధంగా సామాజిక సాధికారత అంటారో వైసిపి ప్రభుత్వం సావధానంగా ఆలోచించాలి. వైసిపి ప్రభుత్వం సైతం ఈ రోజు పాల వెల్లువ పేరుతో ప్రచారం చేసుకోవడం తప్ప పచ్చి మేత కొరతను అధిగమించడానికి చేసిందేమీ లేదు. పశువుల ప్రాణాలకు విలువ ఇస్తున్నట్లు కనిపిస్తున్నా పశు పోషకులను అన్ని ప్రభుత్వాల మాదిరి పాలు పితికే యంత్రాలుగానే భావిస్తోంది.

- ఎన్.కె. రావు,
బాపట్ల జిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి. పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

దేశవ్యాప్త మహా ధర్నాను జయప్రదం చేయండి

సందర్భం

భారతదేశ వ్యవసాయాన్ని పూర్తిగా కార్పొరేట్లకు అప్పగించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చింది. రైతాంగం దేశవ్యాప్తంగా ఐక్యంగా పోరాడి ఆ నల్ల చట్టాలను రద్దు చేయించారు. కాని మోడీ ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించలేదు. వారిపై మోపిన 45 వేల అక్రమ కేసులు నేటికీ రద్దు చేయలేదు. రైతులకు గిట్టుబాటు ధర లేదు. బడ్జెట్‌లో ఉపాధి పథకం నిధులకు 25 శాతం కోత కోసి ఆ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తున్నది. వ్యవసాయ కూలీల పని రోజులు పడిపోయాయి. ఆదాయం తగ్గిపోయింది. కౌలుదారులకు కనీస రుణాల చెల్లింపు అవకాశం లేదు. గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదు. బిజెపి నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలకుపైగా కార్మిక, కర్షక వ్యతిరేక...కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తున్నది. స్వాతంత్ర్యం అనంతరం ఎన్నడూ లేనటువంటి ముప్పేట దాడిని కార్మిక, కర్షక వర్గాలు ఎదుర్కొంటున్నాయి. ఈ విధానాలను ఓడించాలని, మోడీని అధికారం నుంచి దించాలనే నినాదంతో మహా ధర్నా జరగబోతున్నది.

సిహెచ్. నరసింగరావు

కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా అన్ని రాష్ట్ర రాజధానుల్లో మహా ధర్నా నిర్వహించాలని 500 రైతు సంఘాలకు నాయకత్వం ఇస్తున్న 'కిసాన్ సంయుక్త మోర్చా' మరియు అఖిలపక్ష కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. ఈ పిలుపులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో నవంబర్ 27 ఉదయం 10 గంటల నుంచి 28 సాయంత్రం 6 గంటల వరకు నిరవధిక నిరసన ధర్నా జరుగుతుంది.

భారతదేశం వ్యవసాయ దేశం. 65 శాతం జనాభా ఉపాధి వ్యవసాయంపైనే ఆధారపడి వుంది. ఇదే అమెరికాలో కేవలం 2 శాతం మాత్రమే. భారతదేశ వ్యవసాయాన్ని పూర్తిగా కార్పొరేట్లకు అప్పగించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం 3 రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చింది. రైతాంగం దేశవ్యాప్తంగా ఐక్యంగా పోరాడి ఆ నల్ల చట్టాలను రద్దు చేయించారు. కాని మోడీ ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించలేదు. వారిపై మోపిన 45 వేల అక్రమ కేసులు నేటికీ రద్దు చేయలేదు. రైతులకు గిట్టుబాటు ధర లేదు. బడ్జెట్‌లో ఉపాధి పథకం నిధులకు 25 శాతం కోత కోసి ఆ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తున్నది. వ్యవసాయ కూలీల పని రోజులు పడిపోయాయి, ఆదాయం తగ్గిపోయింది. కౌలుదారులకు కనీస రుణాల చెల్లింపు అవకాశం లేదు. గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదు. బిజెపి నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలకుపైగా కార్మిక, కర్షక వ్యతిరేక...కార్పొరేట్ అనుకూల విధానాలను అమలు చేస్తున్నది. స్వాతంత్ర్యం అనంతరం ఎన్నడూ లేనటువంటి ముప్పేట దాడిని కార్మిక, కర్షక వర్గాలు ఎదుర్కొంటున్నాయి. ఈ విధానాలను ఓడించాలని, మోడీని అధికారం నుంచి దించాలనే నినాదంతో మహా ధర్నా జరగబోతున్నది. గత రెండు నెలల నుంచి దేశవ్యాప్తంగా ఈ విధానాలపై ఉమ్మడి ప్రచారం సాగుతున్నది. గత ఏప్రిల్ 5వ తేదీన 'చలో ఢిల్లీ' సందర్భంగా కార్మిక కర్షక సంఘాలు ఐక్యతను ప్రదర్శించాయి.

భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు, సామాజిక అభివృద్ధికి రిజర్వేషన్లు కల్పించడం, అన్ని రంగాల్లో స్వయం సమృద్ధిని సాధించడానికి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు పట్టుగొమ్మలుగా తోడ్పడ్డాయి. చంద్రయాన్-2 విజయంలో భారతదేశ పారిశ్రామిక స్వయం సమృద్ధి స్పష్టంగా తెలుస్తుంది. కానీ విశాఖ స్టీల్‌ప్లాంట్‌తో సహా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని అమ్మేస్తాం లేదా మూసేస్తాం అనే తప్పుడు విధానాన్ని కేంద్ర బిజెపి చేపట్టింది. ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక కర్షక ఐక్యతతో జరిగే పోరాటమే నేటి మహా ధర్నా. కేంద్ర ప్రభుత్వం 2023లో తీసుకున్న కొన్ని ముఖ్య నిర్ణయాలను పరిశీలిద్దాం. ఒక్క 2023 సంవత్సరంలోనే కార్పొరేట్ కంపెనీలు ఇంతవరకు ప్రభుత్వ బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు రూ.2.14 లక్షల కోట్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. దీనితో కేంద్రం ఇప్పటి వరకు మొత్తం రూ.15.32 లక్షల కోట్ల కార్పొరేట్ల రుణాలను రద్దు చేసింది. ఇదే కాలంలో సాంసంగ్, విస్ట్రాన్ మరియు అనేక ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్ విదేశీ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహకాల పేరుతో రూ.1.97 లక్షల కోట్లను నేరుగా చెల్లించింది. ఈ డబ్బంతా సాధారణ ప్రజలు బ్యాంకుల్లో దాచుకున్నవే. అదానీ, అంబానీలతో సహా ఈ రుణ మాఫీలో భాగస్వాములే. పేద ప్రజల పొట్టలు కొట్టి కార్పొరేట్లను మేపే విధానాన్ని మోడీ అనుసరిస్తున్నారు. కాకులను కొట్టి గద్దలకు వేయడమంటే ఇదే. భారతదేశ సముద్ర భాగంలో 2.23 లక్షల కిలోమీటర్ల పరిధిలో చమురు, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీయడానికిగాను 26 బ్లాకులను ఈ నవంబర్‌లో ప్రైవేటీకరించనుంది. గనుల చట్టాన్ని సవరించి గనులలోని ఖనిజాలను వెలికి తీయడానికి ప్రైవేటు వారికి కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి అనుమతులు ఇచ్చింది. గనులు తవ్వి ఖనిజాలు తీయడానికి ప్రైవేటు కంపెనీలు ముందుకు రాలేదు. అందువల్ల ప్రభుత్వం ఇప్పటికే తవ్విన గనుల నుంచి ప్రైవేటు వారు ఖనిజాలు తీసుకునే అవకాశాలు కల్పిస్తూ ఇటీవల సవరణలు చేశారు. భూగర్భంలోని బొగ్గును తవ్వడానికి ప్రైవేటు వారికి 25 శాతం నిధులను ప్రోత్సాహకంగా ఇస్తామన్నారు బొగ్గు శాఖా మంత్రి. రాయల్టీ 12 శాతం నుంచి 3 శాతానికి తగ్గించారు. సముద్ర గర్భంలోని పెట్రోలియం, గ్యాస్ నిక్షేపాలను మరియు గనుల నుంచి అన్ని ఖనిజాలను హారతి కర్పూరంలా బంగారు పళ్లెంలో పెట్టి మరీ బడా పెట్టుబడిదారులకు బిజెపి ప్రభుత్వం అప్పగిస్తున్నది. దేశ సంపద ఎవరబ్బ సొమ్ము? బిజెపి 5 సంవత్సరాల పాటు అధికారంలో ఉండడమంటే దేశ సంపదకు బాధ్యత వహించాలి. ప్రజల సంపదను కాపాడాలి. అంతేగాని ప్రజల సంపదను కార్పొరేట్లకు దోచిపెట్టడం దుర్మార్గం.

భారత రైల్వేలో ప్రయాణం ప్రపంచంలోకెల్లా అతి చౌకయినది. ఇప్పటి వరకు 43 శాతం రైల్వే ప్రయాణీకులకు కేంద్ర ప్రభుత్వం ప్రయాణ ఖర్చులో రాయితీ ఇస్తున్నది. సరుకులను ప్రజలకు చౌకగా రవాణా చేస్తున్నది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు రైళ్లను ప్రజా సంక్షేమం కోసం నడిపిస్తున్నది. కానీ నేడు వ్యాపారం కోసమే నడపాలనే లక్ష్యాన్ని నిర్ణయించింది. ప్యాసింజర్ రైళ్లను ఎత్తివేయడం, ఏసి కోచ్‌లను పెంచడం, 400 రైల్వే స్టేషన్లను, చుట్టూ ఉన్న స్థలాలతో సహా ప్రైవేటు వారికి అప్పగించడం రైల్వే ప్రైవేటీకరణలో భాగమే. దీనివలన ప్రజలకు రైల్వే సౌకర్యాలు తగ్గిపోతాయి. ప్రజలపై భారాలు పెరుగుతాయి. అలాగే విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ విధానాలు కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. దేశమంతా 80 లక్షల కోట్ల విలువ కలిగిన విద్యుత్ పంపిణీని అదానీ, టాటా, జిందాల్ వంటి ప్రైవేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. మన రాష్ట్రంలో ఉచిత వ్యవసాయ విద్యుత్‌ను ఎత్తివేయబోతున్నారు. స్మార్ట్ మీటర్లు బిగించి పూర్తి చార్జీలు వసూలు చేస్తారు. ఇప్పటికే పాత బకాయిలు, ట్రూఅప్ చార్జీలు, ఎలక్ట్రిసిటీ డిపాజిట్ పేరుతో నెలకు ప్రతి యూనిట్‌కు అదనంగా 2 రూపాయలు పెంచుతున్నారు. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ విద్యుత్ సంస్కరణలలో భాగమే.

కార్మిక, కర్షక వర్గాలు కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్ధపడుతున్నాయి. వీటిని అణిచివేసేందుకు జమ్ము-కాశ్మీర్‌లో లేబర్ కోడ్ల అమలుకు ఉత్తర్వులు జారీ చేసింది. దీన్నే దేశమంతా అమలు చేయడానికి సిద్ధపడుతున్నది. కేంద్ర బిజెపి ప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్ లు జనవరి 22న అయోధ్యలో రామ మందిర ప్రారంభం పేరుతో దేశమంతటా ఉత్సవాలు జరపాలని చూస్తున్నాయి. మణిపూర్ మారణహోమాన్ని కప్పిపెట్టేందుకుగాను మతోన్మాద కార్యక్రమాలను రెచ్చగొడుతున్నది. పాలస్తీనాకు వ్యతిరేకంగా, ముస్లింలకు వ్యతిరేకంగా విద్వేషాన్ని రగులుస్తున్నది.

కార్మిక, కర్షక ఐక్య ఉద్యమాల ద్వారా కేంద్ర బిజెపి విధానాలను ఓడించడమే నేడు ఏకైక లక్ష్యంగా ముందుకు సాగాలి. మహా ధర్నాను జయప్రదం చేయాలి.

/ వ్యాసకర్త సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి /

★

జిఎస్ఎల్‌తో నన్నయ ఎంఒయు

ప్రజాశక్తి-రాజానగరం

జిఎస్ఎల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. గురువారం యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో విసి ఆచార్య కె.పద్మరాజు సమక్షంలో జిఎస్ఎల్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ గన్ని భాస్కరరావు, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ ఎంఒయు పత్రాలపై సంతకాలు చేసి పత్రాలను మార్చుకున్నారు.

इंडियन बैंक Indian Bank — इलाहाबाद ALLAHABAD — BANKING THAT'S # TWICE AS GOOD

ఇండియన్ బ్యాంక్
నరసరావుపేట బ్రాంచి
పల్నాడు జిల్లా-522601. ఫోన్: 08647-222064

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ దిగువ పార్టీలు జ్యూవెల్ / గోల్డ్ లోన్‌ను పొంది మరియు ఎన్ని నోటీసులు ఇచ్చినప్పటికీ నిర్ణీత సమయంలోగా విడిపించుకోవడంలో విఫలమయ్యారు. ఒకవేళ మీరు తాకట్టుపెట్టిన ఆభరణములు **ది.12.12.2023, మధ్యాహ్నం 2-00 గంటలలోపు** లోగా విడిపించుకోవడంలో విఫలమైతే, వారి యొక్క ఆభరణములను **ది.12.12.2023, సాయంత్రం 3-00 గంటలకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొనువారు ధరావత్తు రూ.25,000/- **మ॥ 2-00 గంటలలోపు** చెల్లించవలెను.

వ. నెం.	లోన్ అకౌంట్ నెంబరు	ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	లోన్ యొక్క తేది	గరిష్ట బరువు గ్రా॥
1	7076881036	**షేక్ షరీఫ్,** తండ్రి: మస్తాన్, గొరిజవోలు గ్రామము, నాదెండ్ల మండలం	06.09.2021	**55-500**
2	7076799912	**షేక్ షరీఫ్,** తండ్రి: మస్తాన్, గొరిజవోలు గ్రామము, నాదెండ్ల మండలం	06.09.2021	**57-000**
3	7083252917	**పసుపులేటి సీతారావమ్మ,** భర్త: పసుపులేటి రాము, బుక్కాపురం గ్రామము, నాదెండ్ల మండలం	17.09.2021	**42-200**
4	7204923074	**కొణతం రామారావు,** తండ్రి: కొణతం వెంకటేశ్వర్లు, ముత్తనపల్లి గ్రామము, రొంపిచెర్ల మండలం	10.05.2022	**47-000**
5	7231965411	**ముంద్రు వెంకటసుబ్బారావు,** తండ్రి: ముంద్రు వరదరాజులు, అరండల్‌పేట, నరసరావుపేట	18.06.2022	**399-000**

ముఖ్య నియమ నిబంధనలు : 1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీచేసిన నోటీసుకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చినను) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. **2)** ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. **3)** ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు మాత్రమే స్వీకరించబడును. **4)** విజయవంతమైన పాటదారుడు వేలం తేదీ సాయంత్రం 4.00 లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. **5)** నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సందర్శించవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు. **6) ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండగనే వేలంను పాక్షికముగా గానీ పూర్తిగా గాని రద్దు చేయు అధికారము అధీకృత అధికారికి కలదు. 7)** పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాధమికముగా దాఖలు చేయుట తప్పనిసరి. **8)** ఆభరణాలు **"ఎక్కడ ఎలా ఉంటే అలాగే"** షరతుల ప్రకారం మరియు బిడ్డర్ యొక్క రిస్క్ మరియు బాధ్యతతోనే వేలంలో విక్రయించబడును. మరిన్ని వివరాల కోసం పై చిరునామాలో బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించగలరు.

తేది: 23-11-2023, ప్రదేశం: నరసరావుపేట — సం/- శాఖాధికారి, ఇండియన్ బ్యాంక్

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM – 17
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.1168 of 2018 in OA No.897 of 2017
Canara Bank, Hindu College High School Campus Branch, Guntur District
Versus
M/s. Vijayalakshmi Raghavendra Cotton Mill & others

(CD-1) M/s Vijayalakshmi Raghavendra Cotton Mill, Rep by its Prop Smt Mandala Venu Kumari, Ward No. 3, C/o. Sri Vigneswara Cotton Ginning Mill, S.K.R. Estate, Eturkuru Road, Guntur District.
(CD-2) Smt Mandala Venu Kumari, W/o Pamula Reddy, D.No. 25/10-78/B, 3rd Lane, Srinivasarao Thota, Guntur District.
(CD-3) Sri Pamula Reddy, W/o Venkata Subba Reddy, D.No. 25/10-78/B, 3rd Lane, Srinivasarao Thota, Guntur District.
(CD-4) Sri Yenumala Rajesh, S/o Venkateswarulu, 6th Line, Srinivasarao Peta, Guntur District.
(CD-5) Sri Ramireddy Satish Reddy, S/o Yogi Reddy, D.No. 8-3-677/41, Sri Krishna Devarayanagar, Hyderabad-500009.

Whereas in execution of Recovery Certificate dated 30.05.2022 in O.A. No.897/2017 for Rs.10,57,14,316/- with future interest @12.15% p.a. with monthly rests from 20.10.2017 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the immovable properties.

You, the Certificate Debtors / Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the **proclamation of sale** and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES

SCHEDULE-A (belongs to Defendant No. 2 under a registered Sale Deed bearing document no.228/2011): Land measuring to an extent of 1400 sq. yds., out of total extent of Acs 4.03 cents, covered by D.No. 168/1 (2.62 cents) & D.No. 168/1A (1.41 cents) situtated at Ankireddypalem village, Minjumal Guntur ULC, within the limits of Guntur Municipal Corporation area, SRO Nallapadu, Guntur District, and boundaries mentioned herein East: Road boundary, South: Others land, West: Site belongs to Kshatri Heerabayamma, North: 18 feet wide road.

SCHEDULE-B: (belongs to Defendant no.5 under a registered Sale Deed bearing document no.9953/2010): Item No.I: Land measuring to an extent of 242 sq.yds., nearby D.No. 12-21-49, Narsaraopet Municipal Old Ward No.4, TS No. 1544, situated at Prakashnagar area, within the limits of Narsaraopet, Narsaraopet SRO, Guntur District, and boundaries mentioned herein East: Main road, South: Site of Balla Brahma Naidu, West: Item No.II, North: Site belongs to Kolli Nrahmaiah **Item No. II:** Land measuring to an extent of 3872 sq.yds., along with 4000 sq. feet tiled house, nearby D.No. 12-21-49, Narsaraopet Municipal Old Ward No.4, TS No. 1544, situated at Prakashnagar area, within the limits of Narsaraopet, Narsaraopet SRO, Guntur District, and boundaries mentioned herein East: Item No.1 Bolla Brahma Naidu and Kolli Brahmaiah's site, West: Chinni Venkata Rama Subba Rao, South: P.V.V.S. Srinivasa Rao & Kandhe Udya Bhaskar, North: K.Venkata Narayana & others, Yeruva Venkata Subba Reddy, P.V.V. Srinivasa rao & P. Koteswara Rao.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 11th October, 2023)
(B.N.S.V.S.K.BANGARRAJU) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
భవానీపురం బ్రాంచ్, 76-14-54, క్రాంబే రోడ్డు, భవానీపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520012.

స్వాధీనత ప్రకటన (APPENDIX-IV) (Rule 8 (1) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 ప్రకారం **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **తేది:05-09-2023**న జారీ చేసిన డిమాండ్ నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన **తేది.30-08-2023 నాటికి హౌసింగ్ లోన్ నెం. 318403351500004**నకు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.9,77,970.38 పై** + కాంట్రాక్చువల్ రేట్ ప్రకారం వడ్డీ మరియు ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత'లు/తనఖాదారులు/హామీదారులు: శ్రీ రవి కుమార్ చిలపారపు,** తండ్రి : శ్రీ మునేష్ **(ఋణగ్రహీత/తనఖాదారు), చిరునామా:** నివాసం - ఇంటి నెం.5-3, వెల్లటూరు, జి. కొండూరు మండలం, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 521229. మరియు **శ్రీమతి జెన్నీ సుచరిత సందిపాము,** భర్త : శ్రీ రవి కుమార్ చిలపారపు **(ఉమ్మడి ఋణగ్రహీత), చిరునామా:** నివాసం - ఇంటి నెం.5-3, వెల్లటూరు, జి. కొండూరు మండలం, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 521229. **వ్యాపారం (ఆఫీస్)** - B.Ed. అసిస్టెంట్, అట్కిన్‌సన్ హై స్కూల్, గొల్లపూడి, విజయవాడ - 521225. మరియు **మెతూషాల్ సుహాస్ చిలపారపు,** తండ్రి : లేటు రవి కుమార్ చిలపారపు & **జెన్నీ సుచరిత సందిపాము (చట్టరీత్యా వారసులు), చిరునామా :** నివాసం - ఇంటి నెం.5-3, వెల్లటూరు, జి. కొండూరు మండలం, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 521229. **(ఇప్పటి నుండి "ఋణగ్రహీతలు" గా పరిగణింపబడుదురు)** వారిని కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూలుతో కలిపి చదువుకోవల్సిన సదరు యాక్టు యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువన వివరించిన ఆస్తులను **తేది.23-11-2023**న స్వాధీనత తీసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి జామీనుదారులకి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతను/తనఖాదారులను ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనా డిమాండ్ నోటీసులో తెలిపిన తేది నాటికీ చెల్లించవలసిన బకాయి మొత్తం **హౌసింగ్ లోన్ నెం. 318403351500004నకు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.9,77,970.38 పై** + కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** వారి ఛార్జ్‌కి లోబడి ఉంటాయి. డిమాండు నోటీసు జారీ చేసిన తర్వాత ఏవైనా జమలు ఉన్నచో తగ్గించబడును. స్వాధీనం చేసుకొన్న తేది నాటికి **హౌసింగ్ లోన్ నెం. 318403351500004నకు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.9,93,901.38 పై** + చెల్లింపు చేయు తేది వరకు కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి చెల్లించవలెను.

చట్టం యొక్క సెక్షన్ 13(8) యొక్క నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్థి విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

కృష్ణాజిల్లా, విజయవాడ తూర్పు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ అధికార పరిధి, విజయవాడ రూరల్, రామవరప్పాడు గ్రామం, ఆర్.ఎస్.నెం.128/13 లోని 8903.80 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 24.64 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో సాయి మోడల్ గ్రామం, 2వ అంతస్తు నందు డోర్ నెం.5-102/40తో గల ఫ్లాట్ నెం.బిఎస్-11.(ఈ హద్దుల మధ్య 472 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 80 చ॥అ॥ల బాల్కనీ ఏరియా, 100 చ॥అ॥ల కామన్ ఏరియా మరియు 21 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా, సాధారణ సదుపాయాలతో సహా కలదు) **స్థలం హద్దులు : తూర్పు :** చంగంటిపాటి రామదాసు మరియు ఇతరులు, ఇతరులకు అమ్మిన ఆస్తి, **దక్షిణం :** మల్లెడుగు సీతయ్య ఇతరులకు అమ్మిన ఆస్తి, **పడమర :** పిడికిటి చినబాబు, కర్లపాటి సత్య నారాయణ మరియు ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** ఎన్.హెచ్. రోడ్డు. **ఫ్లాట్ హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.బిఎస్-12నకు మధ్య గల ఉమ్మడి గోడ, **పడమర :** ఓపెన్ టు స్కై, **ఉత్తరం :** ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.బిఎస్-10కు మధ్య గల ఉమ్మడి గోడ.

ఆస్తి యజమాని పేరు : శ్రీ రవి కుమార్ చిలపారపు (మరణించినారు), తండ్రి : శ్రీ మునేష్, ఇంటి నెం.5-3, వెల్లటూరు, జి. కొండూరు మండలం, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 521229.

తేది : 23-11-2023 — అధీకృత అధికారి
ప్రదేశం: భవానీపురం — ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

పాయిజన్ కేసంటే రిఫరే..!

- ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అందని వైద్యం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఏలూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల పట్ల నిర్లక్ష్యం తాండవిస్తోంది. ముఖ్యంగా పురుగుల మందు (పాయిజన్) తాగిన రోగుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. వైద్యం అందించడంలో నిర్లక్ష్యం కారణంగా రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా ఆసుపత్రిగా ఉండగా ఉత్తమ సేవలందించిన ఏలూరు ప్రభుత్వాసుపత్రి మెడికల్ కాలేజీగా మారిన తర్వాత రోగులకు సరైన వైద్యం అందించని దుస్థితి ఏర్పడిందనే అభిప్రాయం అందరిలోనూ వ్యక్తమవుతోంది. సీనియర్ డాక్టర్లు ఇక్కడ నుంచి వెళ్లిపోవడం, వచ్చిన వారు రోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించడం లేదనే చర్చ రోగుల్లో నెలకొంది. దీంతో ఒకప్పుడు ప్రతిరోజూ దాదాపు 1500కు పైగా ఉండే ఓపి సేవలు ప్రస్తుతం తగ్గిపోయాయని చెబుతున్నారు. ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో వందల సంఖ్యలో రోగులు వైద్యం కోసం వస్తుంటారు. ముఖ్యంగా పురుగులమందు తాగిన కేసులు జిల్లా నలుమూలల నుంచి ఇక్కడికే వస్తుంటాయి. స్థానికంగా ఉన్న ఏ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినా పాయిజన్ కేసులను ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికే పంపిస్తున్నారు. అయితే ఇక్కడ మాత్రం వైద్యం అందకుండా పోతోంది. పురుగుల మందు తాగిన రోగికి ప్రథమ చికిత్స తాగిన మందును కక్కిస్తారు. తర్వాత అత్యవసర వైద్యం అందించాల్సి ఉంటుంది. ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మాత్రం అందుకు భిన్నంగా నడుస్తోంది. ప్రాథమిక చికిత్స పూర్తయిన తర్వాత అత్యవసర వైద్యం అందించాల్సి ఉన్నా ఐసియుకి పంపించాల్సి ఉంటుంది. ఇక్కడ అలా జరగడం లేదు. ప్రాథమిక చికిత్స చేసిన తర్వాత విజయవాడ తీసుకెళ్లాలంటూ రోగుల బంధువులను భయపెడుతున్నారు. మాట వినకుంటే జనరల్ వార్డుకు పంపించి సాధారణ రోగుల మాదిరిగానే పరిగణిస్తున్నారు. పాయిజన్ తీసుకున్న కేసులో రోగి పరిస్థితి గంటగంటకూ మారుతోంది. అత్యవసర వైద్యం అందించకుండా జనరల్ వార్డులో ఉంచడం ఏమిటని రోగి బంధువులు నిలదీస్తున్న ఘటనలు కోకొల్లలు. రోగుల బంధువులు నిలదీసిన తర్వాతే ఐసియుకి పంపిస్తుండటం గమనార్హం. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుందని రోగుల బంధువులు చెబుతున్నారు. ఏలూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఐసియు విభాగం పటిష్టంగా ఉంది. అక్కడ పని చేస్తున్న డాక్టర్లు మంచి వైద్యం అందిస్తారనే నమ్మకం రోగులకు సైతం ఉంది. అయితే అత్యవసర వైద్యం అవసరమైన పాయిజన్ కేసులను వెంటనే ఐసియుకి ఎందుకు పంపడం లేదో ఏ ఒక్కరికీ అర్థం కావడం లేదు. పురుగులమందు తాగిన వ్యక్తి తిరిగి కోలుకోవడం కొంచెం కష్టమై ఉండొచ్చు. అలాగని అత్యవసర వైద్యం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై రోగుల బంధువులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. అత్యధిక కేసులను విజయవాడకు రిఫర్ చేస్తున్నారనే అపవాదు ఇప్పటికే ఏర్పడింది. ఆసుపత్రిలో వైద్య సదుపాయాల అందజేతపై సరైన పర్యవేక్షణ లేకపోవడం కారణంగానే ఇటువంటి పరిస్థితి ఏర్పడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంతో మంది పేదలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిపై ఆధారపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దీనిపై దృష్టి సారించి వైద్యసేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డెక్కిన జగనన్న కాలనీవాసులు

- సమస్యల పరిష్కారం కోరుతూ రాస్తారోకో

ప్రజాశక్తి - పాలకోడేరు (పశ్చిమగోదావరి జిల్లా)

'స్థలమిచ్చారు కదా అని ఆనందపడి.. అప్పు చేసుకుని ఇంటిని నిర్మించుకున్నాం. మౌలిక సదుపాయాలు లేనప్పటికీ రెండేళ్ల నుంచి ఇక్కడే నివాసముంటున్నాం. తమ ఇళ్లకు చేర్చి ఉన్న ఆక్వా చెరువుల వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రెండేళ్ల నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోలేదు' అంటూ మోగల్లు జగనన్న కాలనీవాసులు గురువారం రోడ్డెక్కారు.

పశ్చిమగోదావరి జిల్లా మోగల్లులో 11 ఎకరాల 21 సెంట్లు భూమిని సేకరించి జగనన్న లేఔట్‌ను ఏర్పాటు చేశారు. దీనిలో ఆరు గ్రామాలకు చెందిన 495 మందికి పట్టాలిచ్చారు. ఈ లేఔట్‌లోనే ఇళ్లు నిర్మించుకుని కాపురం ఉంటున్నారు. అయితే ఈ లేఔట్‌కి చేర్చి పెద్దసంఖ్యలో ఆక్వా చెరువులు ఉన్నాయి. ఇక్కడే మురుగు డ్రెయిన్ కూడా ఉంది. అయితే ఈ డ్రెయిన్ ఆక్రమణకు గురికావడం, అధికారుల నిర్లక్ష్యంతో పూడిపోయింది. ఆక్వా చెరువుల నీటిని ఈ డ్రెయిన్లోకి వదిలేయడంతో ఆ నీరు జగనన్న కాలనీని ముంచెత్తింది. నాలుగు రోజులుగా మోకాళ్లలోతు నీటిలో కాలనీవాసులంతా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమస్యను విన్నవించినా పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో కాలనీవాసులంతా మోగల్లు రంగా బొమ్మ సెంటర్ వద్ద తణుకు వెళ్లే రహదారిపై బైఠాయించారు. సుమారు గంటపాటు నిరసన కొనసాగడంతో ట్రాఫిక్ స్తంభించింది,. దీంతో తహశీల్దార్ షేక్ హుస్సేన్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ కె.నాగేంద్రకుమార్, హౌసింగ్ ఎఇ నరసింహారావు, ఇరిగేషన్ అధికారులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. ఇప్పటివరకు అధికారులు ఎందుకు స్పందించలేదని బాధితులు నిలదీశారు. సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు ఆందోళన విరమించారు. పాలకోడేరు ఎస్ఐ నాళం శ్రీనివాసరావు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అధికారుల వెంట ఆర్ఐ నాగభూషణంనాయుడు, పంచాయతీ కార్యదర్శి కె.వెంకటరాజు, విఆర్ఒ సురేష్ పాల్గొన్నారు.

సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా
ఎంఎల్‌సి వంక రవీంద్రనాథ్

భీమవరం కలెక్టరేట్‌కు వెళ్తున్న ఎంఎల్‌సి వంక రవీంద్రనాథ్ రాస్తారోకో చేస్తున్న జగనన్న కాలనీవాసులతో మాట్లాడారు. సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని ఆందోళనకారులకు హామీ ఇచ్చారు. అనంతరం తిరుగు ప్రయాణంలో ఆయన జగనన్న కాలనీని పరిశీలించారు. జిల్లా కలెక్టర్, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దృష్టికి సమస్యను తీసుకెళ్లానని ఎంఎల్‌సి ఆందోళనకారులకు చెప్పారు. మురుగుబోదె తవ్వకం నిమిత్తం సిద్ధం చేసిన ప్రతిపాదనలను తమకు అందించాలని హౌసింగ్ ఎఇ నరసింహారావును ఆదేశించారు.

కాలనీ వాసులకు అండగా సిపిఎం

జగనన్న కాలనీ వాసులకు సిపిఎం అండగా నిలిచింది. సిపిఎం మండల కార్యదర్శి శేషపు ఆశ్రియ్య, నాయకులు పాలా వెంకటస్వామి, వీరవల్లి వెంకటేశ్వరరావు, వి.లక్ష్మి బృందంగా వెళ్లి జగనన్న కాలనీ వాసుల సమస్యలను తెలుసుకున్న సంగతి తెలిసిందే. గురువారం ఆందోళనలో వారూ భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆశ్రియ్య మాట్లాడుతూ నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం అభినందనీయమని, అయితే మౌలిక వసతులు కల్పించకపోవడం దుర్మార్గమని అన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకూ కాలనీవాసులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు.

అత్యాచారం కేసులో టీచర్ అరెస్టు

ప్రజాశక్తి - ఉండి

విద్యార్థినికి మాయమాటలు చెప్పి లోబరుచుకుని పెళ్లి పేరిట అత్యాచారానికి పాల్పడిన ఉపాధ్యాయుడిని పోలీసులు అరెస్టు చేశారు. బాధిత విద్యార్థిని తండ్రి ఫిర్యాదు మేరకు హిందీ ఉపాధ్యాయుడు పురెళ్ల సోమరాజును అరెస్టు చేశామని, నిందితుడిని శుక్రవారం కోర్టులో హాజరుపరుస్తామని దిశా డిఎస్‌పి ఎన్.మురళీకృష్ణ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గురువారం రాత్రి ఉండి పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం తాడేరుకు చెందిన పురెళ్ల సోమరాజు మండలంలోని యండగండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయునిగా పని చేస్తున్నాడు. అదే పాఠశాలలో చదివే బాలికతో కొంతకాలంగా ప్రేమ వ్యవహారం నడిపాడు. ఆదివారం రాత్రి ఆ బాలికకు మాయమాటలు చెప్పి బలవంతంగానే తాడేరులోని తన ఇంటికి తీసుకెళ్లాడు. తాళి కట్టి మనకు పెళ్లయిపోయిందని చెప్పాడు. ఆపై బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. నాటి నుంచి ఆ ఇంట్లోనే బాలికను నిర్బంధించాడు. బాలిక బుధవారం అక్కడి నుంచి తప్పించుకుని ఇంటికొచ్చి తండ్రికి, బంధువులకు జరిగిన అఘాయిత్యాన్ని వివరించింది. ఆపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై ఆకివీడు సిఐ కె.సత్యనారాయణ కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్ ఆదేశాల మేరకు దిశ డిఎస్‌పి ఎన్.మురళీకృష్ణ దర్యాప్తు చేపట్టారు. నిందితుడు సోమరాజుకు ఇప్పటికే పెళ్లయి ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్యతో మనస్పర్థల కారణంగా విడిగా ఉంటున్నారు. వీరి విడాకుల కేసు కోర్టులో ఉంది. సోమరాజును అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడని డిఎస్‌పి మురళీకృష్ణ తెలిపారు.

homefirst We'll take you home

Home First Finance Company India Limited,
CIN: L65990MH2010PLC240703,
Website: homefirstindia.com
Phone No.: 180030008425 Email ID: loanfirst@homefirstindia.com

ప్రైవేట్ ఒప్పందం ద్వారా విక్రయ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 (రూల్ 8(6) క్రింద నోటీసు) క్రింద సెక్యూర్డ్ అసెట్స్ యొక్క విక్రయం.
హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (హోమ్ ఫస్ట్) యొక్క అధీకృత అధికారిగా దిగువసంతకందారుడు బాకీ ఉన్న వాటికి సంబంధించి సబ్జెక్ట్ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం షెడ్యూల్స్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. దయచేసి దిగువ పేర్కొన్న మా నోటీసును చూడండి, మీరు మాకు చెల్లించవలసిన బకాయిలు అందులో పేర్కొన్న విధంగా రిజర్వ్ ధరను నిర్ణయించడం ద్వారా పేర్కొన్న వార్తాపత్రికలో వేలం నోటీసును ప్రచురించినట్లు మేము తెలియజేసాము. పేర్కొన్న తేదీలో షెడ్యూల్ చేయబడి వేలం జరిగింది. బిడ్డర్ లేకపోవడంతో వేలం విజయవంతం కాలేదు.
కంపెనీ బకాయిల చెల్లింపు కోసం కంపెనీకి అంగీకరించే నిబంధనల ప్రకారం, షెడ్యూల్‌లో పేర్కొన్న విధంగా సురక్షితమైన ఆస్తి(లు) ప్రైవేట్ ఒప్పందం ద్వారా "ఎక్కడ ఉన్నది అక్కడే" మరియు "ఆధారం ఏమిటి" ప్రాతిపదికన అమ్మకానికి అందుబాటులో ఉన్నాయని ప్రజలకు సమాచారం అందించబడింది. సబ్జెక్ట్ చట్టం మరియు నిబంధనల ప్రకారం, కంపెనీకి చెల్లించాల్సిన మొత్తాన్ని 15 రోజులలోపు డిశ్చార్జ్ చేయడానికి మిమ్మల్ని అనుమతించడానికి మేము మీకు ఈ నోటీసును జారీ చేస్తాము. ఈ నోటీసు యొక్క తేదీ మరియు షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తులను తిరిగి తీసుకోండి, లేని పక్షంలో బాధ్యతలను విడుదల చేయడానికి ఆస్తులు విక్రయించబడతాయి. ఇది సబ్జెక్ట్ యాక్ట్ లేదా అమలులో ఉన్న ఇతర చట్టం కింద ఏదైనా కంపెనీకి లభించే ఇతర హక్కులకు ఎటువంటి పక్షపాతం లేకుండా ఉంటుంది.
సర్ఫేసీ చట్టం/నిబంధనల నిబంధనలకు అనుగుణంగా విక్రయం జరగాలి. ఆసక్తిగల పార్టీలు మరిన్ని వివరాలు/స్పష్టతలు మరియు వారి ఆఫర్‌లను సమర్పించడం కోసం అధీకృత అధికారిని సంప్రదించవచ్చు.

క్ర. సం	హామీదారులు/ ఎకౌంట్ పేరు	ఆస్తి/ఆస్తి యజమాని వివరాలు	డిమాండ్ నోటీసు నాటికి బకాయి మొత్తం (ఐఎన్ఆర్ లో)	విక్రయ నోటీసు తేది	న్యూస్‌పేపర్	ఇ-వేలం తేది	రిజర్వు ధర (ఐఎన్ఆర్ లో)	అధీకృత అధికారి నంబర్
1.	**మదల ప్రసాదరావు, సుజాత అంకోలు**	డో.నం.2-22 వద్ద, సర్వే నం.35/2, తాటిగుమి గ్రామం, వీరులపాడు మండలం, కంచికచర్ల సబ్ రిజిస్ట్రార్ ఇల్లాక, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521185.	20,09,491	21-10-2023	ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ మరియు ప్రజాశక్తి (ఇంగ్లీష్+ తెలుగు)	21-11-2023	35,37,160	9346543553

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్ధమైన 15 రోజుల విక్రయ నోటీసు
రుణగ్రహీత/హామీదారులు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని ఈ నోటీసు తేది నుండి 15 రోజుల ముందు నవీనమైన వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు చెల్లించాలని దీని ద్వారా తెలియజేయబడతారు. విఫలమైతే, ఆస్తి వేలం వేయబడుతుంది/విక్రయం చేయబడుతుంది మరియు బకాయిలు ఏవైనా ఉంటే, వడ్డీ మరియు ఖర్చుతో తిరిగి పొందవచ్చు.

తేది: 24.11.2023 ప్రదేశం: విజయవాడ — **అధీకృత అధికారి ద్వారా సంతకం, హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్**

HDFC BANK

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
శాఖ : నాలుగవ అంతస్తు, ఎమ్ఎస్ఆర్ బ్లాక్, కృషె సప్ఫైర్, హైటెక్ సిటీ మెయిన్ రోడ్డు, మాదాపూర్, హైదరాబాద్-500081. టెలి : 040-64807999, సిఐఎన్ : L65920MH1994PLC080618, వెబ్‌సైట్: www.hdfcbank.com

స్వాధీనతా నోటీసు

ఏదైతే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("సదరు యాక్ట్") క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ (గతంలో హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ తో సమ్మిళితమైంది తేది 17 మార్చి 2023 గౌరవనీయులైన ఎన్‌సిఎల్‌టి-ముంబై వైడ్ ఆర్డర్ ద్వారా ఆమోదించబడిన విలీనం పథకం ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ ద్వారా సమ్మిళితమైంది) (హెచ్‌డిఎఫ్‌సి)** యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీచేసి దిగువ రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసుడు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)ను చెల్లింపు మరియు/లేదా రాబట్టుకునే తేదీ వరకు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలైనవాటితో సహా సదరు నోటీసు/ల తేదీ నుండి 60రోజుల్లోగా సదరు నోటీసులలో తెలిపిన విధంగా వర్తింపబడే రేటు వంతున ఆపై వడ్డీతో సహా వారి సంబంధిత పేర్లకు ఎదురుగా తెలిపిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరుచున్నారు.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) పేరు	అసాధారణ బకాయిలు	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత తేది	స్థిరాస్తు(ల)/సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ
1	**శ్రీ.మణికొండ కిషోర్ కుమార్ (రుణగ్రహీత)**	**31-మే-2023 నాటికి బకాయి రూ.1,59,40,412/-** (ఒక కోటీ యాభై తొమ్మిది లక్షల నలభై వేల నాలుగు వందల పన్నెండు రూపాయలు మాత్రమే)	**28-జులై-2023**	**22-నవంబర్-2023 (లాంఛనప్రాయ స్వాధీనత)**	రంగారెడ్డి, సరూర్ నగర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఎల్.బి.నగర్ సర్కిల్ రిజిస్ట్రేషన్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ గ్రామం మరియు రెవెన్యూ మండలం, శ్రీ వెంకటేశ్వర కాలనీ, రోడ్డు నం.10 వద్ద ఉన్న సర్వే నం.లు. 9/2 మరియు 9/3 లో ఆర్‌ఎస్ఎస్ రూఫ్ తో మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఇంటి నం.11-5-410/2, (పిటిఐ నం.1031114345) ప్లాట్ నం.72 కొలిచే 276 చ.గ.లు. లేదా 230 చ.మీ.లు. కు సమానం, గ్రౌండ్ ఫ్లోర్‌లో ప్లింత్ ఏరియా 1008 చ.అ.లు. మరియు ఒకటవ అంతస్తులో 1009 చ.అ.లు., మొత్తం ప్లింత్ ఏరియా 2017 చ.అ.లు. లేదా 187.38 చ.మీ.లు. కు సమానం మరియు **హద్దులు : ఉత్తరం:** ప్లాట్ నం.24, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు :** రోడ్డు, **పడమర :** ప్లాట్ నం.71
2	**శ్రీ.పెద్దింటి జగన్నాధరావు (రుణగ్రహీత), శ్రీమతి. పెద్దింటి భార్గవి (సహ రుణగ్రహీత) శ్రీ.రామకోటయ్య కంచర్ల (హామీదారులు)**	**31-మే-2023 నాటికి బకాయి రూ.11,37,729/-** (పదకొండు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)	**20-జూన్-2023**	**17-నవంబర్-2023 (లాంఛనప్రాయ స్వాధీనత)**	తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్ఎంసి పరిధి క్రింద, కుతుబుల్లాపూర్ మండలం, కుతుబుల్లాపూర్ గ్రామం, చింతల్ వద్ద, పద్మానగర్ కాలనీ-3 వద్ద ఉన్న బ్లాక్ నం.05 క్రింద కవర్‌చేయబడిన సర్వే నం.లు. 230 మరియు 231 లో ప్లాట్ నం.లు. 7,8,9 మరియు 10/1 పై **"సాయి రెసిడెన్సీ"** గా పేర్కొనబడే కాంప్లెక్స్ భవనంలోని మొదటి అంతస్తులో మొత్తం ఆ ఫ్లాట్ బేరింగ్ నం.ఎఫ్-1 డో.నం.05-358.360/ఎఫ్-01 (పిటిఐఎన్ నం.1151300985) తో ప్లింత్ ఏరియా 521.0 చ.అ.లు. లేదా 48.40 చ.మీ.లు. (కామన్ ఏరియాతో సహా) తో స్థలం అవిభక్త వాటా కొలిచే 20.0 చ.గ.లు. (మొత్తం స్థలం బయట 851.0 చ.గ.లు.) మరియు **హద్దులు : ఉత్తరం :** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఫ్లాట్ నం.ఎఫ్-2, **తూర్పు :** ఓపెన్ టు స్కై, **పడమర :** కారిడార్.

చెల్లింపు తేది మరియు/ లేదా రాబట్టుకునే తేదీవరకు వర్తించే విధంగా తదుపరి వడ్డీ, అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలగునవి.
అయితే, బకాయి మొత్తాలు తిరిగి చెల్లించుటలో ఇందులో పైన రుణగ్రహీత విఫలమైనందున, సదరు రూల్స్ లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/వారికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ హెచ్‌డిఎఫ్‌సి యొక్క అధీకృత అధికారి/లు ఇందులో పైన తెలిపిన స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తిని పైన తెలిపిన తేదీలలో లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారని ప్రత్యేకించి రుణగ్రహీత/చట్టబద్ధ వారసుడు/లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడినది.
పై సదరు స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించరాదనియూ, సదరు స్థిరాస్తి(లు)/సెక్యూర్డ్ ఆస్తి(ల)తో జరిపే ఏవేని లావాదేవీలు హెచ్‌డిఎఫ్‌సి తనఖాకు లోబడివుంటాయని ప్రత్యేకించి పైన తెలిపిన రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసుడు(లు) మరియు చట్టబద్ధ ప్రతినిధి(ల)ను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
రుణగ్రహీత(లు)/హామీదారులను జాగ్రత్త ఏమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు మీకు అందుబాటులో ఉన్న సమయంలో చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలు పొందుపరచబడినాయి.

ప్రదేశం : హైదరాబాద్ — హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్., తరుపున
తేది : 23-నవంబర్-2023 — నమోదిత కార్యాలయం: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోవర్ పారెల్ (వెస్ట్), ముంబై-400013. — సం/- అధీకృత అధికారి

బిఎండబ్ల్యు ఇండియా ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
ది ఒబెరాయ్ కార్పొరేట్ టవర్, బిల్డింగ్ నెం.11, 1వ అంతస్తు, డిఎల్ఎఫ్ సైబర్ సిటీ, ఫేజ్-2,
గురుగ్రామ్-122002, హర్యానా, ఇండియా. టెలి: +91 124 4958600 ఇమెయిల్ ఐడి: sarfaesi.bmwfs@bmw.in

అనుబంధం-4-ఏ (రూల్ 8(6) నియమం చూడండి)
స్థిరాస్తుల అమ్మకం అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఏదైతే బిఎండబ్ల్యు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకమీదట **"బిఎండబ్ల్యు ఫైనాన్సియల్ సర్వీసెస్"**గా పేర్కొనబడును) యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (ఇకమీదట **"రూల్స్"** గా పేర్కొనబడును)లోని రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట **"సర్ఫేషి చట్టం"**గా పేర్కొనబడును) క్రింద నోటీసులో పేర్కొన్న వడ్డీతోసహా మొత్తాలను తిరిగి చెల్లించమని రుణగ్రహీత/హామీదారులు/ తాకట్టుదారులను కోరుతూ **13.09.2021** నాటి డిమాండ్ నోటీసు జారీచేయబడినది.
అయితే, రుణగ్రహీత/హామీదారులు/ తాకట్టుదారులు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందినందున, రూల్స్‌తోచదవగల సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద ఆస్తిని భౌతికంగా బిఎండబ్ల్యు ఫైనాన్సియల్ సర్వీసెస్ వారు స్వాధీనంలోకి తీసుకున్నారు. ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/హామీదారు(ల)/తాకట్టుదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను దిగువ పేర్కొన్న వివరాల ప్రకారం **"ఎక్కడ ఏలా ఉన్నది మరియు అక్కడ అలాగే ప్రతిపాదిక"** బిఎండబ్ల్యు ఫైనాన్సియల్ సర్వీసెస్‌యొక్క అధీకృత అదికారిచే ఇ-వేలం రూపంలో విక్రయించబడును.

క్ర. సం.	రుణగ్రహీత/హామీదారు/తాకట్టుదారు	బాకీపడిన బకాయిలు (ఐఎన్ఆర్)
1)	**తల్వార్ మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత),** గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం.160 (44/45), సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్ 500003 **శ్రీ. సరాల్ తల్వార్, (హామీదారులు),** 7-2-31/ఏ, బి-31, 1వ అంతస్తు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, తల్వార్‌టవర్స్, సనత్ నగర్, హైదరాబాద్ 500018, **శ్రీ సునీల్ తల్వార్,(హామీదారులు),** 8-2-293/82/హెచ్‌హెచ్/26, హుడా హైట్స్ రోడ్ నెం. 12, బంజారా హిల్స్, హైదరాబాద్ 500034. **భర్తేపూడి శ్రీనివాస్,(హామీదారులు),** గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం.160 (44/45), సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్ 500003. **అరుణా తల్వార్, (రుణగ్రహీత),** 8-2-293/82/హెచ్‌హెచ్/26, హుడా హైట్స్ రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్ 500034. **శ్రీ.సాకేత్ తల్వార్, (హామీదారులు),** 7-2-31/ఏ, బి-31, 1వ అంతస్తు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, తల్వార్ టవర్స్, సనత్ నగర్, హైదరాబాద్ 500018. **తల్వార్ ఆటో గ్యారేజెస్ ప్రైవేట్ లిమిటెడ్,(హామీదారులు),** 7-2-31/ఏ, బి-31, 1వ అంతస్తు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, తల్వార్ టవర్స్, సనత్ నగర్, హైదరాబాద్ 500018,	31.08.2021నాటికి **రూ.30,67,29,390/-** (రూపాయలు ముప్పైకోట్ల అరవైఏడు లక్షల ఇరవైతొమ్మిది వేల మూడువందల తొంభై మాత్రమే) క్రెడిట్‌అయిన ఏవేని వాంటే తగ్గించి, రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డు క్రెడిటార్లకు బకాయి వ్యయాలు మరియు అన్ని ఇతర చార్జీలు మరియు దానిపై చార్జ్‌చేయని వడ్డీతోసహా.

స్థిరాస్తి, రిజర్వు ధర, ధరావత్తు (ఈఎండి), తెలిసిన రుణభారాల పూర్తి వివరాలు, అమ్మకం యొక్క ఇతర వివరాలు దిగువ విధంగా వాన్నాయి.

క్ర. సం	స్థిరాస్తి యొక్క వివరణ	రిజర్వు ధర (ఐఎన్ఆర్)	ధరావత్తు (ఐఎన్ఆర్)	ధరావత్తు సమర్పించుటకు చివరి తేది & సమయం	వేలం అమ్మకం తేది & సమయం	తనిఖీ తేది & సమయం	రుణభారాలు
1	తల్వార్ మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు స్వంతమైన డోర్ నెం.78-1-15 దగ్గర, కుంద్రా వరికండ్రిగా, విజయవాడ, నూజీవీడు రోడ్, విజయవాడ, క్రిష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్దగల ఆర్.ఎస్.నెం.73/4 కలిగిన ఖాళీ స్థలం యొక్క 2516.8చ.గ.లు లేదా 2104.3 చ.మీ.ల విస్తీర్ణపు స్థలం.	Rs. 5,22,90,000/-	Rs. 52,29,000/-	14.12.2023 (Till 05:00 PM)	15.12.2023 (01:00-2:00 PM)	05.12.2023 (10:0004:00 PM)	తెలియనవి

స్థిరాస్తి రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు.

SARFAESI చట్టం, 2002 క్రింద చట్టబద్దమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన
రుణగ్రహీతలు/ హామీదారు/ తాకట్టుదారులను సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 & రూల్ 9 క్రింద నియమాల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు పై పేర్కొన్న మొత్తాలను చెల్లించాల్సిందిగా కోరుతున్నాం విఫలం చెందితే, బిఎండబ్ల్యు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు SARFAESI చట్టం, 2002లోని పేర్కొన్న నియమాల ప్రకారం ఆస్తిని విక్రయిస్తారు.

తేది: 24-11-2023 — సం/-
ప్రదేశం: విజయవాడ, ఆంధ్రప్రదేశ్. — అధీకృత అధికారి

చట్టబద్ధమైన సెక్యూరిటీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1) క్రింద చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకపు ప్రకటన
పై పేర్కొన్న తేదిన ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/లు, తాకట్టుదారు/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటి ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) నియమంతో చదవగల సెక్షన్ 8(5) మరియు 8(6) క్రింది దీనిని నోటీసుగా కూడా భావించగలరు.

నియమ & నిబంధనలు:
బిఎండబ్లుయ ఫైనాన్సియల్ సర్వీస్ యొక్క అధీకృత అధికారి పర్యవేక్షణలో https://sarfaesi.auctiontiger.net వెబ్‌సైట్ ద్వారా ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ అంటే ఇ-వేలం ద్వారా మాత్రమే వేలం/బిడ్డింగ్ ఉంటుంది. బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనే ముందు వివరణాత్మక నిబంధనల కోసం వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా **9173528727**పై **శ్రీ మౌలిక్ శ్రీమాలి/ బల్‌ప్రీత్ సింగ్ బాత్రాకు 9654456771**పై కాల్ చేయవచ్చు.

1. ఈ-వేలం అనునది **"ఎక్కడ ఎలా వాంది మరియు అక్కడ అలాగే ప్రతిపాదికన"** నిర్వహించబడుతోంది. అధీకృత అధికారి యొక్క వాన్నంత సమాచారం మేరకు, ఆస్తిపై ఎటువంటి భారాలు లేవు. ఏది ఏమైనప్పటికీ, బిడ్‌ను సమర్పించే ముందు, వేలం వేయబడిన ఆస్తుల శీర్షిక మరియు ఆస్తిపై ప్రభావం చూపే క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిల గురించి ఉద్దేశించిన బిడ్డర్లు వారి స్వంత స్వతంత్ర విచారణలు చేయాలి. అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటర్ ఏదైనా థర్డ్ పార్టీ క్లెయిమ్‌లు/హక్కులు/బకాయిలకు ఏ విధంగానూ బాధ్యత వహించరు.
2. పై పేర్కొన్న సెక్యూర్డు అసెట్స్ స్వభావం మరియు స్థితి గురించి తమను తాము సంతృప్తి పరచవచ్చు మరియు తమను తాము తనిఖీ చేసుకోవడం మరియు సంతృప్తి చెందడం బిడ్డర్‌దారుల బాధ్యత. పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో అధీకృత అధికారితో 48 గంటల ముందు అపాయింట్‌మెంట్‌తో ఆస్తిని తనిఖీ చేయవచ్చు. ఆస్తి పన్నులు, అమ్మకపు పన్ను, ఎక్సైజ్ బకాయిలు మరియు విద్యుత్ బకాయిలు, నిర్వహణ ఛార్జీలు మొదలైన ఇతర బకాయిలు వంటివి ఏవైనా ఉంటే చట్టబద్ధమైన/ప్రభుత్వ బకాయిలు బిడ్డర్‌లచే నిర్ధారించబడాలి.
3. ఆస్తులు రిజర్వ్ ధర కంటే తక్కువగా విక్రయించబడవు మరియు పాల్గొనే బిడ్డర్లు ఇ-వేలం సమయంలో తమ ఆఫర్‌ను మెరుగుపరచవచ్చు. రిజర్వ్ ధర క్రింద కోట్ చేయబడిన బిడ్ వెంటనే తిరస్కరించబడుతుంది.
4. రిజర్వ్ ధరలో 10% ధరావత్తును RTGS/NEFT/FundTransfer ద్వారా 'బిఎండబ్ల్యు ఇండియా ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (A/C No.0017716069, IFSC: CITI0000002, CITI BANK) ఖాతా క్రెడిట్‌కి జమ చేయబడుతుంది. ఉద్దేశించిన బిడ్డర్ ద్వారా **14.12.2023**న లేదా అంతకు ముందుగా డిపాజిట్ చేయాలి. **ధరావత్తుకు ఎటువంటి వడ్డీని కలిగి ఉండదు.**
5. ధరావత్తు చెల్లించిన తర్వాత, ఉద్దేశించిన బిడ్డర్ కింది పత్రాలు/వివరాలకు సంబంధించిన కాపీలను ఇమెయిల్ ఐడి sarfaesi.bmwfs@bmw.in & maulik.shrimali©auctiontiger.net కి సమర్పించాలి.
ఎ. ఆర్టీజిఎస్/ఎన్ఇఎఫ్‌టి మరియు క్యాన్సల్డ్ చెక్ కాపీ యొక్క యుటిఆర్/రిఫరెన్స్ నెం.తో ధరావత్తు చెల్లింపు కొరకు అక్నాలెడ్జ్‌మెంట్ రసీదు
బి. పాన్ కార్డ్, ఆధార్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్ యొక్క సెల్ఫ్ అటెస్టెడ్ ఫోటోకాపీలు.
సి. బిడ్డరుదారు పేరు, చిరునామా, సంప్రదింపు నెం., ఇమెయిల్ ఐడి.
డి. ధరావత్తు యొక్క ఆన్‌లైన్ రీఫండ్ కోసం బిడ్డర్ ఖాతా వివరాలు.
ఇ. బిడ్డర్ కార్పొరేట్ వ్యక్తి అయితే తగిన బోర్డు తీర్మానం.
6. ధరావత్తు మొత్తాన్ని డాక్యుమెంట్‌లతో పాటు డిఎండబ్ల్యు ఫైనాన్సియల్ సర్వీసెస్ స్వీకరించినట్లయితే మాత్రమే ఆసక్తి గల బిడ్డరుదారు ఇ-వేలంలో పాల్గొనడానికి మరియు వేలం వేయడానికి అనుమతించబడతారని దయచేసి గమనించండి. ధరావత్తు లేకుంటే బిడ్లు తిరస్కరించబడతాయి.
7. ఉద్దేశించిన బిడ్డర్లు తమ పేర్లను https://sarfaeslauctiontiger.net లో నమోదు చేసుకోవాలి మరియు ఇ-వేలంలో పాల్గొనడానికి వారి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి.
8. విఫలమైన బిడ్డరుదారు యొక్క ధరావత్తును ఇ-వేలం తేదీ నుండి 7 పని దినాలలో వడ్డీ లేకుండా తిరిగి ఇవ్వబడుతుంది.
9. ఇ-వేలం ఇక్కడ పైన పేర్కొన్న విధంగా రిజర్వ్ ధర వద్ద ప్రారంభమవుతుంది. బిడ్డర్లు తదుపరి బిడ్‌ల కోసం వారి ఆఫర్‌లను రూ.5,00,000/- పెంచుకోవచ్చును.. చివరి నిమిషంలో బిడ్ పెరిగినట్లయితే 5 నిమిషాల అపరిమిత పొడిగింపు ఇవ్వబడుతుంది. ఇ-వేలం ముగిసిన తర్వాత అత్యధిక బిడ్‌ను (రిజర్వ్ ధర కంటే తక్కువ కాకుండా) సమర్పించిన బిడ్డర్‌ను విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించాలి. సురక్షిత రుణదాత యొక్క అధీకృత అధికారి నిర్ధారణకు లోబడి విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అమ్మకం నిర్ధారించబడుతుంది.
10. విజయవంతమైన బిడ్డర్ **కొనుగోలు మొత్తంలో 25% (ధరావత్తుతో సహా)** వెంటనే అంటే అదే రోజున లేదా సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా విక్రయాన్ని ధృవీకరించిన 24 గంటలలోపు చెల్లించాలి, లేని పక్షంలో ఎటువంటి ముందస్తు లేకుండా ధరావత్తు మొత్తం జప్తు చేయబడుతుంది. కొనుగోలు ధరలో మిగిలిన 75% మొత్తాన్ని బిఎండబ్ల్యు ఇండియా ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి విక్రయం నిర్ధారించిన తేదీ నుండి 15 రోజులలోపు చెల్లించాలి (విజయవంతమైన బిడ్డర్ మరియు బిఎండబ్ల్యు ఇండియా మధ్య వ్రాతపూర్వకంగా అంగీకరించినట్లుగా) ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా మరియు పూర్తిగా అధీకృత అధికారి యొక్క అభీష్టానుసారం, ఏ సందర్భంలోనైనా SARFAESI చట్టం 2002 మరియు నిబంధనల ప్రకారం మూడు (3) నెలలకు మించకూడదు) లేని పక్షంలో బిఎండబ్ల్యు ఇండియా ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఇప్పటికే మొత్తాలను జప్తు చేస్తుంది విజయవంతమైన బిడ్డర్ ద్వారా చెల్లించబడింది/జమ చేయబడింది. విజయవంతమైన బిడ్డరుదారు పేర్కొన్న గడువులోపు పైన పేర్కొన్న ట్రెంచ్‌లలో దేనినైనా చెల్లించడంలో విఫలమైతే, ఏదైనా చెల్లించిన మరియు/లేదా డిపాజిట్ మొత్తాన్ని ఎటువంటి నోటీసు లేకుండా అధీకృత అధికారి జప్తు చేస్తారు మరియు ఆ ఆస్తిని వెంటనే మళ్లీ అమ్మకానికి ఉంచాలి. ఈ విషయంలో ఎటువంటి దావా సెక్యూర్డు క్రెడిటార్‌కు వ్యతిరేకంగా ఉండదు.
11. రవాణా, స్టాంప్ డ్యూటీ, జిఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మొదలైన వాటికి వర్తించే అన్ని ఛార్జీలు విజయవంతమైన బిడ్డరుదారులు భరించాలి.
12. బిడ్డర్లు తమ సొంత కార్యాలయం/తమకు నచ్చిన స్థలం నుండి ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని ప్రతి బిడ్డరుదారు స్వయంగా ఏర్పాటు చేసుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, పవర్ ఫెయిల్యూర్ మొదలైన వాటికి అధీకృత అధికారి మరియు/లేదా సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు.
13. పైన పేర్కొన్న సెక్యూర్డు అసెట్ ప్రస్తుతం అధీకృత అధికారి ఆధీనంలో ఉంది. ఇ-వేలం విక్రయం ముగిసిన తర్వాత మరియు మొత్తం అమ్మకపు పరిశీలనను స్వీకరించిన తర్వాత, విక్రయ ధృవీకరణ పత్రం జారీ చేయబడుతుంది మరియు తదనంతరం సెక్యూర్డు అసెట్స్‌ను స్వాధీనం విజయవంతమైన బిడ్డర్‌కు అధీకృత అధికారి ద్వారా అందజేయబడుతుంది.
14. బిఎమ్‌డబ్ల్యు ఇండియా ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ లోన్ కాకుండా ఏవైనా భారాలు ఉంటే తెలియవు.
15. ఏదైనా లేదా అన్ని బిడ్‌లను ఆమోదించడానికి లేదా తిరస్కరించడానికి లేదా విక్రయానికి సంబంధించిన ఏదైనా నిబంధనలు మరియు షరతులను ముందస్తు నోటీసు లేకుండా మరియు/లేదా వాటికి సంబంధించి ఎటువంటి కారణాలు చెప్పకుండానే ఏదైనా లేదా అన్ని బిడ్‌లను అంగీకరించడానికి లేదా తిరస్కరించడానికి లేదా విక్రయానికి సంబంధించిన ఏదైనా నిబంధనలు మరియు షరతులను సవరించడానికి అధీకృత అధికారికి సంపూర్ణ హక్కు మరియు విచక్షణ ఉంది. ఈ విషయంలో అధీకృత అధికారి నిర్ణయమే అంతిమమైనది మరియు దానికి కట్టుబడి ఉండాలి.
16. సురక్షితమైన రుణదాత ఏదైనా ఛార్జ్, తాత్కాలిక హక్కు, భారం, ఆస్తి పన్ను లేదా ఆస్తులకు సంబంధించి ప్రభుత్వానికి లేదా ఎవరికైనా ఏదైనా బకాయిలకు బాధ్యత వహించదు.
17. ఆస్తులకు సంబంధించి ఎటువంటి చట్టబద్ధమైన బాధ్యతలు లేవు. అటువంటి చట్టబద్ధమైన బాధ్యతలు ఏవైనా తదుపరి దశలో కనుగొనబడినట్లయితే, దానిని విజయవంతమైన బిడ్డరుదారు తన స్వంత ఖర్చులు మరియు ఖర్చులతో మాత్రమే పరిష్కరించాలి.
18. పై పేర్కొన్న నిబంధనలు మరియు SARFAESI చట్టం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నియమ నిబంధనలను లోబడి ఆస్తుల అమ్మకం వాంటుంది. అందువల్ల బిడ్డర్లు తమ బిడ్‌లను సమర్పించే ముందు పేర్కొన్న నిబంధనలు మరియు షరతులను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.
ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి బిఎండబ్ల్యు ఇండియా ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్& ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ సంబంధిత అధికారులను సంప్రదించండి & దిగువ ఇమెయిల్ ఐడి: sarfaesi.bmwfs@bmw.in & maulik.shrimali©auctiontiger.net లో సంప్రదించండి.

తేది: 24-11-2023 — సం/-
ప్రదేశం: విజయవాడ, ఆంధ్రప్రదేశ్. — అధీకృత అధికారి

27న బ్రేక్ దర్శనాలు రద్దు

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి ఆలయంలో 27వ తేదీన(సోమవారం) పరిపాలన కారణాల వల్ల బ్రేక్ దర్శనాలను టిటిడి రద్దు చేసింది. 26వ తేదీన(ఆదివారం) సిఫారసు లేఖలు స్వీకరించబడవని, యాత్రికులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని టిటిడి ఓ ప్రకటనలో పేర్కొంది.

ఘనంగా సత్యసాయి జయంతి వేడుకలు

ప్రశాంతి నిలయంలో వైభవంగా స్వర్ణ రథోత్సవం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం నాడు ప్రశాంతి నిలయం స్వర్ణ రథోత్సవ వేడుకలను నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటల నుంచి 6 గంటల వరకు ప్రశాంతి నిలయంలో స్వర్ణ రథోత్సవ వేడుకలు జరిగాయి. స్వర్ణ రథంపై సత్యసాయిబాబా చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ మందిరం చుట్టూ పురవీధుల్లో ఊరేగించారు. గతంలో సత్యసాయిబాబా రథంలో ఊరేగేవారు. ప్రస్తుతం బాబా చిత్రపట్టాన్ని రథంలో ఉంచి ఊరేగించే ఆనవాయితీని ట్రస్టు సభ్యులు కొనసాగిస్తున్నారు. స్వర్ణ రథాన్ని చూడటానికి ప్రజలు, యాత్రికులు, పర్యాటకులు పుట్టపర్తి వీధుల్లో బారులుదీరారు. అనంతరం సాయి కుల్వంత్ హాలులో సాయి విద్యార్థులు సంగీత కచేరి నిర్వహించారు. స్వర్ణ రథోత్సవ వేడుకల్లో సత్యసాయి ట్రస్టు సభ్యులు రత్నాకర్‌తో పాటు యూనివర్సిటీ ఛాన్సలర్ చక్రవర్తి, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ గౌతమి, అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ చేతన్, పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డితో పాటు యాత్రికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
జలవనరుల శాఖ

షోకాజ్ నోటీసు

శ్రీయుత పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, విజయవాడ వారి తాకీదు నం.సి.బి/ఎన్.టి.పి.ఏ/సూ/ఇ.సి.2/780-కె.సి. తేది : 19.09.2023 ద్వారా జారీ చేయబడిన షోకాజ్ నోటీసును అనుసరించి కె.సి.డివిజన్, విజయవాడ నందు జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేయయుచున్న శ్రీ.పి.ఎన్.వి.ఎస్. రామ్ చరణ్ వారిని, ఈ పేపర్ ప్రకటన సమాచారమును ప్రచురింపబడిన దగ్గర నుండి 07 రోజులలోగా కార్యాలయమునకు వచ్చి హాజరు కావలసిందిగా ఆదేశించటమైనది.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, కె.సి.డివిజన్, విజయవాడ

DIPRNo.11747/CL/ADVT/1/1/2021-22

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రెంటచింతల బ్రాంచి, రెంటచింతల, పల్నాడు జిల్లా-522421.

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ దిగువ తెలియపరచిన వారు తమ బంగారు ఆభరణములు హామిపై తాకట్టు పెట్టి మా బ్యాంకు నుండి ఋణములు పొంది సకాలంలో చెల్లించనందున వారి యొక్క ఆభరణములను **ది.07.12.2023, గురువారం, సాయంత్రం 4-00 గంటలకు** బహిరంగ వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొనువారు ధరావత్తు రూ.10,000/- **మ॥ 2-00 గంటలలోపు** చెల్లించవలెను.

అకౌంట్ నెం.	అకౌంట్ పేరు & చిరునామా	స్థూలబరువు
047630100342356	వరికల్లు చిన్న వెంకటేశ్వర్లు, తండ్రి: కాశయ్య, రెంటాల, రెంటచింతల	8.00 గ్రాములు

ముఖ్య నియమ నిబంధనలు : 1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీచేసిన నోటీసుకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చిననూ) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. **2)** ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. **3)** ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు మాత్రమే స్వీకరించబడును. **4)** విజయవంతమైన పాటదారుడు వేలం తేదీ సాయంత్రం 5.00 లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. **5)** నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరి చూసుకోవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు. **6)** ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండగనే వేలంను పాక్షికముగా గానీ పూర్తిగా గాని రద్దు చేయు అధికారము బ్యాంక్‌కు కలదు. **7)** పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికముగా దాఖలు చేయుట తప్పనిసరి. **8)** రిజర్వుధర, ధరావత్తు మరియు ఇతర పూర్తి నియమ నిబంధనల కొరకు ఈ దిగువ బ్రాంచి నందు సంప్రదించగలరు.

తేది: 22.11.2023, ప్రదేశం: రెంటచింతల సం/- బ్రాంచి మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM – 17
(See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION

R.P. No.974 of 2019 in OA No.866 of 2017
Canara Bank, Chandramouli Nagar Branch, Guntur District
Versus
M/s. Vigneswara Cotton Traders & Others

(CD-1) M/s. Vigneswara Cotton Traders, Rep by its Prop Nathala Yadagiri, D.No.125-18-114B, Etukuru Road, Guntur District.
(CD-2) Mr. Bella Nageswara Rao, S/o Ramaiah, F-1, Krishna Sai Nilayam, Opp. Indian Springs Schools, 4th lane, Syamala Nagar, Guntur District
(CD-3) Mr. Thota Srinivasa Rao, S/o Saidulu, D.No.5-5-25/1, Nagarjuna Colony, Sattenapalli.

Whereas in execution of Recovery Certificate dated 14.07.2021 in O.A. No.866/2017 for **Rs.64,93,221/-** with future interest @ 13.20% p.a. compounded with monthly rests from 28.08.2017 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors / Defendants above named, are hereby informed after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES

SCHEDULE-B: Item No.1: All that part and parcel of property situated in Guntur District, Narasaraopeta Registration, Sattenapalli Municipal area, d.no.362-3A, Sattenapalli village, in which plot no.34 measuring site to an extent of 266.66 Sq.yds of vacant residential site bounded by East : Plot no.35 belongs to Thota Srinivasa Rao - 60 ft, South: Plot no.25 site - 40 ft , West: Plot No.33 - 60 ft, North: 20 ft wide road - 40 ft.

Item No.2: All that part and parcel of property situated in Guntur District, Narasaraopeta Registration, Sattenapalli Municipal area, D.No.362-3A, Sattenapalli village, in which plot no.35 measuring site to an extent of 266.66 Sq.yds of vacant residential site bounded by: East : Plot no.36 - 60 ft, South: Plot no.26 site - 40 ft, West: Plot No.34 belongs to Thota Malleswari – 60 ft, North: 20 ft wide road - 40 ft.

Item No.3: All that part and parcel of property situated in Guntur District, Narasaraopeta Registration, Sattenapalli Municipal area, D.No.362-3A, Sattenapalli village, in which plot no.43 measuring site to an extent of 126.66 Sq.yds of vacant residential site bounded by: East : Site belongs to Sikhakolanu Suryanarayana - 60 ft, South: 20 ft wide road - 21 ft, West: Site belongs to Jasti Malleswara Rao - 60 ft, North: Site belongs to Challa Ratnakumari – 17 ft.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 11th October, 2023)

(B.N.S.V.S.K.BANGARRAJU) Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

FORM NO.14
{See Regulation 33(2)}

OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/315/2019 03.10.2023

Canara Bank, Chandramouli Nagar Branch, Guntur District
Versus
M/s Vijayasree Medical Agencies & others

To
(CD-1) M/s Vijayasree Medical Agencies, Rep. by its Prop. Sri. Dhikonda Sivanaga Raja Kumar, D No. 9-11-47/B, Shop No. 4,5 & 6, MV Complex, Somuvari Street, Kothapeta, Guntur District-522001.
(CD-2) Sri. Dhikonda Sivanaga Raja Kumar, D No. 26-39-70/1, 7th Lane, 3rd Cross Road, Chaitanya Nagar, Agraharam, Guntur District-522004.
(CD-3) Mrs. Chanda Malleswari, W/o Sri. Seeta Ramaswamy, Flat No. 205, Kalyan Residency, Near Brodiepet, 14th Cross Road Petrol Bunk, Collectorate Road, Guntur District-522004.
(CD-4) Mrs. Dhikonda Kamala Kumari, W/o Sri. Sivanaga Raja Kumar, D No. 26-39-70/1, 7th Lane, 3rd Cross Road, Chaitanya Nagar, Agraharam, Guntur District-522004.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Vishakhapatnam in **OA/470/2017** an amount of Rs. 1,17,16,540/- (Rupees one crore seventeen lakhs sixteen thousand five hundred and forty only) minus Rs. 27,03,000/- (Rs. 13,99,000/- paid by defendants on various dates viz. Rs. 6,00,000/- on 27.09.2017; Rs. 1,38,000/- on 06.10.2017; Rs. 6,61,000/- on 06.10.2017) and (Rs. 13,04,000/- realized by way of selling OA Schedule-B property under SARFAESI Act, 2002 as per PS Memo dated 28.0532019) along with pendentellite and future interest @ 11.45% p.a. compounded with monthly rests from 16.06.2017 till realization / date of payment and costs of Rs. 1,59,000/- (Rupees one lakh fifty nine thousand only) has become due against you (Jointly and severally /Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on **27/11/2023** at **10:30 a.m.** for further proceedings.
5. In addition to the sum aforesaid you will be liable to pay,
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings;
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

(Given under my hand and the seal of the Tribunal, on this date: 03/10/2023)
(Avasarala Anil), Recovery Officer-I
Debts Recovery Tribunal, Visakhapatnam

విద్యార్థుల సంఖ్యపై గందరగోళం

- ఒక్కోచోట ఒక్కో డేటా
- వెల్లడించని విద్యాశాఖ
- గోప్యత పాటిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్యపై స్పష్టత ఉండటం లేదు. విద్యార్థుల సంఖ్యను బహిర్గతం చేయాల్సిన పాఠశాల విద్యాశాఖ ఒక్కోచోట ఒక్కో విధంగా చెబుతోంది. అధికారికంగా మాత్రం ఎక్కడ పొందుపరచకపోవడంతో విద్యార్థుల సంఖ్యపై గందరగోళం ఏర్పడింది. ప్రతి ఏటా ఆగస్టు 31 నాటికి పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ పూర్తవుతుంది. ఆ తరువాత పాఠశాలల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య, విద్యార్థుల సంఖ్యను యాజమాన్యాల వారీగా పాఠశాల విద్యాశాఖ వెల్లడించాల్సి. ఈ ప్రక్రియ నాలుగేళ్ల క్రితం వరకు నడిచింది. తన అధికారిక వెబ్‌సైట్ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (సిఎస్‌ఇ.ఎపి.జిఓవి.ఇన్) వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మొన్నటి వరకు వెబ్‌సైట్‌లో ఈ వివరాలను పొందుపరచడం లేదు. ఇటీవల 2016-17 నుంచి 2020-21 విద్యాసంవత్సరం వరకు గణాంకాలను మాత్రమే పొందుపరిచింది. 2021-22, 2022-23, 2023-24 (ప్రస్తుతం విద్యాసంవత్సరం) గణాంకాలను ఇప్పటివరకు విడుదల చేయలేదు. ఈ వివరాలపై విద్యాశాఖ గోపత్య పాటిస్తోంది. సమాచార హక్కు చట్టం కింద కోరినా వివరాలను అందించడం లేదు. మరోపక్క విద్యాశాఖ చెబుతున్న గణంకాలు, కేంద్ర విద్యాశాఖ వెబ్‌సైట్ యుడైస్‌ప్లస్‌లో పొందుపరుస్తున్న గణాంకాలకు పొంతన ఉండటం లేదు. 2020-21లో ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల సంఖ్య యుడైస్ ప్లస్ ప్రకారం 45,39,282 మంది ఉంటే పాఠశాల విద్యాశాఖ లెక్కల ప్రకారం మాత్రం 44,57,441 మంది ఉన్నారు. జగనన్న విద్యాకానుక (జెవికె) కిట్లు మాత్రం 42,34,322 మందికి మాత్రమే ఇచ్చినట్లు సమగ్ర శిక్ష చెబుతోంది. 2021-22లో యుడైస్ లెక్కల ప్రకారం 45,89,691 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఈ సంవత్సరం వివరాలను ఇప్పటివరకు విడుదల చేయలేదు. 2022-23 విద్యాసంవత్సరం వివరాలను రాష్ట్ర విద్యాశాఖతోపాటు కేంద్ర విద్యాశాఖ కూడా ప్రకటించలేదు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య 2022-23 విద్యాసంవత్సరంలో తగ్గిపోయిందని గతేడాది పత్రికల్లో వార్తలు వచ్చాయి. దీంతో అప్పటి పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న బి రాజశేఖర్ 2022-23 విద్యాసంవత్సరం వివరాలతో పాటు 2021-22 వివరాలను కూడా వెల్లడించారు. ఆ ప్రకారం 2021-22లో 44,29,356 మంది ఉన్నారని ప్రకటించారు. జెవికె కిట్లు 45,71,051 మందికి ఇచ్చినట్లు సమగ్ర శిక్ష చెబుతోంది. 2022-23 విద్యాసంవత్సరంలో 40,31,239 మంది విద్యార్థులు చదువుతున్నారని కూడా ఇదే సమయంలో రాజశేఖర్ చెప్పారు. కిట్లు మాత్రం 41,03,155 మంది విద్యార్థులకు సరఫరా చేసినట్లు సమగ్ర శిక్ష లెక్కలు చెబుతోంది.

బయో ఎకానమీని ప్రోత్సహిస్తాం

డిసెంబరు 1న జి-20 బాధ్యతలు చేపట్టనున్న బ్రెజిల్

రియో డీ జెనీరో : బయో ఎకానమీని (జీవ ఆర్థిక వ్యవస్థ) ప్రోత్సహించడానికి బ్రెజిల్ చొరవ తీసుకుంటుందని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డసిల్వా తెలిపారు. అలాగే ఆకలి, అసమానతలు, వాతావరణ మార్పు వంటి సమస్యలను ఎదుర్కొనడానికి వర్కింగ్ గ్రూపులను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. డిసెంబరు 1వ తేదిన జి-20 అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్ చేపడుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నిరుపేదలకు లబ్ధి చేకూరే ఫలితాలు సాధించాలని భావిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం కొనసాగుతున్న బహుళపక్ష చొరవలకు కూడా జి20 మద్దతు వుంటుందని అన్నారు. బుధవారం జి-20 నేతల వీడియో సమావేశం సందర్భంగా లూలా మాట్లాడారు. సుస్థిర అభివృద్ధికి సంబంధించిన మూడు పార్శ్వాలను పునరుద్ధరించడం అవసరమని అన్నారు. అలాగే స్థిరమైన అభివృద్ధి కోసం ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన 2030 ఎజెండాను సత్వరగతిన అమలు చేయడం కూడా అవశ్యమన్నారు. జి-20 అధ్యక్షురా లిగా న్యాయమైన ప్రపంచ నిర్మాణం, సుస్థిరమైన భూగోళమన్నది బ్రెజిల్ లక్ష్యంగా వుందని లూలా ప్రకటించారు. 2025లో వాతావరణ మార్పులపై 30వ ఐక్యరాజ్య సమితి సదస్సును బ్రెజిల్ నిర్వహించనుంది. భూగోళం సుస్థిరతకు, ప్రజల భద్రతకు హామీ కల్పించే బృహత్తరమైన వాతావరణ ఎజెండాను తీసుకురావాలన్నది లక్ష్యంగా వుందన్నారు.

CHANGE OF NAME

I, **BODDU SUDHA RANI** Spouse of Army No. 15441253K NK/NA **BODDU RAJESH** R/o Gangadipalem (Vill & Post), Repalle Mandal, Bapatla Dist. Andhra Pradesh. Pin : 522264, Change my Name **BODDU SUDHA RANI** to **PADAMATI SUDHA RANI** vide affidavit dated : 16-11-2023 of Junior Civil Judge Court, Repalle Town & Mandal, Bapatla Dist. Andhra Pradesh.

యువ రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

కర్నూలు జిల్లా ఆదోని మండలంలోని అలసందగుత్తి గ్రామంలో యువ రైతు లడ్డు సోమేష్ (34) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నారు. మృతుడు లడ్డు సోమేష్‌కు 1.50 ఎకరాల పొలం ఉంది. అదనంగా పది ఎకరాలను కౌలుకు చేసుకొని వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించే వారు. గత రెండేళ్లుగా కరువు సంభవించడంతో తీవ్రంగా నష్టపోయారు.

రూ.వేలకు వేలు పెట్టుబడులు పెట్టినా దిగుబడులు రాకపోవడంతో అప్పులు పెరిగాయి. దాదాపు రూ.10 లక్షల అప్పు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల బాధ తాళలేక తన పొలంలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆయనకు భార్య మునేశ్వరి, కుమారుడు విష్ణు, కుమార్తె తులసి ఉన్నారు.

మేఘాలయలో కొనసాగుతున్న అక్రమ ఖనిజ తవ్వకాలు

షిల్లాంగ్ : మేఘాలయలో అక్రమంగా ఖనిజాల తవ్వకాలు, రవాణా కొనసాగుతూనే ఉందని ఆ రాష్ట్ర హైకోర్టుకు ప్రత్యేక ప్యానెల్ సమర్పించిన మధ్యంతర నివేదికలో పేర్కొంది.

మేఘాలయలో అక్రమ మైనింగ్‌ను నిషేధిస్తూ సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యూనల్ (ఎన్‌జిటి) ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేయడానికి 2022 ఏప్రిల్‌లో హైకోర్టు రిటైర్డ్ జడ్జి బిపి కటాకీ అధ్యతన ప్రత్యేక ప్యానెల్‌ను హైకోర్టు నియమించింది. ఈ నెల 22న హైకోర్టుకు ప్యానెల్ తన మధ్యంతర నివేదికను అందచేసింది. రాష్ట్రంలో మైనింగ్ అక్రమ రవాణాలో ఎలాంటి తగ్గుదల లేదని నివేదికలో స్పష్టం చేసింది. రాష్ట్రంలో అక్రమ మైనింగ్, బొగ్గు రవాణాను అరికట్టామని ప్రభుత్వం చేసిన వాదనను తప్పుపట్టింది. ఈస్ట్ జైంతియా హిల్స్‌తో పాటు రాష్ట్రంలో ఇతర జిల్లాల్లోని బొగ్గు గనుల ప్రాంతాలను సందర్శించిన తరువాత కమిటీ ఈ నివేదికను రూపొందించింది. అలాగే, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో అక్రమంగా ఉన్న బొగ్గు నిల్వలను కూడా కమిటీ నివేదికలో ప్రస్తావించింది.

ఔషధ ఉత్పత్తులు ఆపేయండి

76 కంపెనీలకు సిడిఎస్‌సిఒ ఆదేశాలు

న్యూఢిల్లీ : కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సిడిఎస్‌సిఒ) దేశవ్యాప్తంగా 237 తనిఖీలు నిర్వహించింది. వాటిలో 179 ఔషధ తయారీ కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. నాణ్యతా ప్రమాణాలు పాటించని 76 కంపెనీలను తక్షణమే ఉత్పత్తులు నిలిపివేయాలని ఆదేశించింది. పదిహేను కంపెనీల లైసెన్సుల్ని రద్దు చేసింది. ఎకనమిక్స్ టైమ్స్ పత్రిక తెలిపిన సమాచారం ప్రకారం గత డిసెంబర్ నుండి జరిగిన తనిఖీల సందర్భంగా 76 కంపెనీలు ఉత్పత్తికి సంబంధించిన నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని తేలింది. తనిఖీ చేసిన కంపెనీల నుండి సేకరించిన నమూనాల్లో 15% నమూనాల్లో నాణ్యతాలోపం కన్పించింది. దీంతో క్రమశిక్షణా చర్యలు తప్పవంటూ 35 కంపెనీలకు హెచ్చరిక నోటీసులు పంపారు. సిడిఎస్‌సిఒ ప్రస్తుతం నాలుగో దశ తనిఖీలు జరుపుతోంది. ఇందులో భాగంగా 51 ఫార్మా కంపెనీల్లో తనిఖీలు చేశారు. ఆయా రాష్ట్రాలకు చెందిన డ్రగ్ ఇన్స్‌పెక్టర్లతో కలిసి తనిఖీలు నిర్వహిస్తున్నారు. మన దేశంలో తయారవుతున్న దగ్గు మందులు తాగి జాంబియాలో 60 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఔషధ కంపెనీల్లో తనిఖీలు జరుపుతున్నారు. జూలై నుండి 72 టెస్టింగ్ ల్యాబ్స్‌ను తనిఖీ చేశారు. వీటిలో 39 ల్యాబ్స్‌కు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. పరీక్షలు నిలిపివేయాలంటూ తొమ్మిది కేంద్రాలను ఆదేశించారు. ఐదు ల్యాబ్స్‌కు హెచ్చరిక లేఖలు పంపారు. మొత్తంమీద 218 సంస్థలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఉత్పత్తి నిలిపివేయాలని 76 సంస్థలను ఆదేశించారు. 15 సంస్థల లైసెన్సులు రద్దయ్యాయి. 40 సంస్థలకు హెచ్చరిక లేఖలు అందాయి.

'ఇండియా'లోకి విబిఎ నేత ప్రకాష్ అంబేద్కర్

పుణే : కేంద్రంలో, రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలను ఓడించేందుకు ఏర్పాటైన ప్రతిపక్షాల ఐక్య వేదిక ' ఇండియా' ఫోరంలోకి వంచిత్ బహుజన్ అఘాడి (విబిఎ) కూడా చేరే అవకాశం కనిపిస్తుంది. ఈ నెల 25న ముంబయిలో జరిగే 'సంవిధాన్ సమ్మాన్ మహాసభ'కు హాజరు కావాలని కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీని విబిఎ నాయకులు, బాబాసాహేబ్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్ ఆహ్వానించారు. దీంతో ప్రతిపక్ష పార్టీల కూటమి ఇండియా ఫోరంలోకి విబిఎ కూడా చేరుతుందనే విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన సందర్భానికి గుర్తుగా ప్రతీ ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. దీనికి ఒక రోజు ముందుగా 'సంవిధాన్ సమ్మాన్ మహాసభ'ను నిర్వహిస్తున్నట్లు ప్రకాశ్ అంబేద్కర్ తెలిపారు. అలాగే.. 1998లో కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సోనియా గాంధీ బాధ్యతలు చేపట్టినప్పుడు కొంత మంది నాయకులు (ఎన్‌సిపి అధినేత శరద్‌పవార్‌ను ఉద్దేశిస్తూ..) అనుమానం వ్యక్తం చేశారని, కానీ అప్పుడు భరిపా బహుజన్ మహాసంఘ్ (గతంలో విబిఎ పేరు) సోనియాగాంధీకి మద్దతు ఇచ్చిందని ప్రకాశ్ అంబేద్కర్ గుర్తు చేశారు.

అమెరికాలో అక్రమ భారతీయ వలసవాదులు

2021లో 7.25 లక్షలకు చేరిన సంఖ్య

వాషింగ్టన్ : అమెరికాలో మన దేశానికి చెందిన 7.25 లక్షల మంది అక్రమంగా నివసిస్తున్నారు. ప్యూ రిసెర్చ్ కేంద్రం తాజా అంచనాల ప్రకారం మెక్సికో, ఎల్ సాల్వడార్ తర్వాత భారత్ నుండే అధిక సంఖ్యలో వచ్చిన వలసవాదులు అమెరికాలో అక్రమంగా నివాసం ఏర్పాటు చేసుకున్నారు. 2021 నాటికి అమెరికాలో ఎలాంటి అనుమతులు లేకుండా 10.5 మిలియన్ల మంది వలసవాదులు నివసించారు. అమెరికా జనాభాలో వీరు 3%గా ఉన్నారు. విదేశాల్లో జన్మించిన వారిలో 22% మంది వివిధ కారణాలతో అమెరికాలోనే ఉంటున్నారు. 2007-2021 మధ్యకాలంలో ప్రపంచంలోని దాదాపు అన్ని ప్రాంతాల నుండి అమెరికాకు వలస వచ్చిన వారి సంఖ్య పెరిగింది. వారిలో చాలా మంది గడువు తీరిన తర్వాత కూడా ఇక్కడే అక్రమంగా ఉండిపోయారు. సెంట్రల్ అమెరికా నుండి 2.4 లక్షల మంది, దక్షిణ, తూర్పు ఆసియా నుండి 1.8 లక్షల మంది అమెరికా వచ్చి చట్టవిరుద్ధంగా నివసించారు. 2021 నాటికి మెక్సికో నుండి వలస వచ్చిన 4.1 మిలియన్ల మందిది కూడా ఇదే దారి. ఎల్ సాల్వడార్ నుండి ఎనిమిది లక్షల మంది, భారత్ నుండి 7.25 లక్షల మంది అమెరికాకు వచ్చి అక్రమంగా నివాసం ఏర్పాటు చేసుకున్నారు. 2017-21 మధ్యకాలంలో భారత్, బ్రెజిల్, కెనడా, సోవియట్ యూనియన్ పూర్వ దేశాలకు చెందిన వారు అధిక సంఖ్యలో అమెరికాకు వచ్చి చట్టవిరుద్ధంగా నివసించారు. వలసవాదులు కాలిఫోర్నియా, టెక్సాస్, ఫ్లోరిడా, న్యూయార్క్, న్యూజెర్సీ, ఇల్లినాయిస్ రాష్ట్రాల్లో అధిక సంఖ్యలో అక్రమంగా నివాసం ఏర్పాటు చేసుకున్నారు. గ్వాటెమాలా, హోండురస్ నుండి కూడా అక్రమ వలసదారుల సంఖ్య గణనీయంగానే ఉంది. అమెరికా సమీపంలో ఉన్న సెంట్రల్ అమెరికా, కరేబియన్ ప్రాంతం, దక్షిణ అమెరికా, ఆసియా, యూరప్, సబ్-సహారా ఆఫ్రికా నుండి కూడా అక్రమ వలసలు కొనసాగుతున్నాయి. కాగా చట్టబద్ధంగా వలస వచ్చే వారి సంఖ్య కూడా 80 లక్షలకు (29%) పైగా పెరిగింది.

అప్పటి నా బదిలీ దురుద్దేశపూరితం

మాజీ సిజెఐపై అలహాబాద్ హైకోర్టు సిజె ఆరోపణ

అలహాబాద్ : అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రితింకర్ దివాకర్ సంచలన ఆరోపణలు చేశారు. భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా తనను వేధించాలనే దురుద్దేశంతోనే 2018లో ఛత్తీస్‌గఢ్ హైకోర్టు నుండి బదిలీ చేశారని తెలిపారు. పదవీవిరమణ చివరి రోజున బుధవారం జరిగిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'అందరి సంతృప్తి మేరకు నేను ఛత్తీస్‌గఢ్ హైకోర్టులో 2018 అక్టోబర్ వరకూ న్యాయమూర్తిగా పనిచేశాను. ఆ సమయంలో హఠాత్తుగా కొన్ని ఘటనలు జరిగాయి. అప్పటి భారత ప్రధాన న్యాయమూర్తి దీపక్ మిశ్రా నా మీద అధిక విశ్వాసం (వ్యంగ్యంగా) చూపారు. ఎందుకో నాకు ఇప్పటికీ తెలియదు. ఆయన నన్ను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. 2018 అక్టోబర్ 3న నేను బాధ్యతలు స్వీకరించాను. నన్ను వేధించే ఉద్దేశంతోనే నాకు బదిలీ ఆదేశాలు జారీ చేశారని అనుకుంటున్నాను' అని చెప్పారు. అయితే ఎందుకు వేధించాలని అనుకున్నారో, ఆ దురుద్దేశమేమిటో దివాకర్ వెల్లడించలేదు. అయితే ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియం తనను అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేసిందని అంటూ అందుకు దివాకర్ ధన్యవాదాలు తెలిపారు.

Chola Enter a better life

చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్
కార్పోరేట్ ఆఫీసు: చోలా క్రెస్ట్, సూపర్ బి, సి54 మరియు సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూల్స్) మరియు సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") యొక్క నిబంధనల క్రింద

కింద సంతకం చేసిన **చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క ఆధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) చట్టంలోని సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను అమలు చేసూ, నిబంధన 3తో చదివిన సెక్షన్ కింద డిమాండ్ నోటీసు(లు) జారీ చేయబడింది. చట్టంలోని 13 (2) పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు (ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు)ని పిలవడం జరిగింది. రుణగ్రహీత (లు) డిమాండ్ నోటీసు (ల) సేవలను తప్పించుకుంటున్నారని/ నివారిస్తున్నారని దిగువ సంతకం చేసిన వారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. కాబట్టి నిబంధనల ప్రకారం అనుబంధం చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ ప్రభావితమవుతుంది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ దిగువన సంగ్రహించబడ్డాయి.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	రుణం మొత్తం	డిమాండ్ నోటీసు తేది మరియు బాకీపడిన మొత్తం	సెక్యూర్డ్ అసెట్/ ఆస్తి యొక్క వివరాలు
1.	రుణ ఖాతా నెం. HL10GUT000050925 **1) శ్రీమతి. బత్తినేని పద్మ** (లేట్ శ్రీ సతీష్ బత్తినేని యొక్క తల్లి మరియు చట్టపరమైన వారుసులు అలాగే సహ దరఖాస్తుదారు) **2. శ్రీ.బత్తినేని అప్పారావు,** (లేట్ శ్రీ.సతీష్ బత్తినేని యొక్క తండ్రి మరియు చట్టపరమైన వారసులు గా పేర్కొనబడ్డారు), **ఇరువురి నివాసం :** డో.నం.3-60 మల్లాది, రామాలయం వద్ద, అమరావతి, ఆంధ్రప్రదేశ్-522020. **ఇక్కడ కూడా :** డో.నం.21-5/డో.నం.3-60, మూల్యాంకనం నం.460, గాంధీ బొమ్మ సెంటర్, రామాలయం వద్ద, మల్లాది గ్రామం, అమరావతి మండలం ఎన్ఎ మల్లాది గ్రామం అమరావతి ఆంధ్రప్రదేశ్ గుంటూరు-522020.	Rs. 20,00,000/-	20.11.2023 **రూ.21,41,004/-** (ఇరవై ఒక లక్షల నలభై ఒక వేల నాలుగు రూపాయలు మాత్రమే) **14.11.2023** నాటికి.	పల్నాడు రెవెన్యూ జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి ఉపజిల్లా, అమరావతి మండలం, మల్లాది గ్రామ పంచాయతీ ఏరియా, మల్లాది గ్రామం గ్రామ కంఠం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ భాగం మరియు పార్శిల్ డో.నం.21-5 సైట్ విస్తీర్ణం 195 చ.గ.లు. తో ఆర్.సి.సి. ఇంటి తో గ్రౌండ్ ఫ్లోర్ లో ప్లింత్ ఏరియా 1320 చ.అ.లు. మరియు ఒకటవ అంతస్తులో ప్లింత్ ఏరియా 1320 చ.అ.లు. రెండవ అంతస్తులో ప్లింత్ ఏరియా 1320 చ.అ.లు. మరియు మూడవ అంతస్తులో ప్లింత్ ఏరియా 966 చ.అ.లు. బేరింగ్ డో.నం.3-60, మూల్యాంకనం నం.460 తో దానిపై అన్నీ ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు, **హద్దులు : తూర్పు :** బత్తినేని అప్పారావు ద్వారా విడువబడిన పాసేజ్, **దక్షిణం:** బత్తినేని అప్పారావు ద్వారా విడువబడిన పాసేజ్, **పడమర :** పంచాయతీ బజార్, **ఉత్తరం:** బత్తినేని నరసింహారావు ఇల్లు.

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు (లు)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చులు మరియు ఖర్చులతోపాటు అందులో పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లింపు యొక్క సాక్షాత్కార తేదీ వరకు చెల్లించాలని దీని ద్వారా సూచించారు. చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సురక్షిత రుణదా అని మరియు రుణగ్రహీత (లు) పొందే రుణ సదుపాయం స్థిరాస్తి/ ఆస్తులు తనఖాగా ఉంచిన సురక్షి ఆస్తి (లు)కి వ్యతిరేకంగా సురక్షి రుణం అని రుణగ్రహీత (లు) గమనించవచ్చు. రుణగ్రహీతలు నిర్ణీ గడువులోగా తమ బాధ్యతలను పూర్తి చేయడంలో విఫలమైతే, సురక్షితమైన ఆస్తులు (లు) స్వాధీనం చేసుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13 (4) ప్రకారం అన్ని హక్కులను వినియోగించుకోడానికి సురక్షి రుణదాకు అర్హత ఉంటుంది. విక్రయం ద్వారా చట్టం మరియు దాని క్రింద ఉన్న నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా మరియు ద్వారా వాటిని బదిలీ చేయడానికి మాత్రమే పరిమితం కాకుండా. సురక్షిత రుణదాతకు అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షి ఆస్తులు(లు) అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం ఉంది. సురక్షిత ఆస్తుల (ల) విక్రయం ర్వా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందటానికి ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉంది. ఈ పరిహారం అదనంగా మరియు ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు స్వతంత్రంగా ఉంటుంది.

అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) కి, సురక్షిత ఆస్తులను మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానిస్తున్నారు. దీని ద్వారా రుణగ్రహీత (లు) సురక్షిత ఆస్తి (ల)ను పాడు చేయడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఏదైనా సురక్షి ఆస్తి(ల) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా బదిలీ చేయడం నుండి నిరోధించబడింది/నిషేధించబడింది సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత (లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి సేకరించుకోవచ్చును.

సం/-
అధీకృత అధికారి
ప్రదేశం: నరసరావుపేట, ఆంధ్రప్రదేశ్
తేది: 20.11.2023
చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. తరపున

सत्यमेव जयते

భారత రాజపత్రం
అసాధారణం
భాగం-II, సెక్షన్ 3, సబ్-సెక్షన్ (ii)
భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
న్యూఢిల్లీ, ఆగస్టు 21, 2023

నోటిఫికేషన్

జాతీయ రహదారుల చట్టము 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3A యొక్క సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు జిల్లాలోని జాతీయ రహదారి-5 (కొత్తNH-16) ఆరు లేనింగ్ ఇప్పటికే ఉన్నటువంటి నాలుగు లేనింగ్ రోడ్డు కలపర్రు (డిజైన్ కి.మీ.1050.680) నుండి చిన్న అవుటుపల్లి (డిజైన్ కిమీ.1076.480) వరకు ఆరు లేన్ హనుమాన్ జంక్షన్ బైపాస్‌ను కలుపుకొని (ఇప్పటికే ఉన్నటువంటి కి.మీ.1055.680 నుండి 1060.800 (డిజైన్ చైనేజ్. 0.000 నుండి చైనేజ్.6.720 వరకు), మొత్తం డిజైన్ పొడవు కి.మీ.27.400)" భూమి (స్ట్రెచ్‌లోని జాతీయ రహదారి నెం. 16 (వెడల్పు, చేయుట/ ఆరు లేనింగ్ మొ॥) నిర్వహణ, మేనేజ్‌మెంట్, ఆపరేషన్ కోసం దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజోపయోగార్థం భూసేకరణ చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తూ తమ ఉత్తర్వులు S.O.No.3729(E) క్రింద సదరు నోటిఫికేషన్ జారీ చేయడమైనది.

ఈ భూమికి సంబంధించిన ఆసక్తిగల వ్యక్తికి, భూమిని పై విధముగా ఉపయోగించుటకు ఏదైన అభ్యంతరాలు ఉన్నట్లయితే సదరు సెక్షన్ 3 సి యొక్క సబ్ సెక్షన్ (1) ప్రకారము ఈ నోటిఫికేషన్ అధికారిక గెజిట్‌లో ప్రకటించిన తేది నుండి 21 రోజులలోగా తమ అభ్యంతరాలను తెలుపవలెను.

అట్టి అభ్యంతరాలను కాంపిటెంట్ అథారిటీ రెవెన్యూ డివిజనల్ అధికారి, ఏలూరు వారికి లిఖిత పూర్వకముగా తగు ఆధారములతో సమర్పించవలెను. సదరు ఆధారములు సమర్పించిన మీదట, కాంపిటెంట్ అథారిటీ వారు సదరు అభ్యంతరములు తెలిపినవారికి స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని సదరు అభ్యంతరాలను ఆమోదించుటకు లేదా నిరాకరించుటకు గాని తెలియజేస్తూ కాంపిటెంట్ అథారిటీ వారు ఉత్తర్వులు జారీ చేయుదురు.

సదరు చట్టంలోని 3సి సబ్ సెక్షన్ (2) ననుసరించి కాంపిటెంట్ అథారిటీ వారిచే జారీ చేయబడిన ఉత్తర్వులు తుది యగును. ఆసక్తిగల వారు ఈ నోటిఫికేషన్‌లో పొందుపరచిన భూములు, ప్లాన్లు మరియు తత్సంబందిత వివరములు సదరు కాంపిటెంట్ అథారిటీ వారి కార్యాలయం వద్ద తనిఖీ చేసుకొనుటకు లభ్యమగును.

సవరణ
న్యూఢిల్లీ, నవంబర్ 8, 2023

S.O.No.4866(E) జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3A లోని సబ్-సెక్షన్ (1) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగిస్తు కేంద్ర ప్రభుత్వం రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ S.O.No.3729(E), తేది 21 ఆగస్టు, 2023న ఈ క్రింది సవరణను చేసినది మరియు ఎక్స్ట్రార్డనరీ గెజిట్ తేది : 22 ఆగస్టు, 2023 పార్ట్-II సెక్షన్-3, సబ్-సెక్షన్ (ii) క్రింద ప్రచురించబడినది.

షెడ్యూల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, జాతీయ రహదారి నం. 16, పాకేజ్ -II ; ఆరు లేనింగ్ ఇప్పటికే ఉన్నటువంటి నాలుగు లేనింగ్ రోడ్డు కలపర్రు (డిజైన్ కి.మీ.1050.680) నుండి చిన్న అవుటుపల్లి (డిజైన్ కి.మీ.1076.480) వరకు ఆరు లేన్ హనుమాన్ జంక్షన్ (ఇప్పటికే ఉన్నటువంటి కి.మీ.1055.680 నుండి 1060.800) (డిజైన్ Ch. 0.000 నుండి Ch.6.720), (మొత్తం డిజైన్ పొడవు కి.మీ. 27.400)" భూ సేకరణ నిమిత్తం ప్రతిపాదించబడిన భూముల యొక్క సంక్షిప్త వివరణ, కట్టడములు గలవి మరియు కట్టడములు లేనివి.

జిల్లా: ఏలూరు
ప్రచురణ తేదీ 21.08.2023
[ఎఫ్.నం.NHAI/15021/6-లేన్/బిఒటి/2008/Tech/జిఎం(CK-I)/3ఎ Corr.]

సహాయకులకు, కార్యదర్శులకు ఐడి ఇవ్వడం కుదరదు

- లోక్‌సభ నిబంధనల్లో మార్పులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటు సభ్యులు (ఎంపీలు) ఇక నుంచి తమకు కేటాయించిన సంసద్ పోర్టల్, యాప్ సంబంధిత లాగిన్ వివరాలను వ్యక్తిగత సహాయకులు, లేదా కార్యదర్శులతో పంచుకోవడానికి వీలుండదు. ఈ మేరకు లోక్‌సభ నియమావళి పత్రంలో పలు మార్పులు చేశారు. దీంతో డిజిటల్ సంసద్ పోర్టల్, యాప్‌ను యాక్సెస్ చేయడానికి ఎంపీలు మినహా, వారికి సంబంధించినవారెవ్వరికీ వీలు ఉండదు. సభ్యులు రాతపూర్వకంగా అడిగిన ప్రశ్నలకు సభలో సమాధానమిచ్చేవరకు సదరు ప్రశ్నల వివరాలు బయటకు రాకూడదని కూడా నిబంధనలు సవరించారు. పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగేందుకు డబ్బులు తీసుకున్నారని, ఓ వ్యాపారవేత్తకు లోక్‌సభ వెబ్‌సైట్ లాగిన్ యాక్సెస్ కూడా ఇచ్చారంటూ తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాపై తీవ్రస్థాయిలో ఆరోపణలు రావడం, ఆమెపై సస్పెన్షన్ విధించాలని పార్లమెంటరీ ఎథిక్స్ కమిటీ ప్రతిపాదించడం వంటి పరిణామాల నేపథ్యంలో లోక్‌సభ నియమావళిపత్రంలో మార్పులు, చేర్పులు చోటుచేసుకోవడం గమనార్హం.

డీప్‌ఫేక్‌లు సృష్టిస్తే పెనాల్టీ !

- కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ : అత్యాధునిక ఆర్టిఫిసియల్ ఇంటిలిజెన్సి (ఎఐ) సాంకేతికతను ఉపయోగించి ప్రముఖులను పోలినట్లు ఆన్‌లైన్‌లో డీప్‌ఫేక్ దృశ్యాలను సృష్టిస్తున్న ఉదంతాలు పెరుగుతున్న నేపథ్యంలో దీనిపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. డీప్‌ఫేక్‌లకు పాల్పడితే అలాంటి చర్యలకు పాల్పడినవారికి భారీగా జరిమానా విధించే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు కేంద్ర ఐటిశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. డీప్‌ఫెక్ వీడియోలను సృష్టించే వారికి, ఆ వీడియోల వ్యాప్తికి కారణమయ్యే సామాజిక మాధ్యమాలకు భారీ జరిమానా విధించే యోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఉన్నతాధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. దీనిపై సామాజిక మాధ్యమ సంస్థలు, నాస్కామ్, కృత్రిమ మేధపై పనిచేసే నిపుణులతో చర్చించినట్లు అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. 'సామాజిక మాధ్యమ సంస్థలతో జరిగిన సమావేశంలో నాలుగు అంశాలపై కీలకంగా చర్చించాం. డీప్‌ఫేక్‌లను గుర్తించడం, వాటి వ్యాప్తిని అరికట్టడం, వాటిని నివేదించడం, అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చలు జరిపాం. త్వరలో కొత్త నిబంధనలు తీసుకొస్తాం' అని ఆయన తెలిపారు.

రాజస్థాన్‌లో గురువారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తున్న సీతారాం ఏచూరి.. సిపిఎం అభ్యర్థుల తరపున పలు సభల్లో ఆయన ప్రసంగించారు

సికార్‌లో ఎర్రజెండా రెపరెపలు

- పేమారామ్‌కు విశేష ఆదరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజస్థాన్‌లోని సికార్ జిల్లాలో ధోడ్ శాసనసభ స్థానం నుంచి సిపిఎం తరపున పోటీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పేమారామ్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. ఇక్కడ పవర్ ప్లాంట్ నిర్మాణం ప్రధాన ఎన్నికల అంశంగా ఉంది. బయో-వ్యర్థాల నుండి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే లక్ష్యంతో పవర్ ప్లాంట్‌కు ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎడిబి) నిధులు సమకూరుస్తుంది. ఇది పెద్ద ఎత్తున పర్యావరణ కాలుష్యానికి, పంట విధ్వంసానికి దారి తీస్తుందని ధోడ్‌లో ఆందోళనలు చేస్తున్నారు. గత మూడు నెలలుగా పేమారామ్ ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగుతోంది. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ధోడ్ మాజీ ఎమ్మెల్యే అమ్రారామ్ కూడా ఆందోళనలో ముందున్నారు. సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రతో పవర్ ప్లాంట్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. పేమారామ్‌ను ధోడ్‌కు రక్షకుడిగా స్థానిక ప్రజానీకం కొనియాడుతున్నారు.

రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన ధోడ్‌లో సిపిఎం అభ్యర్థిగా పేమారామ్ బరిలో నిలిచారు. సిపిఎం వరుసగా నాలుగుసార్లు గెలిచిన నియోజకవర్గం ధోడ్. అమ్రారామ్ మూడుసార్లు గెలిచారు. 2008లో రిజర్వ్‌డ్ నియోజకవర్గంగా మారిన తర్వాత ధోడ్ ప్రజలు

పేమారామ్‌ను ఎన్నుకున్నారు. 2013, 2018లో పేమారామ్ రెండో స్థానంలో నిలిచారు. 2013లో బిజెపి, గత ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది.

పేమారామ్‌పై ధోడ్ ప్రజలకు ఉన్న ప్రేమ ఎన్నికల ర్యాలీల్లో ప్రతిబింబిస్తోంది. ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో జనం వేలాదిగా తరలివచ్చి ర్యాలీల్లో భాగస్వాములవుతున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.

2013లో గెలుపొందిన గోర్ధన్ వర్మ బిజెపి అభ్యర్థిగా మూడోసారి బరిలోకి నిలిచారు. కాంగ్రెస్‌కు చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యే పర్శరామ్ మొరాడియాకు ఈసారి టిక్కెట్ దక్కలేదు. ఆయన కుమారుడు మహేశ్ మొరాడియా కూడా టిక్కెట్ ఇవ్వలేదు. ఉపాధ్యాయుడిగా పనిచేసిన జగదీష్ ధనోడియా కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. సరైన అభ్యర్థి దొరకకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగిన ధనోడియాను కాంగ్రెస్ తన అభ్యర్థిగా చేసింది. ఈ నేపథ్యంలో పేమారామ్ విజయం ఖాయమని స్థానికులు తెలిపారు.

ధోడ్‌లో ఎర్రజెండా ఎగురేస్తాం : పేమారామ్

ధోడ్ నియోజకవర్గంలో తిరిగి ఎర్రజెండా రెపరెపలాడుతుందని పేమారామ్ తెలిపారు. ఇక్కడ సిపిఎంను గెలిపించేందుకు పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఇప్పటికే సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న ఆయన 'ప్రజాశక్తి' ప్రతినిధితో మాట్లాడుతూ 'గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలు పరీక్ష పెట్టారు. ఫలితంగా నిరాశే ఎదురైంది. సిట్టింగ్ ఎమ్మెల్యేకు సీటు కూడా ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ఉంది" అని తెలిపారు. 'పర్యావరణాన్ని దెబ్బతీసే పవర్ ప్లాంట్‌కు వ్యతిరేకంగా పోరాడింది సిపిఎం మాత్రమే. కాంగ్రెస్, బీజేపీలు పాల్గొలేదు. ఈ విషయాలన్నీ ఓటర్లకు బాగా తెలుసు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ నుంచి ఎక్కువ మంది కార్యకర్తలు సిపిఎంలోకి వస్తున్నారు. ఈ దఫా ఎర్రజెండాదే విజయం' అని పేమారామ్ అన్నారు.

రాజస్థాన్‌లో ముగిసిన ప్రచారం.. రేపు పోలింగ్

జైపూర్: రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు గురువారం సాయంత్రంతో ప్రచారం ముగిసింది. శుక్రవారం ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ జరిగే ఈ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. డిసెంబరు 3న ఫలితాలు వెల్లడించనున్నారు. రాష్ట్రంలో మొత్తం 200 నియోజకవర్గాలు ఉండగా.. ప్రస్తుతం 199 స్థానాలకు ఒకేరోజు పోలింగ్ జరగనుంది. కరణ్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్ సింగ్ కనూర్ ఆకస్మిక మరణంతో ఆ నియోజకవర్గంలో పోలింగ్ వాయిదా పడింది. 199 స్థానాల్లో మొత్తం 5,25,38,105 మంది మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. కాగా, ప్రచారానికి గురువారం సాయంత్రం 6.గంటలతో గడవు ముగిసిందని ఆ రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ప్రవీణ్ గుప్తా తెలిపారు. గత ఎన్నికల సమయంలో సాయంత్రం 5గంటల వరకే ప్రచారాన్ని అనుమతించామని, ఈసారి అదనంగా ఒక గంట పెంచామన్నారు.

మళ్లీ నిలిచిన వెలికితీత

- 'ఉత్తరకాశీ' టన్నెల్ ఘటన • సొరంగంలోనే 41 మంది కార్మికులు

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో టన్నెల్ కూలిపోయిన ప్రమాదం నుంచి కార్మికులను వెలికితీతకు మళ్లీ నిలిచిపోయింది. డ్రిల్లింగ్ కోసం ఉపయోగిస్తున్న పరికరంలో సమస్యలు తలెత్తడంతో వెలికితీతకు ఆటంకం కలిగిందని, దీంతో వెలికితీత తాత్కాలికంగా ఆగిపోయిందని గురువారం సాయంత్రం అధికారులు తెలిపారు. అయితే కొన్ని గంటల్లో కానీ, శుక్రవారం కానీ కార్మికులను బయటకు తీసుకుని వస్తామని తెలిపారు.

వెలికితీత కార్యక్రమాలు తుది దశకు చేరుకున్నాయని బుధవారం అధికారులు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో సొరంగంలో చికుకున్న 41 మంది కార్మికులు గురువారం బయటకు వస్తారని అంతా ఎదురుచూశారు. అయితే డ్రిల్లింగ్ యంత్రంలో సమస్యలు తలెత్తడంతో అంతా నిరాశ చెందారు. కార్మికులను బయటకు తీసుకుని రావడానికి ఇంకా 10 మీటర్ల దూరం మాత్రమే తవ్వవలసి ఉందని అధికారులు చెబుతున్నారు. ఉత్తరాఖండ్‌లో ఉత్తరకాశీ జిల్లాలో ఈ నెల 12న నిర్మాణంలో ఉన్న సొరంగం కూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ సొరంగంలో 41 మంది కార్మికులు వరసగా 11 రోజుల పాటు చికుకుని ఉన్నారు. వీరికి ఆహారం, నీరు, ఆక్సిజన్, ఔషధాలను పైప్ ద్వారా పంపిస్తున్నారు.

మోడీపై వివాదాస్పద వ్యాఖ్యలు

- రాహుల్‌గాంధీకి ఇసి నోటీసులు

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఉద్దేశిస్తూ 'జేబు దొంగ', 'అపశకుని' వంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీకి భారత ఎన్నికల కమిషన్ గురువారం నోటీసులు జారీ చేసింది. ప్రధానమంత్రి మోడీపై వ్యాఖ్యలు చేసినందుకు కమిషన్ ఎందుకు చర్యలు తీసుకోకూడదో ఈ నెల 25 సాయంత్రం 6 గంటల్లోపు వివరణ ఇవ్వాలని రాహుల్‌ను ఇసి ఆదేశించింది. ఇటీవల రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్‌గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల ధనాన్ని జేబుదొంగ మాదిరిగా ప్రధాని మోడీ లూటీ చేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌కు మోడీ హాజరుకావడంతోనే భారత్ ఓడిపోయిందని, మోడీ ఒక 'అపశకుని' అని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బుధవారం కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవ్య నేతృత్వంలోని బిజెపి ప్రతినిధి బృందం ఇసికి ఫిర్యాదు చేసింది. రాహుల్ వ్యాఖ్యలు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించడమేని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరింది. కాగా, వార్తా పత్రికల్లో మభ్యపెట్టే రాజకీయ ప్రకటనలు జారీ చేస్తున్నారనే ఆరోపణలపై రాజస్థాన్ పిసిసి అధ్యక్షులు గోవింద్ సింగ్ దోతస్రాకు బుధవారం ఇసి నోటీసులు జారీ చేసింది. ప్రధాని మోడీపై ఆరోపణల విషయంలో గతవారంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రాకు కూడా ఇసి నోటీసులు జారీ చేసింది.

ఐక్య వేదిక పోస్టర్ ఆవిష్కరిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

బిజెపిని తిరస్కరిద్దాం.. విద్యను కాపాడుకుందాం

న్యూఢిల్లీ : బిజెపిని, జాతీయ విద్యా విధానాన్ని (ఎన్ఇపి)ని తిరస్కరిద్దాం..విద్యా, ఉపాధి రంగాలను కాపాడుకుందాం అనే నినాదంతో భారత ఐక్య విద్యార్థి (యునైటెడ్ స్టూడెంట్స్ ఆఫ్ ఇండియా - యుఎస్ఐ) ఏర్పాటైంది. విద్యా, ఉపాధి రంగాల్లో హిందూత్వ అజెండాతో కేంద్ర ప్రభుత్వం అమల్జేస్తున్న వినాశకర విధానాలపై పోరాడేందుకు 15 విద్యార్థి సంఘాలతో కలిసి ఈ వేదిక ఏర్పాటు చేసినట్లు భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) తెలిపింది. 'విద్యను పరిరక్షించుకుందాం..ఎన్ఇపిని తిరస్కరిద్దాం..బిజెపిని తరిమికొడదాం' నినాదంతో యుఎస్ఐ పోరాడనుందని పేర్కొంది. దేశం నలుమూలల్లో వివిధ రూపాల్లో ఆందోళనలను చేపట్టిన తర్వాత వచ్చే ఏడాది జనవరి 12న ఢిల్లీలో పార్లమెంట్ మార్చ్ చేపట్టనున్నట్లు ఎస్ఎఫ్ఐ తెలిపింది. అలాగే వచ్చే ఏడాది ఫిబ్రవరి 1న చెన్నయ్‌లో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు పేర్కొంది.

రాజౌరీలో ఎన్‌కౌంటర్

- పాక్ ఉగ్రవాది హతం

శ్రీనగర్ : జమ్మూ-కశ్మీర్‌లోని రాజౌరి జిల్లాలో వరుసగా రెండో రోజూ ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఇదే ప్రాంతంలో బుధవారం జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు సైనికులు వీరమరణం చెందిన విషయం తెలిసిందే. కాగా గురువారం కూడా ఎదురుకాల్పులు కొనసాగాయి. ఎన్‌కౌంటర్‌లో పాకిస్తాన్‌కు చెందిన ఓ కీలక ఉగ్రవాది హతమైనట్లు సైనికాధికారులు తెలిపారు. లష్కరే తోయిబాలో ఉన్నతస్థాయి నేతగా ఉన్న అతనికి పాకిస్థాన్‌లో ఒక క్వారీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. పాక్-ఆఫ్గాన్ సరిహద్దుల్లో అతడు ఉగ్రవాద శిక్షణ పొందాడని, ఏడాది కాలంగా తన బృందంతో కలిసి రాజౌరీ-పూంచ్‌లో ఉగ్ర కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడని అధికారులు తెలిపారు. రాజౌరీలోని కాలాకోట్ అడవుల్లో భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య బుధవారం జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు కెప్టెన్లు, ఒక హవల్దార్, ఒక జవాను వీరమరణం పొందారు. మరో మేజర్, జవాను గాయపడ్డారు. బాజిమాల్ ప్రాంతంలో నక్కిన ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు సైనిక, పోలీసు బలగాలు ఉమ్మడిగా రంగంలోకి దిగడంతో భీకర కాల్పులు జరిగాయి. ఈ క్రమంలోనే నలుగురు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. బుధవారం రాత్రివేళ నిలిచిపోయిన ఈ ఎన్‌కౌంటర్ గురువారం మళ్లీ ప్రారంభమైంది.

బీహార్‌లో 'హలాల్' ఉత్పత్తులు నిషేధించండి

- కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్

పాట్నా : మత విద్వేష రాజకీయాలకు అలవాటు పడిన బిజెపి ఇప్పుడు హలాల్‌ను రాజకీయం చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా బీహార్‌లో 'హలాల్' ఉత్పత్తులను నిషేధించాలని బిజెపి నాయకులు, కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌కు గురువారం లేఖ రాసారు. హలాల్ చేయబడిన ఆహార పద్ధార్థాల ఉత్పత్తి, నిల్వ ఉంచడం, సరఫరా, విక్రయాలపై నిషేధించాలని లేఖలో కోరారు. ఇప్పటికే బిజెపి పాలనలోని ఉత్తరప్రదేశ్‌లో హలాల్ చేయబడిన కొన్ని ఆహార పదార్థాలపై నిషేధం విధించారు.

పూనే-బెంగళూరు హైవేపై రైతుల ధర్నా

- చెరకుకు అధిక ధర చెల్లించాలని డిమాండ్

కొల్హాపూర్ : తమ ఉత్పత్తులకు అధిక ధర చెల్లించాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది చెరకు రైతులు గురువారం పూనే-బెంగళూరు జాతీయ రహదారిపై బైఠాయించారు. కొల్హాపూర్ నగరానికి చేరుకునే దారిపై వారు ధర్నాకు దిగడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో అధికారులు ఇతర మార్గాల ద్వారా ట్రాఫిక్‌ను మళ్లించే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ వాహనాలు పెద్ద సంఖ్యలో బారులు తీరడంతో ట్రాఫిక్ స్తంభించింది. చక్కెర మిల్లులు తమకు అదనపు చెల్లింపులు జరిపే వరకూ ఆందోళన కొనసాగుతుందని చెరకు రైతులు స్పష్టం చేశారు. పార్లమెంట్ సభ్యుడు, స్వాభిమాని షేత్కారీ సంఘటన్ నేత రాజు శెట్టి నేతృత్వంలో రైతులు ఆందోళన నిర్వహించారు. చక్కెర ధరలు పెరగడంతో మిల్లులు లాభాలు ఆర్జిస్తున్నాయని, కానీ వాటిలో కొంత భాగాన్ని రైతులకు బదిలీ చేసేందుకు అవి నిరాకరిస్తున్నాయని శెట్టి విమర్శించారు. గత సీజన్‌లో మిల్లులకు విక్రయించే చెరకు ధరకు ప్రభుత్వం ప్రకటించిన ఫెయిర్ రెమ్యునరేటివ్ ప్రైస్ (ఎఫ్ఆర్‌పి) కంటే టన్నుకు రూ.400 అధికంగా చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇందుకు మిల్లుల యజమానులు ససేమిరా అంటున్నారు. ప్రతిష్టంభనను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసినప్పటికీ అది విఫలమైంది. దీంతో రైతులు ఆందోళన బాట పట్టారు.

ధర్నాకు ముందు ప్రజల మద్దతు కూడగట్టేందుకు శెట్టి పాదయాత్ర చేశారు. చెరకు క్రషింగ్ సీజన్ ఈ నెల 1న ప్రారంభమైనప్పటికీ రైతుల ఆందోళనల కారణంగా చక్కెర మిల్లులు పూర్తి స్థాయిలో పని చేయడం లేదు.

7గంటల నుండి కాల్పుల విరమణ అమల్లోకి

- సాయంత్రం 4గంటలకు బందీల విడుదల
- ఏ రోజుకారోజే విడుదలయ్యేవారి జాబితా
- శాశ్వత కాల్పుల విరమణకు పెరుగుతున్న డిమాండ్

గాజా : ఇజ్రాయిల్, హమస్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం శుక్రవారం ఉదయం 7గంటల నుండి అమల్లోకి వస్తుందని కతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సాయంత్రం 4గంటలకు బందీల విడుదల జరుగుతుందని తెలిపింది. మొదటి విడతగా మహిళలు, పిల్లలతో కూడిన 13మంది బయటకు వస్తారని భావిస్తున్నట్లు కతార్ విదేశాంగ శాఖ ప్రతినిధి అల్ అన్సారీ వెల్లడించారు. శుక్రవారం ఉదయానికల్లా అంతా బాగా జరుగుతుందని, కాల్పులు నిలిచిపోతాయని, బందీల విడుదల కూడా ప్రారంభమవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఏ రోజుకు ఆ రోజు నిర్దిష్ట సమయంలో విడుదలయ్యే వారి పేర్లు వెల్లడిస్తారు. ఆ జాబితాను రెడ్ క్రాస్‌కు అందచేస్తారు. ఈ ప్రక్రియ అంతా ఎలా జరగాలనే వివరాలను రూపొందిస్తున్నామని, చర్చలు

కొనసాగుతున్నాయని అన్సారీ తెలిపారు.

బందీలను బయటకు తీసుకువచ్చే క్రమంలో ఎక్కడా ఎలాంటి హానీ జరగకుండా చూడాలని భావిస్తున్నట్లు కతార్ పేర్కొంది. పూర్తిగా కాల్పులను విరమించాలన్నది నిబంధన అని, ఎక్కడ, ఏ తరహాలో కాల్పులను పునరుద్ధరించినా అది ఒప్పందం ఉల్లంఘన కిందకే వస్తుందని అన్సారీ పేర్కొన్నారు. మానవతాసాయం అందించడం కూడా ఈ ఒప్పందంలోని భాగమేనని చెప్పారు. రఫా క్రాసింగ్ నుండి సాధ్యమైనంత త్వరగా సహాయం వస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఒప్పందం కుదిరిన మేరకు మొత్తంగా 300 ట్రక్కుల సాయం గాజాకు రావాల్సి వుంది. బందీల భద్రతకే తాము ప్రాధాన్యతనిస్తున్నామని స్పష్టం చేశారు.

కాగా శుక్రవారం పాలస్తీనా ఖైదీలు ఎంతమంది విడుదలవుతారో తమకు తెలియదని తెలిపారు. మరోపక్క హమస్ చెరలోని వారి విడుదలకు సంబంధించి ప్రభుత్వం ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదంటూ ఇజ్రాయిలీల కుటుంబ సభ్యులు తీవ్ర అసంతృప్తి, అసహనం వ్యక్తం చేశారు.

శాశ్వత కాల్పుల విరమణకు పెరుగుతున్న డిమాండ్

నాలుగు రోజుల పాటు కాల్పులు విరమించేందుకు ఒప్పందం కుదిరిన నేపథ్యంలో శాశ్వత కాల్పుల విరమణకై సర్వత్రా డిమాండ్ పెరుగుతోంది. కాల్పులను శాశ్వత విరమించే వరకు వీధుల్లోనే ఆందోళనలు జరపాల్సిందిగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు పాలస్తీనా సంఘీభావ సంస్థలు, సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘాలు పిలుపిచ్చాయి. శాశ్వత కాల్పుల విరమణ, గాజా దిగ్బంధనకు స్వస్తి పలకడం, ఇజ్రాయిల్‌కు అమెరికా, కెనడా, యురోపియన్ సాయం నిలిపివేయాలన్నవి ఇతర డిమాండ్లని, అవి కూడా నెరవేరేవరకు ఆందోళన సాగాలని కోరాయి. ఈ మేరకు పాలస్తీనా యూత్ మూవ్‌మెంట్, నేషనల్ స్టూడెంట్స్ ఫర్ జస్టిస్ ఇన్ పాలస్తీనా, ది పీపుల్స్ ఫోరమ్, ఆన్సర్ కొయిలేషన్, ఇంటర్నేషనల్ పీపుల్స్ అసెంబ్లీలు ఒక ప్రకటన జారీ చేశాయి.

ఏథెన్స్‌లో భారీ ర్యాలీలో పాల్గొన్న వృత్తి నిపుణులు

గ్రీస్‌లో నిరసనల హోరు

పన్ను సంస్కరణలను నిరసిస్తూ భారీ ఆందోళనలు

ఏథెన్స్ : ప్రభుత్వ ప్రతిపాదిత పన్ను సంస్కరణలను నిరసిస్తూ గ్రీస్‌లో స్వయం ఉపాధి నిపుణులు బుధవారం ఆందోళన చేపట్టారు. టాక్సీ డ్రైవర్లు, లాయర్లు, డాక్టర్లు, సివిల్ ఇంజనీర్లు వేలాదిమంది వీధుల్లోకి వచ్చి తమ నిరసన తెలియచేశారు. ఈ మార్పుల వల్ల మధ్య తరగతి వర్గం మరింత నాశనమవుతుందని ప్రొఫెషనల్ చాంబర్ ఆఫ్ ఏథెన్స్ అధ్యక్షుడు గియానిస్ హాజ్ థియోడ్సు విమర్శించారు. ఫ్రీలాన్సర్లలో పన్ను ఎగవేత అనేది విచ్చలవిడిగా పెరిగిపోతున్నందున కనీస అంచనా పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం, ఆదాయపన్నును ప్రవేశపెట్టాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వుంది. ఇందుకు సంబంధించి ముసాయిదా పన్ను బిల్లును ఇప్పటికే పార్లమెంట్‌కు సమర్పించారు. ఈ ఏడాది చివరిలోగా దీనిపై ఓటింగ్ జరగాల్సి వుంది. గ్రీస్‌లో ఇలా స్వయం ఉపాధిని ఎంచుకున్న వారి సంఖ్య 30శాతం వుంటుంది. ఈ కేటగిరీలోని 70శాతం మంది ఇప్పటికే తమ సగటు వార్షిక ఆదాయం 10వేల యూరోలకన్నా తక్కువేనని ప్రకటించారు. అంటే కనీస వేతనాలు పొందేవారి వార్షిక ఆదాయంతో ఇది సమానమని అధికార డేటా పేర్కొంటోంది.

ఉత్తర చైనాలో అంతు చిక్కని వ్యాధి

- వివరాలు కోరిన డబ్ల్యుహెచ్ఓ

న్యూయార్క్ : ప్రధానంగా ఉత్తర చైనాలో అంతుచిక్కని వ్యాధితో చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవలి కాలంలో ఇన్‌ఫ్లూయంజా, న్యుమోనియా తరహా లక్షణాలతో బాధ పడుతున్న కేసులు ఎక్కువయ్యాయి. దగ్గు లేనప్పటికీ శ్వాసకోశ ఇబ్బందులు, జ్వరం వంటి లక్షణాలు బాగా కనిపిస్తున్నాయి. ప్రధానంగా బీజింగ్, లియోనింగ్, ఇతర నగరాల్లో పిల్లల ఆస్పత్రులన్నీ కిక్కిరిసిపోయి వున్నాయని వార్తలు వెలువడుతున్నాయి. తైవాన్ మీడియా సంస్థ అయిన ఎఫ్‌టివి న్యూస్ ఈ వార్తలను అందించింది. జ్వరంతో బాధపడుతున్న పిల్లలను తీసుకుని తల్లిదండ్రులు ఆస్పత్రుల ముందు క్యూలు కట్టి నిలుచోవడం ఎక్కువగా కనిపిస్తోందని తెలిపింది.

జీరో కోవిడ్ వ్యూహంలో భాగంగా చైనా మూడేళ్లుగా అమలు చేసిన కఠిన చర్యలను గతేడాది డిసెంబరు నుండి ఎత్తివేసింది. ప్రస్తుతం ఫ్లూ, న్యుమోనియా, శ్వాసకోశ సమస్యలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయని ఈ నెలారంభంలో చైనా జాతీయ ఆరోగ్య కమిషన్ స్వయంగా పత్రికా సమావేశంలో వెల్లడించింది. కోవిడ్ ఆంక్షలను ఎత్తివేసిన తర్వాత ఇన్‌ఫ్లూయంజా, మైక్రోప్లాస్మా న్యుమోనియా, రెస్పిరేటరీ సింక్టికల్ వైరస్ (ఆర్ఎస్‌వి) వంటి వ్యాధులు ప్రబలమవుతున్నాయని పేర్కొంది. అయితే ఈ అస్వస్థతకు సంబంధించిన నిర్దిష్ట సమాచారం ఇంకా తెలియాల్సిన అవసరం వుందని ఆన్‌లైన్ మెడికల్ కమ్యూనిటీ ప్రొమెడ్ తెలిపింది.

అరుణాచల్‌లో మ్యూజిక్ ఫ్రాగ్

ఈటానగర్ : అరుణాచల్ ప్రదేశ్‌లోని బ్రహ్మపుత్ర నదీ పరివాహక ప్రాంతంలో శాస్త్రవేత్తలు 'మ్యూజిక్ ఫ్రాగ్' అనే కొత్తజాతి కప్పలను కనుగొన్నారు.

వీటి ప్రత్యేకత ఏమిటంటే.. ఆడ, మగ కప్పలు రెండూ చప్పుడు చేస్తాయి. 'ఈ కొత్తజాతి కప్పలు రెండు, మూడు రకాల చప్పుళ్లతో ప్రత్యేకమైన శబ్ద వ్యవస్థను కలిగి ఉంటాయి. బ్రహ్మపుత్ర నదీ పరివాహక ప్రాంతంలో మొదటిసారిగా వీటి చప్పుళ్ల విన్నాం. అడవి బాతుల శబ్దాన్ని పోలి ఉన్న ఆ చప్పుడును గతంలో ఎప్పుడూ వినలేదు' అని సైన్స్ పత్రిక జూటాక్సాలో శాస్త్రవేత్తలు రాశారు.

అరుణాచల్ రాష్ట్రంలో గతేడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో తాము సర్వే నిర్వహించామని, ఆ సందర్భంగా ఈ కొత్తజాతి కప్పలను కనుగొన్నట్లు శాస్త్రవేత్తలు బిటుపన్ బోరువా, వి దీపక్, అభిజిత్ దాస్ తెలిపారు. 6 సెంటీమీటర్ల మేర పెరిగే ఈ కప్పలకు దేహం మధ్యలో లేత క్రీం రంగులో గీత ఉంటుందన్నారు.

గవర్నర్ అసెంబ్లీని వీటో చేయలేరు

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనలో సూచించిన అంశాన్ని కొనసాగించాలి. మరో మాటలో చెప్పాలంటే, ఆర్టికల్ 200లోని మొదటి నిబంధన ప్రకారం గవర్నర్ స్వీకరించే చర్యను తప్పనిసరిగా అన్వేషించాలి' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం వెలువరించిన తీర్పులో పేర్కొంది. అటువంటి వివరణను స్వీకరించకపోతే, గవర్నర్ ఆమోదాన్ని నిలుపుదల చేస్తున్నట్లు చెప్పడం, శాసన ప్రక్రియను నిర్వీర్యం చేసే పరిస్థితి ఏర్పడుతుందని తీర్పులో పేర్కొంది.

'ఆర్టికల్ 200 ప్రకారం సమ్మతిని నిలుపుదల చేసే అధికారానికి సంబంధించి మొదటి నిబంధనను విశ్లేషించకపోతే, ఎన్నిక కాని రాష్ట్ర అధినేతగా గవర్నర్ శాసన డొమైన్ పనితీరును వాస్తవంగా వీటో చేసే స్థితిలో ఉంటారు. ఎటువంటి ఆధారం లేకుండా బిల్లు ఆమోదం నిలుపుదల చేసినట్లు ప్రకటించడంతో ఎన్నికైన శాసనసభ్యులపై ప్రభావం ఉంటుంది. అటువంటి చర్య పార్లమెంటరీ పాలనా విధానంపై ఆధారపడిన రాజ్యాంగ ప్రజాస్వామ్య ప్రాథమిక సూత్రాలకు విరుద్ధం. కాబట్టి, గవర్నర్ ఆమోదాన్ని నిలిపివేయాలని నిర్ణయించినప్పుడు, ఆర్టికల్ 200 అనుసరించాల్సిన చర్య మొదటి నిబంధనలో సూచించబడినది' అని తెలిపింది.

గవర్నర్ సింబాలిక్ హెడ్ మాత్రమే

గవర్నర్ సింబాలిక్ హెడ్ మాత్రమేనని, ఎన్నికైన ప్రతినిధులదే నిజమైన అధికారమని తీర్పులో పేర్కొంది. గవర్నర్ రాష్ట్రానికి ఎన్నుకోబడని అధిపతి అని, రాష్ట్రం చేసే సాధారణ చట్టాన్ని అడ్డుకోవడానికి ఆయన రాజ్యాంగ అధికారాలను ఉపయోగించలేరని కోర్టు పునరుద్ఘాటించింది. 'గవర్నర్, రాష్ట్రానికి ఎన్నికకాని అధిపతిగా, కొన్ని రాజ్యాంగపరమైన అధికారాలను అప్పగించారు. అయితే, రాష్ట్ర శాసనసభల సాధారణ చట్టాన్ని అడ్డుకోవడానికి ఈ అధికారాన్ని ఉపయోగించలేరు' అని తీర్పులో పేర్కొంది.

'పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు నిజమైన అధికారం ఉంటుంది. రాష్ట్రాల్లో, కేంద్రంలోని ప్రభుత్వాలు రాష్ట్ర శాసనసభ సభ్యులు, సందర్భానుసారంగా పార్లమెంటు సభ్యులను కలిగి ఉంటాయి. మంత్రివర్గం రూపంలోని ప్రభుత్వం శాసనసభకు జవాబుదారీగా ఉంటుంది. రాష్ట్రపతి నియమించిన వ్యక్తిగా గవర్నర్ నామమాత్రపు రాష్ట్ర అధిపతి' అని తెలిపింది.

మీ కోసం

వంకాయ కూర వండేటప్పుడు రెండు చుక్కల నిమ్మరసం పిండితే కూర రంగు మారదు, రుచిగా కూడా ఉంటుంది.

జీవన సౌరభం

విలువ కోసం విలువలేని చోట ప్రయత్నించడం ఉన్న విలువను వదులుకోవడమే అవుతుంది.

గ్రంథాలయం జ్ఞాన భాండాగారం

పిల్లలూ, గ్రంథాలయాలు ఎంత ముఖ్యమైనవో తమ కవితల్లో, రచనల్లో ఈ చిన్నారులు తెలియజేశారు. అవేంటో చూద్దామా?

జ్ఞాన సంపదలు

ఎంతో ప్రశాంతమైన గ్రంథాలయం
తెలివినిచ్చే పుస్తకాల యం
మనుషులందరికీ ఇది వరం
అదే మన గ్రంథాలయం
మంచిని నేర్పే గది
చెడుని వదలమని చెప్పేది
వందల పుస్తకాలు ఉండే గది
ఆంగ్లంలో అంటారు లైబ్రరీ
తెల్లదొరల నుండి వచ్చింది స్వతంత్రం
మాకు గ్రంథాలయం నుండి వచ్చింది జ్ఞానం

- వై పూజిత, 6వ తరగతి.

నాకు చాలా ఇష్టం

గ్రంథాలయం వల్ల మనం ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు. గ్రంథాలయంలో ఎన్నో నీతి కథలు, ఎన్నో సంవత్సరాల పూర్వం జరిగిన మనుషుల చరిత్ర, మన స్వాతంత్ర్య ఉద్యమ నాయకుల గురించి ఎన్నో నేర్చుకోవచ్చు. మామూలుగా లోకమంతా శబ్దాలతో నిండి ఉంటుంది. కానీ, గ్రంథాలయంలో ఎప్పుడూ నిశ్శబ్దంగా ఉంటుంది. అందుకే మా బడి గ్రంథాలయం అంటే నాకు చాలా ఇష్టం.

- పి. జాహ్నవి, 6వ తరగతి, అరవింద హైస్కూల్, కుంచనపల్లి.

నేను గీసిన బొమ్మ

డి.ఉమ, 4వ తరగతి, దిగువ సాంబయ్య పాళెం, తొట్టంబేడు మండలం, తిరుపతి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఉప్పు చేపల్లో ప్లాస్టిక్ ముప్పు

ప్లాస్టిక్... మన నిత్య జీవితంలో భాగమైపోయింది. బకెట్లు... డబ్బాలు.. సంచులు... ఇలా ఇంట్లో ఏ మూల చూసినా ఖచ్చితంగా ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ కనిపిస్తూనే ఉంటుంది. ప్లాస్టిక్ నేడు భూగోళమంతటా విస్తరించిన భూతంలా ఉంది. మనకు కనిపించకుండా కూడా మనల్ని వెంటాడుతోంది. చెరువులు, నదులు, సముద్రాల్లో పెద్దఎత్తున పోగు పడి, పెను ప్రమాదాన్ని తెచ్చి పెడుతోంది. సముద్రాల్లో చేరిన ప్లాస్టిక్ వల్ల సముద్రపు ఉత్పత్తులు కూడా కలుషితమై నేడు ప్రపంచానికే పెద్ద సవాలుగా మారింది. వీటిని తొలగించి మహా సాగరాలను పరిశుభ్రంగా మార్చటానికి ఎన్నెన్నో ప్రయోగాలు జరుగుతున్నాయి. తాజాగా ఇలాంటి ప్రయోగమే యూరోపియన్ యూనియన్ కమిషన్ సహాయంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం మెరైన్ లివింగ్ రిసోర్సెస్ విభాగం ద్వారా జరుగుతోంది. ఆ పరిశోధన గురించి ఆ మెరైన్ ప్రాజెక్టు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఆచార్య పసుపులేటి జానకీరామ్ మాటల్లో తెలుసుకుందాం.



"ప్లాస్టిక్‌లో అనేక రకాలు ఉన్నాయి. మనం వాటిని వినియోగించిన తర్వాత పారేస్తుంటాం. అవి వివిధ ప్రవాహ మార్గాల ద్వారా చివరకు చెరువులు, నదులు, సముద్రాల్లో చేరుతుంటాయి. రోడ్డు మీద ఉండే చెత్త, వాహనాల టైర్లు, వాటి నుంచి అరుగుదలతో ఉత్పన్నమయ్యే రేణువులు భూమిపై పడుతుంటాయి. ప్లాస్టిక్ వాటర్ బాటిల్ వంటివి కాలక్రమంలో రేణువులుగా మారిపోతుంది. భూమిపైనా, నీటిలోనూ, ఇసుకలోనూ ఆ రేణువులు కలిసిపోతాయి. కాలక్రమంలో ఇలాంటివన్నీ సముద్రాల్లో చేరుతాయి. సముద్ర జీవులు తినే ఆహారంలోనూ, తీసుకునే నీటి ద్వారా వాటి శరీరాల్లోకి వెళ్లిపోయి అలా ఉండిపోతాయి. మా పరిశోధనలో ఇలాంటి అంశాలే వెలుగులోకి వచ్చాయి.

వృక్ష, జంతు ప్లవకాలతోనే సముద్ర జీవులకు ఆక్సిజన్

సముద్రాల్లోని చేపలు, ఇతర జలచర జీవులు సముద్రంలోని నాచు మొక్కలు (మైక్రో ఆల్గే) వంటి వృక్ష ప్లవకాలను తింటాయి. వీటి ద్వారా విడుదలయ్యే ఆక్సిజన్‌ను పొందుతుంటాయి. జంతు ప్లవకాలను చిన్న చేపలు, వాటిని పెద్ద చేపలు తింటుంటాయి. ఇలా తిన్న క్రమంలో వాటిలో ఉన్న ప్లాస్టిక్ రేణువులు జలచరాల్లోకి చేరిపోతున్నాయి. మా పరిశోధనల్లో సముద్రంలో చేపల జీర్ణకోశం, లివర్, కిడ్నీ, మొప్పలు (గిల్స్), చేప కండరాలు (మజిల్)ల్లో మైక్రో ప్లాస్టిక్ ఉండటాన్ని గమనించాం.

ఇప్పటివరకూ కంటికి కనిపించే ప్లాస్టిక్ ఒక ఎత్తయితే, కనిపించని సూక్ష్మ కణాలుగా మారిన మైక్రో ప్లాస్టిక్ మరింతగా భయపెడుతోంది. దీనికి కారణం సముద్రాలు సూప్ ఆఫ్ మైక్రోప్లాస్టిక్స్‌గా మారడమే! ఏళ్ల తరబడి పేరుకుపోయిన ప్లాస్టిక్ వస్తువులు సూక్ష్మ కణాలుగా విభజన చెంది జలచరాల శరీరంలో చేరుతున్నాయి. సీఫుడ్‌ను మానవులు పెద్దఎత్తున ఆహారంగా తింటున్న క్రమంలో మైక్రో ప్లాస్టిక్ క్రమేణా వారి శరీరాల్లోకి వచ్చి చేరుతోంది. ఇది రకరకాల వ్యాధులకు కారణమవుతాయి. సముద్ర జీవుల్లో చేరే మైక్రో ప్లాస్టిక్‌ను గుర్తించటం, గణించటం, అధ్యయనం చేయటం ద్వారా పై విషయాలు మా పరిశోధనల్లో వెలుగులోకి వచ్చాయి. ఈ రంగంలో నిపుణులను తయారు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాం. మా యూనివర్శిటీ పరిధిలో 50 మందిని ఎంపిక చేసి 25 మంది చొప్పున రెండు బ్యాచ్‌లలో శిక్షణ ఇచ్చాం. విశ్వ విద్యాలయ పరిశోధకులు, అధ్యాపకులు, మత్స్యశాఖ సిబ్బంది, అధికారులు, జీవీఎంసీ అధికారులూ ఇందులో భాగస్వాములయ్యారు.

వివిధ ప్రాంతాల్లో పరిశోధన

విశాఖ తీరంలోని గంగవరం నుంచి భీమునిపట్నం వరకూ సముద్రంపై నుంచి, మధ్యస్తంగానూ, అట్టడుగు ప్రాంతం నుంచి శాంపిళ్లను సేకరించాం. ఎంపిక చేసిన 50 మందీ నేరుగా ఈ పరిశోధనలో పాల్గొన్నారు. ప్రత్యక్ష నైపుణ్య శిక్షణతో ప్రతి ఒక్కరిలో దీనిపై విస్తృత అవగాహన ఏర్పడింది. తొలి మూడు రోజుల శిక్షణలో భాగంగా రెండు రకాల చేపల్లో మైక్రో ప్లాస్టిక్స్‌పై అధ్యయనం సాగింది. ఐదు మైక్రాన్ల కంటే తక్కువ మంది కలిగిన సూక్ష్మ ప్లాస్టిక్ కణాలు సముద్రపు నీటిలో, ఇసుకలో, చేపల్లో ఉండటాన్ని ఈ శిక్షణలో ప్రత్యక్షంగా అధ్యయనం చేశారు.

నూనె కవళ్లు, పండుగప్పలో అవశేషాలు

సేకరించిన సముద్రపు నీటిని వడబోసి, వ్యర్థాలను వేరుచేసి ఫొరియర్ ట్రాన్స్‌ఫామ్ ఇన్‌ఫ్రారెడ్ స్పెక్ట్రోస్కోపీ (ఎఫ్‌టీఐఆర్) సహాయంతో మైక్రో ప్లాస్టిక్ పరిమాణాన్ని గణించారు. ఇసుకలో ఉన్న మైక్రో ప్లాస్టిక్‌ను కూడా ఇలాగే గణించారు. చేపల్లో మైక్రో ప్లాస్టిక్‌ను గుర్తించేందుకు శరీర భాగాలను వేరుచేసి జీవ పదార్థం జీర్ణమయ్యేలా రసాయనాల ప్రక్రియ చేపట్టారు. మిగిలిన పదార్థాలను ఎండబెట్టి ఎఫ్‌టిఐఆర్‌లో పరీక్షించారు. ప్రజలు ఎక్కువగా తినే నూనె కవ్వళ్లు (ఆయిల్ సార్డయిన్స్), పండుగప్ప (లాటిస్) చేపల్లో ఈ ప్రయోగం సాగింది. వాటి లివర్, కిడ్నీల్లో పెద్దఎత్తున మైక్రో ప్లాస్టిక్‌ను గుర్తించారు. ఈ పరిశోధనల్లో ప్రాజెక్టు కో ఇన్వెస్టిగేటర్ డాక్టర్ కె.ఉమాదేవి, రీసెర్చ్ స్కాలర్లు డి.చంద్రశేఖర్, ఎస్.గీత తదితరులు పాల్గొన్నారు.

మన దేశంలో ఆంధ్రా, కేరళ విశ్వవిద్యాలయాల ఆధ్వర్యంలో ఇలాంటి పరిశోధనలు జరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చూస్తే- సైప్రస్, జర్మనీ, మలేషియా, స్పెయిన్, గ్రీసు దేశాల్లో కూడా కొనసాగుతున్నాయి.

ఏం చేయాలి?

ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించాలంటే ప్రధానంగా దాని వినియోగాన్ని తగ్గించాలి. తొలుత సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ స్థానే మల్టీయూజ్డ్ ప్లాస్టిక్‌ని వాడడం పెంచాలి. దాని వల్ల ప్లాస్టిక్ వ్యర్థాల ఉధృతిని తగ్గించవొచ్చు. తరువాతి క్రమంలో ప్లాస్టిక్ వాడకాన్ని, తయారీనీ నిషేధించాలి.

ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ఫలితాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఏయు మెరైన్ లివింగ్ రీసోర్సెస్ విభాగం ఆధ్వర్యాన ఈ మేరకు కొంత కృషి చేస్తున్నాం. బీచ్‌లో ప్రజలకు అవగాహన కల్పించటం, స్వచ్ఛతపై చైతన్య కార్యక్రమాలు, కరపత్రాల పంపిణీ వంటివి చేపడుతున్నాం.

ఇంటర్వ్యూ : యడవల్లి శ్రీనివాసరావు

మైక్రో ప్లాస్టిక్‌ను తినే రోబో చేప

భూమిపై అన్ని సముద్రాల్లో సుమారు 20 కోట్లు పైబడి టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు ఉన్నట్లుగా నిపుణులు అంచనా వేశారు. అమెరికాలోని నార్త్‌వెస్ట్రన్ యూనివర్శిటీ పరిశోధకులు నదులు, సముద్రాల్లోని ప్లాస్టిక్‌ను తినేసే ఎంజైమ్‌ను 2016లో కనిపెట్టారు. మెంటానా స్టేట్ యూనివర్శిటీ, యూనివర్శిటీ ఆఫ్ పోర్ట్స్‌మౌత్ పరిశోధకులు టీపీఏడీఓ ఎంజైమ్‌ను అభివృద్ధి చేశారు. 2015లో ఆస్ట్రేలియాలో రూపొందించిన బిసిన్ వ్యాక్యూమ్ క్లీనర్లు నేడు ప్రపంచవ్యాప్తంగా 860 వరకూ వాడుకలోకి వచ్చాయి. కృత్రిమ మేధతో పనిచేసే బగ్గీలు, మ్యాగ్నటిక్ నానో స్కేల్ స్ప్రింగ్‌లు కూడా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడానికి వాడుతున్నారు. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ (నాసా) సైక్లోన్ గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ (సివైజీఎన్ఎస్ఎస్) ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల కదలికలను తెలుసుకుంటున్నారు. చైనాలోని సిచువాన్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు మైక్రో ప్లాస్టిక్‌ను తినే రోబోచేపను తయారు చేశారు.

ప్రియమణి 'భామా కలాపం2'

ప్రియమణి ప్రధాన పాత్రలో 2022 ఫిబ్రవరిలో వచ్చిన చిత్రం భామా కలాపం. థ్రిల్లర్, డార్క్ కామెడీగా వచ్చిన ఈ సినిమా ఆహ ఓటీటీలో విడుదలయ్యింది. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్‌గా భామా కలాపం2ను చిత్ర నిర్మాతలు సిద్ధం చేస్తున్నారు. ఈ చిత్రాన్ని నేరుగా థియేటర్లలో విడుదల చేయనున్నారు. అభిమన్యు దర్శకత్వం వహిస్తున్నారు. సీరత్ కపూర్, బ్రహ్మాజీ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు.

హీరో సూర్యకు గాయం

తమిళ నటుడు సూర్య 'కంగువా' సినిమా షూటింగ్‌లో ఒక బరువైన కెమెరా సూర్య భుజంపై పడగా గాయమైంది. ఈ సినిమా ఒక్క తమిళంలోనే కాకుండా మిగతా అన్ని భాషల్లోని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాకి దర్శకుడు శివ, నిర్మాతలు జ్ఞానవేల్ రాజా, ప్రమోద్, వంశీ కృష్ణ. ఒక పోరాట సన్నివేశం చిత్రీకరిస్తుండగా, ఒక కెమెరా మీద పడడంతో సూర్య భుజానికి గాయం అయిందని తెలిసింది. వెంటనే సూర్యని దగ్గరలో వున్నా ఆసుపత్రికి వెళ్లి, చికిత్స తీసుకున్నారు.

ఒకే స్టూడియోలో.. కమల్, రజనీ

కమల్‌హాసన్, రజనీకాంత్ 21 సంవత్సరాల తర్వాత ఒకే సెట్‌లో కలిశారు. కమల్ హీరోగా నటిస్తున్న ఇండియన్-2, రజనీకాంత్ నటిస్తున్న 170వ చిత్రం షూటింగ్ చెన్నైలోని ప్రసాద్ స్టూడియోలో వేర్వేరు ఫ్లోర్స్‌లో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఈ స్టార్ హీరోలిద్దరూ ఆ స్టూడియోలో కలిశారు. ఎన్నో ఏళ్ల తర్వాత ఇలా వృత్తిరీత్యా కలవడంతో ఆనందంలో మునిగితేలారు. సరదాగా కాసేపు ముచ్చటించుకున్నారు. శంకర్ దర్శకత్వంలో లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ మూవీస్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న చిత్రం 'ఇండియన్-2'. ఈ సినిమా షూటింగ్ చెన్నైలోని ప్రసాద్ స్టూడియో ఎరీనాలో జరుగుతోంది. దీనికి సమీపంలోనే రజనీకాంత్ హీరోగా జ్ఞానవేల్ దర్శకత్వంలో టి.జె. లైకా ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోన్న మరో చిత్రం 'తలైవర్ 170' షూటింగ్ జరుగుతోంది. తన షూటింగ్ స్పాట్‌కి సమీపంలోనే 'ఇండియన్-2' షూటింగ్ జరుగుతోందని తెలుసుకున్న రజనీకాంత్ తన మిత్రుడు కమల్‌హాసన్‌ని కలవటానికి సిద్ధమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కమల్ హాసన్, ఉదయం 8 గంటలకే తలైవర్ 170 షూటింగ్ స్పాట్‌కి వెళ్లి 'నేను నా స్నేహితుడిని కలవడానికి వస్తున్నాను' అంటూ సర్‌ప్రైజ్ ఇచ్చారు. చిరకాల మిత్రుడు కమల్‌హాసన్‌ను చూసి సూపర్‌స్టార్ రజనీకాంత్ ఆనందం వ్యక్తం చేశారు. ఇంతకు ముందు బాబా, పంచతంత్రం షూటింగ్స్ ఒకే చోట జరిగినప్పుడు వారిద్దరూ కలుసుకున్నారు.

గుర్తుండిపోయే చిత్రం ఇది

నాగచైతన్య



'నా కెరీర్‌లోనే అధిక వ్యయంతో రూపొందుతున్న చిత్రమిది. విస్తృత పరిధి ఉన్న కథ. కొంత భాగం ఇండియాలో, మరి కొంత భాగం పాకిస్థాన్‌లో జరుగుతోంది. నా కెరీర్‌లోనే ప్రత్యేకమైన చిత్రం అవుతుంది. ఆరేడు నెలలుగా ఈ సినిమా బృందంతో కలిసి ప్రయాణం చేస్తున్నా. శ్రీకాకుళంలోని కె.మత్స్యలేశం గ్రామానికి వెళ్లి మత్స్యకారుల్ని కలిశా. కొన్ని వర్క్‌షాప్‌ల్లో పాల్గొన్నా. యాస, హావభావాల గురించి ప్రత్యేకంగా సన్నద్ధమయ్యా. నిర్మాతలు అల్లు అరవింద్, బన్నీ వాస్, ఇతర బృందం కలిసి ఈ సినిమా చాలా గ్రౌండ్ వర్క్ చేశాం. ఈ సినిమాలో ఓ కొత్త నాగచైతన్యని చూస్తారు.' అని హీరో నాగచైతన్య వివరించారు. తన పుట్టినరోజు సందర్భంగా గురువారం ఆయన విలేకర్లతో ముచ్చటించారు. 'ప్రేక్షకులు నన్ను ప్రేమకథల్లో చూడటానికి ఇష్టపడతారు. ఆ కథలంటే నాకూ అంతే ఇష్టం. ఈమధ్య కథల ఎంపికపై సరిగ్గా దష్టి పెట్టకపోవడంతో ఎదురు దెబ్బలు తగిలాయి. ఇక నుంచి అలా జరగదు' అని వివరించారు. వెబ్ సిరీస్ 'దూత' డిసెంబరు 1న విడుదల కానుందని చెప్పారు.

చంద్రమోహన్ సంస్మరణ సభ

దిగ్గజ కథానాయకుడు, ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న నటుడు చంద్రమోహన్ సంస్మరణ సభ గురువారం హైదరాబాద్ ఎఫ్ఎన్‌సిసిలో నిర్వహించారు. చంద్రమోహన్ సంస్మరణ సభకు పలువురు సినిమా, మీడియా ప్రముఖులు హాజరై ఆయనతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నిర్మాత, కృష్ణ సోదరులు ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ.. ప్రజలందరికీ చంద్ర మోహన్ ఎంత గొప్ప నటులో తెలుసు. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా" అన్నారు. దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ.. కృష్ణ, చంద్ర మోహన్, ఎన్టీఆర్ 24 గంటలు పని చేసిన రోజులున్నాయి. వాళ్ళకు సినిమాయే ఫ్యామిలీ. అందరూ మనవాళ్ళు అని కలిసిపోయే మనిషి చంద్రమోహన్ అని అన్నారు. చంద్రమోహన్ పెద్ద కుమార్తె మధుర మాట్లాడుతూ "నాన్నగారు ఎప్పుడూ చెప్పిన విషయం హార్డ్ వర్క్ మన బలం అని! ప్రపంచం ఏమన్నా, ఎవరు ఎన్ని విమర్శలు చేసినా, నీ మీద నీకు ఆత్మవిశ్వాసం ఉంటే ఎవరూ నిన్ను ఆపలేరు' అని చెప్పేవారని, తన జీవితంలో ఫస్ట్ అండ్ లాస్ట్ హీరో నాన్నగారేనని, ఆయన ఎప్పుడూ లివింగ్ లెజెండ్. అందరి హృదయాల్లో ఆయన ఉంటారు" అని అన్నారు.

సూర్య ధనాధన్..

- భారీ లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియా
- తొలి టి20లో ఆసీస్‌పై రెండు వికెట్ల తేడాతో గెలుపు
- ఇంగ్లిస్ సెంచరీ వృథా

షార్ట్‌ను బౌల్డ్ చేసిన బిష్ణోయ్

విశాఖపట్నం: ఐసిసి వన్డే ప్రపంచకప్ ఫైనల్లో ఓటమికి టీమిండియా బదులు తీర్చుకుంది. విశాఖ వేదికగా జరిగిన తొలి టి20లో ఆస్ట్రేలియా నిర్దేశించిన 209పరుగుల భారీ లక్ష్యాన్ని మరో బంతి మిగిలి ఉండగానే ఛేదించింది. చివరి ఓవర్లో టీమిండియా విజయానికి 7పరుగులు చేయాల్సి దశలో తొలి రెండు బంతులకు ఐదు పరుగులు చేసినా.. ఆ తర్వాత రెండు బంతుల్లో ఇద్దరు రనౌట్ కావడంతో ఉత్కంఠ నెలకొంది. ఐదో బంతికి రెండు పరుగులు చేసే క్రమంలో అర్షదీప్ రనౌటయ్యాడు. దీంతో అబట్ వేసిన 6వ(నోబాల్) బంతిని రింకు సింగ్ సిక్సర్ కొట్టి మ్యాచ్‌ను ముగించాడు. తొలుత టాస్ ఓడి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 208పరుగుల భారీస్కోర్ చేసింది. జోష్ ఇంగ్లిస్ కేవలం 50బంతుల్లోనే 110 పరుగులు చేశాడు. అతడి స్కోర్‌లో 11ఫోర్లు, 8సిక్సర్లు ఉన్నాయి. అంతకుముందు, మాథ్యూ షార్ట్(13), స్మిత్ శుభారంభం ఇచ్చారు. కానీ, యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన తొలి ఓవర్లోనే షార్ట్‌ను బౌల్డ్ చేశాడు. స్టీవ్ స్మిత్ 41బంతుల్లో 8ఫోర్లతో 52 పరుగులు చేసి రనౌటయ్యాడు. దాంతో మొదటి వికెట్‌కు 31 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. బిష్ణోయ్‌ను టార్గెట్ చేసిన ఇంగ్లిస్ అతడు వేసిన 12వ ఓవర్లో సిక్సర్‌తో అర్ధసెంచరీని పూర్తి చేశాడు. అనంతరం ప్రసిధ్, అక్షర్ పటేల్ బౌలింగ్‌ను ఉతికారేస్తూ శతకం సాధించాడు. టీ20ల్లో అతడికి ఇదే తొలి సెంచరీ కావడం విశేషం. చివరకు ప్రసిధ్ ఓవర్లో ఇంగ్లిస్.. భారీ షాట్ ఆడబోయి యశస్వీ జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. భారత బౌలర్లలో ముఖేశ్ కుమార్ వికెట్ తీయకున్నా తక్కువ పరుగులిచ్చాడు. చివర్లో టిమ్ డేవిడ్(19నాటౌట్) ధాటిగా ఆడడంతో ఆసీస్ 200మార్కు దాటింది. టీమిండియా బౌలర్లలో రవి బిష్ణోయ్, ప్రసిద్ధ్ కృష్ణకు వికెట్ తీశారు.

ఛేదనలో టీమిండియా ఓపెనర్ గైక్వాడ్(0), జైస్వాల్(21) నిరాశపరిచినా.. ఇషాన్(58), కెప్టెన్ సూర్యకుమార్(80) కలిసి 3వ వికెట్‌కు 122పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత రింకు సింగ్(22నాటౌట్; 14బంతుల్లో 4ఫోర్లు)తో మ్యాచ్‌ను ముగించాడు. దీంతో టీమిండియా 19.5 ఓవర్లలో 8వికెట్ల నష్టానికి 209పరుగులు చేసి విజయం సాధించింది. ఆసీస్ బౌలర్లు సంఘ్వాకు రెండు, అబాట్, షార్ట్, బెహ్రెన్‌డార్ఫ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సూర్య కుమార్‌కు లభించగా.. రెండో టి20 తిరువనంతపురం వేదికగా 26న జరగనుంది.

స్కోర్‌బోర్డు..

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: స్టీవ్ స్మిత్ (రనౌట్) ప్రసిధ్/ముఖేశ్ 52, షార్ట్ (బి)బిష్ణోయ్ 13, ఇంగ్లిస్ (సి)జైస్వాల్ (బి)ప్రసిధ్ 110, స్టొయినీస్ (నాటౌట్) 7, టిమ్ డేవిడ్ (నాటౌట్) 19, అదనం 7. (20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి) 208పరుగులు. **వికెట్ల పతనం:** 1/31, 2/161, 3/180 **బౌలింగ్:** అర్షదీప్ సింగ్ 4-0-41-0, ప్రసిధ్ 4-0-50-1, అక్షర్ పటేల్ 4-0-32-0, రవి బిష్ణోయ్ 4-0-54-1, ముఖేశ్ కుమార్ 4-0-29-0

ఇండియా ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)స్మిత్ (బి)షార్ట్ 21, గైక్వాడ్ (రనౌట్) ఎల్లిస్/వేడ్ 0, ఇషాన్ (సి)షార్ట్ (బి)సంఘ్వా 58, సూర్యకుమార్ (సి)హార్డి (బి)బెహ్రెన్‌డార్ఫ్ 80, తిలక్ వర్మ (సి)స్టొయినీస్ (బి)సంఘ్వా 12, రింకు సింగ్ (నాటౌట్) 28, అక్షర్ (సి అండ్ బి)అబట్ 2, బిష్ణోయ్ (రనౌట్)వేడ్/అబట్ 0, అర్షదీప్ సింగ్ (రనౌట్) స్మిత్/అబట్ 0, ముఖేష్ కుమార్ (నాటౌట్) 0, అదనం 14. (19.5 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి) 209పరుగులు. **వికెట్ల పతనం:** 1/11, 2/22, 3/134, 4/154, 5/194, 6/207, 7/207, 8/208 **బౌలింగ్:** స్టొయినీస్ 3-0-36-0, బెహ్రెన్‌డార్ఫ్ 4-1-25-1, షార్ట్ 1-0-13-1, అబట్ 3.5-0-43-1, ఎల్లిస్ 4-0-44-0, సంఘ్వా 4-0-47-0

ఆంధ్ర ఓటమి

విజయ్ హజారే ట్రోఫీ

ఛండీగడ్: విజయ్ హజారే వన్డే టోర్నమెంట్‌లో భాగంగా జరిగిన తొలి లీగ్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు హిమాచల్‌ప్రదేశ్ చేతిలో ఓటమిపాలైంది. గ్రూప్-డిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ జట్టు తొలిగా బ్యాటింగ్‌కు దిగి 47.5ఓవర్లలో 206పరుగులకే కుప్పకూలింది. నితీశ్ కుమార్‌రెడ్డి(47), మనీష్ గొలమరు(46) టాప్ స్కోరర్స్ కెప్టెన్ హనుమ విహారి(21) నిరాశపరిచాడు. హిమాచల్ ప్రదేశ్ బౌలర్లు వైభవ్ అరోరా(2/23), వినయ్ గొలెటియా(3/47) బౌలింగ్‌లో మెరిసారు. హిమాచల్ ప్రదేశ్ జట్టు 43.3 ఓవర్లలో కేవలం 3వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. అమిత్ కుమార్(78నాటౌట్), ఆకాశ్ వశిష్ట్(53) అర్ధసెంచరీలతో రాణించారు. అశ్విన్ హెబ్బర్, మనీశ్ గొలమర్రు, శశికాంత్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. గ్రూప్-బిలో హైదరాబాద్ జట్టు ఐదు వికెట్ల తేడాతో మణిపూర్‌పై గెలిచింది. మణిపూర్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 203పరుగులు చేయగా.. ఆ లక్ష్యాన్ని హైదరాబాద్ జట్టు 29.5ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి గెలిచింది. హైదరాబాద్ జట్టులో రాహుల్ సింగ్(70) అర్ధసెంచరీతో మెరిసాడు.

క్వార్టర్స్‌కు ప్రణయ్

హాంగ్జౌ: చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో హెచ్ఎస్ ప్రణయ్ రాయ్, పురుషుల డబుల్స్ జోడీ క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లారు. గురువారం జరిగిన రెండోరౌండ్ పోటీలో ప్రణయ్ 21-12, 21-19తో జొహన్సెన్(డెన్మార్క్)పై వరుససెట్లలో నెగ్గాడు. ఈ మ్యాచ్‌ను ప్రణయ్ కేవలం 40నిమిషాల్లోనే ముగించాడు. ఇక పురుషుల డబుల్స్‌లో చిరాగ్‌శెట్టి-సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి జోడీ 21-15, 21-16తో జపాన్‌కు చెందిన కోగా-సైటోలపై గెలిచారు. ఈ మ్యాచ్‌ను భారత ద్వయం కేవలం 46నిమిషాల్లోనే ముగించింది. పారిస్ ఒలింపిక్స్ బెర్త్‌లే లక్ష్యంగా ఈ టోర్నీలో భారత షట్లర్లు బరిలోకి దిగినా.. శ్రీకాంత్, లక్ష్యసేన్ తొలిరౌండ్‌లోనే ఓటమిపాలైన సంగతి తెలిసిందే.

జాతీయ స్క్వాష్ ఛాంపియన్స్ అనహత్, వెలవాన్

న్యూఢిల్లీ: 79వ జాతీయ స్క్వాష్ ఛాంపియన్లుగా అనహత్, వెలవాన్ నిలిచారు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను 15ఏళ్ల అనహత్, పురుషుల సింగిల్స్ టైటిల్‌ను వెలవాన్ చేజిక్కించుకున్నారు. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో తమిళనాడుకు చెందిన వెలవాన్ సెంథిల్‌కుమార్ సహచర ఆటగాడు అభయ్ సింగ్‌ను 12-10, 11-3, 12-10(3-0)తో ఓడించాడు. ఇక మహిళల సింగిల్స్‌లో అనహత్ సింగ్(ఢిల్లీ) 9-11, 11-4 ఆధిక్యతలో ఉండగా ఢిల్లీకే చెందిన తన్వి ఖన్నా గాయం కారణంగా మ్యాచ్ నుంచి వైదొలిగింది. దీంతో 15ఏళ్ల అన్నహత్ విజేతగా నిలిచింది. దీంతో అతి పిన్న వయసులో జాతీయ స్క్వాష్ ఛాంపియన్‌గా నిలిచి రెండో ప్లేయర్‌గా అన్నహత్ రికార్డుపుటల్లోకెక్కింది. అంతకుముందు జ్యోష్న చిన్నప్ప 2000లో 14ఏళ్లకే జాతీయ ఛాంపియన్‌గా నిలిచి 19సార్లు టైటిల్‌ను నెగ్గింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68